శ్రీరామకర్ణామృతము

పూర్వకవి:

ఆదిశంకరుడు.

(పీఠాధిపతి.)

ప్రకాశకుడు:—

కొండపల్లి వీరవెంకయ్య,

శ్రీసత్యనారాయణ బుక్కుడిపో,

రాజమంద్రి.

శ్రీరామకర్ణామృతము

పూర్వకవి:

ఆదిశంకరుని విరచితము.

ప్రకాశకుఁడు:

కొండపల్లి వీరవెంకయ్య

బుక్సెల్లరు, రాజమండ్రి.

రాజమహేంద్రవరము:

శ్రీ సత్యానంద ప్రెస్ నందు

ముద్రింపఁబడినది.

1932

[వెల రు 1—0—0

పీఠిక.

ఇయ్యది పీఠాధిపతులలో మొట్టమొదటివారగు శ్రీజగద్గురు శంకరాచార్యగురువరేణ్యులచే రచియింపఁబడినది. ఈశ్లోకములు నారికేళపాకములో సర్వజనవిదితంబుగా రచించగలిగిన మేధాశక్తిగల శంకరాచార్య శక్తిధీయుక్తులు పాఠకులకు పూర్వపరిచితములే! యెచ్చట జూచినను భక్తియే తాండవించుచున్నది. యేపదంబుగనుగొన్నను భక్తియే. అద్వితీయ వీరాధివీరుండగు రామునికథ మనశంకరాచార్యవాగ్ధోరణిలో తాండవించినది. దీనికి సిద్ధకవియను పూర్వమహాత్ముండు తెలుగు పద్యంబులు తననేర్పుమెయిగూర్చి కృతార్థత్వమునొందినాడు. ఈయనకవిత్వముకూడా నారికేళపాకమునే యనుసరించుచున్నది. ఇట్టి చిత్తశుద్ధిగల మహాత్ములు రచియించిన కావ్యములు యాంధ్రదేశమున యడుగునబడి, యే మదరాసు చెత్తపుస్తకాలయములలోనే తప్పులు కుప్పలుఁగా యచ్చొత్తింపఁబడి యూరును బేరునులేని పద్ధతులతో స్వల్పక్రయమునకు విక్రయింపఁబడుచున్నవి. వెలసులభమైనదనుటతోడనే మనవారలకమితసంతోషము. అంతియేకాని యందుల గలతప్పులు గమనించువారరుదు. ఈప్రాప్తమట్లుగాక తప్పులుసరిజూడబడి, గంగాఝుర్ఝరీ ప్రవాహవేగముగల ఆదిశంకరుని శ్లోకములతో సిద్ధకవి తెనుఁగుపద్యముఁలతో, తాత్పర్యసహితముగా యచ్చొత్తించి పాఠకమహాశయుఁలకరకమలంబులందుంచితిమి. ఇందలి రామనామామృతసుధాపేశలంబులగ్రోలి ధన్యత్వంబు నొంద పాఠకులకు ధన్యవాదంబు లర్పించుచున్నారము.

అట్టియఖండశేషముషీవిభవంబులగు శంకరుని శ్లోకములు జదివి నంతనే ప్రతిమానవుండును తన్మయత్వంబును జెందకమానడు. అద్భుతంబుగా రసోచితం బలపరచి, భక్తిచిత్తంబుల కత్తునట్లు, చిత్తచాంచల్యము నశించునట్లు, మనోహంకారముల యవసరము ద్రోసివేసి, జ్ఞానవైరాగ్యంబులకు నిధికివలె రచనముగించి కృతకృత్యత్వంబునొందిన శంకరుని దివ్యజ్ఞాన సంపన్నము పాఠకులు భట్టీబట్టుట కవసర మయ్యె పద్ధతి యనియే మాయూహ. మాయూహాకతీతంబులగు నవియే సిద్ధకవి తెలుగుపద్యంబులు. ఇట్టి లోకోత్తరములగు ప్రబంధములే యిప్పుడు మనభాషాయోషకు ముఖ్యావసరము. ఇట్టియుద్గ్రంథము లన్నియు సాధ్యమైనంత త్వరలో ముద్రింపఁగలమని మనవి.

శ్రీరస్తు.

శ్రీ రామ కర్ణామృతము.

మంగళశ్లోకములు.

మంగళం భగవాన్విష్ణో ర్మంగళం మధుసూదనః
మంగళం పుండరీకాక్షో మంగళం గరుడధ్వజః.

శా. శ్రీరామున్ భువనాభిరాము ఘనరాజీవాప్తధామున్ పరం
ధామున్ పావననాము పాలితమునీంద్రస్తోము నీలాంబుద
శ్యామున్ సన్నుతనాము భానుకులదుగ్ధాంబోధిసోమున్ మహా
ధాము ప్రాభవు దైత్యభీము నతసుత్రామున్ మదిన్ గొల్చెదన్.

తా॥ శ్రీలచేరమ్యంబైనవాడును షడ్గుణైశ్వర్య సంపన్నుండును ధ్వాసురునకు శత్రుండును తెల్లతామరపద్మంబుల వంటినేత్రం లుకలవాడును గరుడధ్వజుండును నగునీలమేఘంబురీతి చామనచా కలవాడును సూర్యకులంబను సముద్రంబునకు చంద్రుడువంటివా నునగు శ్రీరాముని నాహృదయంబున గొల్చెదను. 1

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాబ్ధయే
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళం
వేదవేదాంత వేద్యాయ మేఘశ్యామల మూర్తయే
పుంసాంమోహన రూపాయ పుణ్యశ్లోకాయ మంగళం.

. ప్రకటితకోసలేంద్రునకు భవ్యగుణాబ్ధికి జక్రవర్తిపు
త్రకునకు సార్వభౌమునకు రామునకున్ నిగమాంతవేదికిన్

సకమల మేఘవర్ణునకు సర్వజగజ్జన మోహనస్వరూ
పకునకు బుణ్యకీర్తికి గృపానిధి కెప్పుడు భద్రమయ్యెడున్.

తా॥ కోసలదేశంబునకధీశ్వరుండును గొప్పగుణంబులుకలవాడు నుచక్రవర్తిపుత్రుండును సార్వభౌముండునువేదంబులనువేదార్థంబులను నెఱింగినవారికి దెలియువాడును జగంబులమోహపెట్టు రూపసియు దయాసముద్రుండును నగు శ్రీరామునకు మంగళమగుగాక :— 2

శ్లో॥ విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతేః
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళం.
పితృభక్తాయసతతం భ్రాతృభిస్సహసీతయా
నందితాఖిలలోకాయ రామచంద్రాయమంగళం.

చ. ప్రకటవిదేహభాగ్య పరిపాలునకున్ ముదితాంతరంగకౌ
శికునకు పితృభక్తునకు శీలికి భూమిసుతా సుమిత్రపు
త్రకసహితప్రకాశునకు ప్రస్తుతసాధుజనైకభవ్యమూ
ర్తికిరఘురామచంద్రునకరిస్ఫుటపాణికి భద్రమయ్యెడున్.

తా॥ విశ్వామిత్రుని సంతోషపెట్టినవాఁడును జనకునిభాగ్యమునకు బరిపాకమైనవాడును మంగళస్వరూపుండును తల్లితండ్రులందుభక్తికలవాడును నెల్లప్పుడు తమ్ములతోనుభార్యలతోను గూడియుండువాడునునగు రామచంద్రునకు మంగళమగుగాక :— 3

శ్లో॥ త్యక్తసాకేతవాసాయ చిత్రకూటవిహారిణే
సేవ్యాయసర్వయమినాం ధీరోధారాయ మంగళం.
సౌమిత్రిణాచజానక్యా చాపబాణాభిధారిణే
సంసేవ్యాయ సదాభక్త్యా సానుజాయాస్తు మంగళం.

ఉ. హారికయోధ్యసౌఖ్య పరిహారికినంచిత చిత్రకూటసం
చారికుదారికిన్ వినుతసంయమికిన్ శరచాపధారికిన్

ప్ర థ మా శ్వా స ము.

క్ష్మారమణీజలక్ష్మణ సమన్వితమూర్తికి భవ్యకీర్తికిన్
శ్రీరఘురామచంద్రునకు సేవకసేవధికిన్ శుభంబగున్.

తా॥ అయోధ్యయందలిసౌఖ్యములను విడిచిచిత్రకూటంబున సంచరించువాడును మునులసేవించువాడును సీతాలక్ష్మణులతోసదాకూడియుండువాడును నగు శ్రీరామమూర్తికి మంగళంబగుగాక :— 4

శ్లో॥ దండకారణ్యవాసాయ ఖండితామరశత్రవే
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తుమంగళం.
సాదరంశబరీదత్త ఫలమూలాభిలాషిణే
సౌలభ్యపరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయమంగళం.

మ. అరివిధ్వంసికి దండకానన విహారామోదికిన్ గృధ్రశే
ఖర నిశ్శ్రేయసదాయికిన్ శబరి సాకాక్షార్పి తారణ్యమా
ధురిశోధ్యత్ఫల భోక్తన్ ప్రవిలసద్దోస్స్ఫారికిన్ శౌరికిన్
వరసౌలభ్యగుణప్రపూర్ణునకు నానాభద్రముల్ జేకురున్.

తా॥ దండకారణ్యమునందుండియనేక రాక్షసులజంపినవాడును జటాయువునకు ముక్తినిచ్చినవాడును శబరియొసగిన కందమూలఫలాదులను దినువాడునుమిగులబలవంతుడును నగురామచంద్రమూర్తికి మంగళమగుగాక :— 5

శ్లో॥ హనూమత్సమవేతాయ హరిశాభీష్టదాయినే
వాలిప్రమథనాయాస్తు మహాధీరాయమంగళం.
శ్రీమతేరఘువీరాయ సేతూల్లంఘితసింధవే
జితరాక్షసరాజాయ రణధీరాయమంగళం.

ఉ. పాలితవాయుసూనునకు భక్తకపిప్రవరేష్టదాయికిన్
వాలివిదారికిన్ ధృతికివారిధిసేతునిబంధనక్రియా
కాలికివీరరామునకుచండపరాక్రమఘంక్తికంఠని
ర్మూలనకేళికిన్ నృపతిముఖ్యులలామునకున్ శుభంబగున్.

తా॥ హనుమంతుడు మొదలగు తనభక్తులైన కోతులకు వరంబులొసంగినవాడును వాలిని జంపినవాడును మహాధైర్యవంతుడును సముద్రంబునకు సేతువు గట్టినవాడును నగు రామచంద్రునకు మంగళమగుగాక :— 9

శ్లో॥ ఆసాద్యనగరీందివ్యా మభిషిక్తాయసీతయా
రాజాధిరాజరాజాయ రామభద్రాయమంగళం
విభీషణకృతేప్రీత్యా విశ్వాభిష్టప్రదాయినే
జానకీప్రాణనాథాయ సదారామాయ మంగళం.

శ్రీ రా మ క ర్ణా మృ త ము.

ప్రథమాశ్వాసము.

మ. ప్రకటాయోధ్యపురిన్ ధరాతనయతో బాలించి రాజాధినా
యకసంసూయధరాభిషేకమునిజంబయియున్నలోకాధినా
యకరత్నంబునకున్ విభీషణప్రపంచాభీష్ట సంధాయికిన్
మకుటాకల్పవిభూషితాంగునకు నానాభద్రముల్ జేకుఱున్.

తా॥ సీతతోనయోధ్యాపురంబున పట్టాభిషేకమైనవాడును విభీ
షణునకు లంకారాజ్యము నొసంగినవాడును జానకీ ప్రియుండును నగు
రామునకు మంగళమగుగాక :— 7

శ్లో॥ శ్రీరామం త్రిజగద్గురుం సురవరం సీతామనో నాయకం
శ్యామాంగం శశికోటి పూర్ణవదనం చంచత్కలాకౌస్తుభం
సౌమ్యంసత్వగుణోత్తమం సరయూతీరేవసంతం ప్రభుం
త్రాతారంసకలార్థ సిద్ధిసహితం వందేరఘూణాంపతిం. ౧

శా. శ్రీరామున్ శతకోటికాంతివదనున్ సీతామనోనాయకున్
ధీరున్ విశ్వగురున్ బరేశుసరయూతీరప్రచారిన్ హరిన్
ధారాభృత్సమనీలుకౌస్తుభధరున్ త్రాతన్సుపర్వేశ్వరున్
శౌరిన్ శర్వఫలప్రదున్ గొలిచెదన్ సత్యాత్మసౌమ్యాకృతిన్. ౧

తా॥ మూడులోకంబులకు గురుండు సీతాపతియును ప్రపంచ
మునకు గురుడైనవాడును, సరయూతీరంబున సంచరించువాడును నగు
శ్రీరామమూర్తికిదే నమస్కరించుచున్నాను. 1

శ్లో॥ శ్రీరాఘవందశరథాత్మజమప్రమేయం
సీతాపతింరఘువరాన్వయరత్నదీపం

ఆజానుబాహుమరవింద దళాయతాక్షం
రామంనిశాచరవినాశకరంనమామి. ౧

ఉ. శ్రీరఘువీరుదాశరథి జిన్మయసూర్యకుల ప్రదీపకున్
సారసపత్రనేత్రుదితిసంభవజైత్రుమహీసుతాననాం
భోరుహమిత్రుదీర్ఘకరు పుణ్యచరిత్రుజగత్పవిత్రు శృం
గారగుణాభిరాము త్రిజగత్ప్రభునెంతు హృదంతరంబున. ౧

తా॥ రఘుకులసంజనితుండును దశరథపుత్రుండును సీతకుభర్త
యు రఘువంశంబునకు దీపమువంటివాడును మోకాలివఱకు వ్రేలాడు
చేతులు కలవాడును పద్మదళంబులవంటి నేత్రంబులుకలవాడును రా
క్షసులకు నాశన కరుండునునగు రామచంద్రునకు నమస్కరించు
చున్నాను. 2

శ్లో॥ శ్రీరామంబలవైరినీలచికురం స్మేరాననం శ్యామలం
కర్ణాంతాయతలోచనంసురవరం కారుణ్యపాథోనిధిం
శోణాంభోరుహపాదపల్లవయుగం క్షోణీతనూజాయుతం
రాజత్కుండలగండభాగయుగళం రామంసదాహంభజే. 3

మ. హరినీలాలకుసంస్మితాననుఘనశ్యామాంగు దేవేశునం
వరణాంతవిలోచనున్రఘువరున్ధాత్రీతనూజాధిపుఁ
గరుణాంభోనిధిరత్నకుండల లసద్గండస్థలుఁ నన్యభా
సురతామ్రాంబుజ పల్లవాంఘ్రియగునుశ్లోకుఁ బ్రశంసించెదన్. 3

తా॥ మేఘునివలె నల్లనగుముంగురులుకలిగి చిఱునవ్వుతోనొ
ప్పు మొగంబుకలవాడునునల్లనిదేహంబుకలవాడును చెవులవరకుపొడవు
గానున్న నేత్రంబులు కలవాడును దేవతలలో నుత్తముండును దయాస
ముద్రుండును ఎఱ్ఱనితామర పద్మములవలె మృదువగుపాదంబులును
కుండలములుగలవాడును నగు రామునియెల్లప్పుడు సేవించుచున్నాను. 3

శ్లో॥ శ్రీరామంజగదేకవీరమమలం సీతామనోరంజనం
సల్యావరనందనంరఘుపతిం కాకుత్థ్సవంశోద్భవం
లోకానామభిరామమంగళఘనవ్యాపారపారాయణం
వందేహంజనఘోరపాపనికర ధ్వంసంవిభుంరాఘవం. ౪

శా. శ్రీరాముఁజగదేకవీరునమరున్ సీతామనోరంజనున్
కారుణ్యాకరుగోసలేశ్వరసుతాగర్భాబ్ధిచంద్రోదయున్
ఘోరాఘౌఘతమిస్రకంజసఖు గాకుత్థ్సాన్వయుఁ రాఘవుఁ
శూరున్లోకపవిత్రరామ విభుసుశ్లోకున్మదిన్ గొల్చెదఁ. ౪

తా॥ జగంబునందలి వీరులలో ముఖ్యుండును సీతామనోహరుండును కౌసల్యకు గారాబుబిడ్డఁడును కాకుత్స్థవంశంబున పుట్టినవాఁడును మనోహరమగు శుభంకరమగు వ్యాపారంబుకలవాఁడును గొప్పపాపంబుల పోగొట్టువాఁడును నగు రామునకు నమస్కరించుచున్నాను.

శ్లో॥ శ్రీరామంజగదీశ్వరంజనకజా జానింజనానందనం
జంతూనాంజనకంజనార్తిహరణం లోకేశ్వరంశాశ్వతం
ఆబాల్యాదిమునీశ్వరైఃపరివృతం జాజ్జ్వల్యమానంసదా
జంఘాలంజమదగ్నిసూనుహరణం జాతానుకంపంభజే. ౫

శా. శ్రీరాముఁజగదీశ్వరున్ జనకపుత్రీనాదుమాసీంద్ర సం
ఘూరూణామృతుసజ్జనార్తిఁ హరిజంగాలున్పరీభావకృ
ద్ఘూరీప్రాభవభార్గవున్ సకలజంతుప్రాణ రక్షున్నప
ర్వారాధ్యున్రఘువర్యుశాశ్వత జనాహారుఁ భజింతుఁ మదిన్ ౫

తా॥ జనకునల్లుండును జగత్తులకు ప్రభుండును జనులకు సంతోషంబు కలుగజేయువాఁడును జనులకష్టములను బోగొట్టువాఁడును బాల్యమునుండియు మునులతో పరిచయంబు కలవాఁడును సదాకాంతి కలవాఁడును పరశురాముని జంపినవాఁడును నగు రాముని నాహృదయంబున దలంచుచున్నాను.

శ్లో॥ శ్రీరామోరఘునాయకోరఘువరోరాజీవ నేత్రాంచితో
రాజేంద్రోరఘుపుంగవోరఘుకులోత్తంసోరఘూణాంపతిః
రామోరాక్షసనాశనోమితబలోరాకేందుపూర్ణాననో
రాజత్కింకిణికంకణాంకితకరోరామస్సదాపాతునః. ౬

శా॥ రాజీవాయతపత్రనేత్రు విలసద్రాకేందుబింబాననున్
రాజేంద్రున్ రఘుపుంగవున్ రఘుకులున్ రాత్రించరారిన్ మహా
తేజున్ రాఘవునప్రమేయబల సందీప్తున్ రఘూత్తంసునిన్
రాజత్కింకిణికంకణాంకితకరున్ రామప్రభున్ గొల్చెదన్. ౬

తా॥ రఘువంశమున కలంకారుండును పద్మంబులవంటి నేత్రంబులు కలవాడును రఘువంశమున బుట్టినవారిలో నుత్తముండును రాక్షసులను జంపువాడును చేతులందు రత్నంబులను స్థాపించిన కంకణంబులుకలవాడునునగు రాముడెప్పుడును నన్నురక్షించుగాక. 6

శ్లో॥ శ్రీరామచంద్రకరుణాకరరాఘవేంద్ర
రాజేంద్రచంద్రరఘువంశసముద్రచంద్ర
సుగ్రీవనేత్రయుగళోత్పలపూర్ణచంద్ర
సీతామనఃకుముదచంద్రనమోనమస్తే. ౭

చ. మనుకులవార్ధిప్రాగుదిత మానితపూర్ణిమ చంద్ర సర్వస
జ్జననుతకీర్తిసాంద్రు మహిజానయనోత్పల పూర్ణచంద్రు శో
భనగుణరామచంద్రుని విభాకరజాక్షకుబాలచంద్రు
సన్మునినుతురాఘవేంద్రు భవమోచనుగారుణికున్ భజించెదన్. 7

తా॥ మనువంశంబను సముద్రంబున నుదయించిన పౌర్ణమినాటిచంద్రునివంటివాడును, సజ్జనులు పొగడదగిన కీర్తి కలవాడును, సుగ్రీవుని నేత్రంబులకు చంద్రునివంటివాడును సీతాదేవిహృదయపద్మంబునకు చంద్రునివంటివాడును నగు రామునకు నమస్కారము. 7

శ్లో॥ శ్రీరామంకరుణాకరంగుణనిధిం సీతాపతింశాశ్వతం
పారావారగభీరమబ్జనయనం ప్రావృడ్ఘనశ్యామలం
వీరశ్రేష్ఠమనామయం విజయసం విశ్వప్రకాశాత్మకం
ఘోరారిప్రహరాధికప్రహరణం కోదండరామంభజే. ౬

శా. వీరశ్రేష్టుననామయుఁ జయకరుఁ విశ్వప్రకాశాత్మకున్
సారాచారగభీరుగంజనయనుఁ ప్రావృడ్ఘనశ్యామలుఁ
ఘోరారిందముశాశ్వతుఁ రఘువరుఁ కోదండదీక్షాగురుఁ
శ్రీరాముఁ గరుణాకరున్ గుణనిధిఁ సీతేశుఁ బ్రార్థించెదన్. ౬

తా॥ దయకలిగి గుణంబులతో నొప్పి శాశ్వతుండై సముద్రునివంటి గంభీరత్వంబును పద్మంబులవంటి నేత్రంబులును వర్షాకాలమేఘమువంటి దేహంబును కలిగి వీరుడనుపించుకొనుచు జగంబునంతను కాంతింపజేయు కోదండరాముని సేవించుచున్నాను. ౮

శ్లో॥ శ్రీరామచంద్రేతిసలక్ష్మణేతి నీలోత్పలశ్యామలకోమలేతి
ఆక్రోశతామ స్త్వమధునైవజిహ్వే సీతాపతేరాఘవరాఘవేతి

ఉ. శ్రీరఘురామరాఘవ వశిష్టపవిత్రచరిత్రసద్య బ్జం
దాకరనాథనీలసమధామ సుమిత్రసుతానుయుక్తధా
త్రీరమణీసుతాధిపసుధీజనవందిత పాదపద్మశృం
గారనిధీయటంచు గలకాలమహోరసనాస్మరింపుమా. ౭

తా॥ ఓ నాలుకా ; నీవెప్పుడును ఆరామచంద్రుని, రామచంద్రాయనియు లక్ష్మణునితో నున్నవాడాయనియు, నల్లకలువలవలె కోమలమై చామనచాయతో నొప్పుదేహము కలవాడా యనియు, రాఘవ, రాఘవాయనియు, సీతాపతేయనియు స్మరింపుచుండుము.

శ్లో॥ శ్రీరామచంద్రేరమతాంమనోమే, రమాంగనాగోవిపదాంవిరామే
జితారిరామేప్రణతారిరామే, గుణాభిరామే భువనైకరామే. ౧౦

చ. వరసుగుణాభిరాముడు భవస్తవనాహ్వయుడాపదాటవీ
స్ఫురదనలుండువైరిజన పుణ్యాసతీప్రణతుండుశత్రు బం

ధురవిభవావహుండును దోర్బలు డబ్జకరాభిరాముడున్
హరిరఘురాముదైవతము నందనిశంబురమింపుచిత్తమా. ౧౦

తా॥ ఓ మనస్సా; సుగుణాభిరాముండును లోకంబులునుతింపదగిన పేరుకలవాడును కష్టంబులను నడవులకు దావాగ్నివంటివాడును వైరిజనులును పుణ్యస్త్రీలును నమస్కరింప తగినవాడును భుజబలంబుకలవాడును నగు రాముని సదా స్మరించుచుండుము.

శ్లో॥ శ్రీరామచంద్ర రఘుపుంగవ రాజవర్య
రాజేంద్రరాజ సురనాయక రాఘవేశ
రాజాధిరాజ రఘునందన రామభద్ర
దాసోస్మ్యహంచ భవతశ్శరణాగతోస్మి. ౧౧

మ. ధరణీనాథశిరస్ఫురన్మకుట రత్నోజ్జ్వంతనిరాజితా
కరపాదాంబురుహద్వయున్ సకలలోకస్వామిరామప్రభున్
సకలున్రాఘవుదేవతా విబుధసత్వ ప్రచారున్ బరా
త్పరురాజేంద్రు రఘూద్వహుఁ దలచి తద్దాసుండనై యుండెదన్.

తా॥ భూమండలమందలి రాజులకిరీటములందలి రత్నంబులచే ప్రకాశించుపాదంబులు కలిగి సమస్తలోకములకు ప్రభువై దేవతలపొగడ్తలకు పాత్రుడై రఘుకులంబునకు మాణిక్యమువంటివాడై సరసుండగు రాముని నాహృదయంబున తలచుచు నతనికి దాసుడనై సేవచేతును. 11

శ్లో॥ శ్రీరామంసరసీరుహాక్షమమలం దూర్వాంకురశ్యామలం
విద్యుత్కోటినిభప్రభాంబరధరం వీరాసనాధిష్ఠితం
వామాంకోపరిసంస్థితాంజనకజా మాలింగ్యతాంబాహునా
తత్వంచాపరపాణినామునిగణా నాజ్ఞాపయంతంభజే. ౧౨

శా. వామాంకస్థపతిన్ ప్రవేష్టమున భావంబొప్పసంశ్లేషుడై
తామానీంద్రులకొక్కహస్తమున తత్వంబేర్పడన్ దెల్పు శ్రీ

రాముస్ సారసపత్రనేత్రుఘను వీరఖ్యాసనాధిష్ఠితుస్
శ్యామాంగున్ దపనీయచేలునిరఘుస్వామిస్ ప్రశంసించెదన్. ౧౨

తా॥ ఒక బాహువుచే దన కెడమువైపున గూర్చుండియున్న సీతను కౌఁగిలించి రెండవచేతితో తనచుట్టునున్న మునులకు తత్వ శాస్త్రరహస్యములను దెల్పుచునుండి పద్మములవంటి కన్నులతోను దూర్వాంకురంబువలె చామనచాయ నొప్పు శరీరముతోనుండు రామచంద్రుని నేకొనియాడెదను. 12

శ్లో॥ శ్రీరామ న్నకలేశ్వరో మమపితా మాతాచ సీతామమ
భ్రాతా బ్రహ్మసఖా ప్రభంజనసుతః పత్నీవిరక్తిః ప్రియా
విశ్వామిత్రవిభీషణాదివశగా మిత్రాణిభోదన్సుతో
విభక్తి శ్రీహరిసంగదారతిసుఖం వైకుంఠమస్మత్పదం. ౧౩

శా. రామస్వామియెతండ్రి సీతజననీ భ్రాతాబ్జజాతుండు వి
శ్వామిత్రాఖ్యవిభీషణాదులుహితుల్ సద్బోధపుత్రుండు స
ద్భామారత్నము శాంతిసఖ్యుడు జగత్ప్రాణాత్మజుం డచ్యుత
ప్రేమాశక్తిసుఖంబుమత్సదనమై బెంపొందు వైకుంఠముస్. ౧౩

తా॥ నాకురాముడేతండ్రి. తల్లియేసీత. అన్న బ్రహ్మ. హనుమంతుడు వేఁకచెలికాడు. విశ్వామిత్రవిభీషణాదులు మిత్రులు. సద్బోధపుత్రుడు. విరక్తియేభార్య. అచ్యుతునియందు ప్రేమాసక్తియే నాకుసుఖము. నేను వైకుంఠమునందే యుందును. 13

శ్లో॥ శ్రీరామానుల పుండరీకనయన శ్రీరామ సీతాపతే
గోవిందాద్యుతనన్దనన్దన ముకున్దానంద దామోదరా
విష్ణో రాఘువవాసుదేవనృహరే దేవౌఘచూడామణే
సంసారార్ణవకర్ణధారకహరే కృష్ణాయతుభ్యంనమః ౧౪

శా. ధీరాగేసరనందనందనహరీ దేవౌఘచూడామణీ
ఘోరరాఘువ్రగహరా ముకుందనృహరీ గోవింద శ్రీకృష్ణ నం

సారాంభోనిధిధీజర్ణధారకమలాక్షాశౌరి దామోదరా
శ్రీరామాచ్యుతజానకీరమణ నిన్సేవింతు నిష్ఠాప్తికిన్. ౧౪

తా॥ తెల్లతామరపద్మంబులవంటి కన్నులునుకలవాఁడా; సీతాప్రియుడా; నందునికుమారుడా; దేవోత్తముడా; ముకుందుడా; దామోదరా; వాసుదేవా; సంసార సముద్రంబును దాటించువాఁడా; రామా; నీకిదేనమస్కారము. 14

శ్లో॥ రామంలక్ష్మణ పూర్వజంరఘువరం సీతాపతింసుందరం
కాకుత్స్థంకరుణాకరంగుణనిధిం విప్రప్రియం ధార్మికం
రాజత్కుండలమండితాననరుచిం రాత్రించరధ్వంసినం
శంపాకోటి సమానకాంతి విలసన్మాయామృగఘ్నంభజే.

మ. ధరణీజాధిపతిఁగాల సద్గుణుబరంధాముఁగా బ్రసూనాస్త్రసుం
దరుగాకుత్థ్సుని ధార్మికున్రఘువరున్ దైత్యారివిప్రక్రియుఁ గా
గురుచంచత్కమనీయ శంబరహరద్ఘోరాస్త్ర సత్కుండలా
భరణున్ రామునిలక్ష్మణాగ్రజుకృపాభ్రాజిష్ణు గీర్తించెదఁగా. ౧౫

తా॥ లక్ష్మణునికన్నయు సీతకుపతియుకరుణాకరుణుండును గుణనిధియుబ్రాహ్మణప్రియుండును ధర్మాత్ముండును కుండలములకాంతిచే ప్రకాశించు మొగంబుకలవాఁడును రాక్షసహారియు బరంధాముండును నగురామునిసదాస్తుతింతును. 15

శ్లో॥ రామంరత్నకిరీటకుండలధరం కేయూరహారాన్వితం
సీతాలంకృతవామభాగమతులం సింహాసనస్థంప్రభుం
సుగ్రీవాదిసమస్తవానరనుతం సంసేవ్యమానంసదా
విశ్వామిత్రపరాశరాదిమునిభి స్సంస్తూయమానంభజే. ౧౬

చ. క్షితిసుతవామభాగమునఁ జేరివసింపవసిష్ఠకౌశికా
ద్యతితతిప్రస్తుతింపరవిజాదిబలీముఖులెల్లఁ గొల్వగా

బ్రతనకిరీటకుండల విభాసితసుందరభవ్యమూర్తియై
వితతకరిద్విరాసనప్రతిష్ఠిత జెల్వగురాముని నెన్నెదన్. ౧౬

తా॥ సీతాదేవివామభాగంబుననుండ వశిష్టవిశ్వామిత్రాదిమునులుచుట్టును జేరిపొగడుచుండ సుగ్రీవాదివానరులెల్ల భయభక్తులతో వినయముగ ప్రక్కనిలచియుండ కిరీటకుండలాదులు ప్రభాకలితంబై యుండ నుండురాముని సదాసేవింతును. 16

శ్లో॥ రామస్సీతాసమేతో నివసతుహృదయే సామంజరామమీడే
రామేణక్షీణపాపస్త్రి విధమపికృతం కర్మరామాయదద్యాం
రామాదన్యంనజానేనహికమపి మహారామనామ్నస్సమానం
రామేపశ్యామివిశ్వం భువనమనుదినం పాహిమాంవీరరామం. ౧౭

ఉ. రాముడుబ్రోచుసంతతము రామునుతింతునురామచేత మ
త్కామితమున్ ఫలించు నిరతంబును రామునకేను మ్రొక్కెదన్
రామునకెక్కుడెవ్వఁడిక రామునిపాదమునెంతు రాముపై
ప్రేమజెలంగుమద్ధృదయ పీఠివసింపుము రామవేడెదన్. ౧౭

తా॥ శ్రీరాముడుసీతాసమేతుడై నాహృదయంబుననిలుచుగాక. రామునినేసేవించెద. రామునిచేనా కార్యంబుల ఫలింపజేసుకొందును నాపనిరాముని కేవినియోగింతును. రామునికంటెయితరుని సేవింపను. రామునియొక్క పేరుతో సమానమైనదిలేదు. రామునియందఖిలప్రపంచమును చూచుచున్నాను. రామా; నన్నురక్షింపుము. 17

శ్లో॥ రామం రాజశిఖామణిం రఘుపతిం దేజారిదర్పాపహం
లోకానాంహితకారిణం గుణనిధిం కారుణ్యపుణ్యోదయం
ముక్తావిద్రుమ రత్నశోభితతనుం సౌందర్యహస్తాంబుజం
కౌసల్యాతనయంభజామిసతతం శ్రీజానకీనాయకం. ౧౮

చ. మరకతముఖ్యరత్నసుమమాన్విత నిగ్రహుగౌసలేయుదు
ర్భరదనుజప్రహారురఘురాజ శిఖామణిజానకీమనో

హరుద్రిజగద్ధితున్ శమదమాద్యఖిలైకగుణాకరుఁ సురే
శ్వరనుతు రాజచంద్రు బుధవత్సలు ధార్మికు నాశ్రయించెదన్. ౧౭

తా॥ మరకతరత్నాదులచే కాంతించు దేహంబు కలిగి సుందర మగు చేతులతో నొప్పుచు రాజశ్రేష్ఠుఁడై తేజంబుచే శత్రులగర్వంబు నణంచుచు లోకుల నిష్టంబు చేయుచు దయానిధియై కౌసల్యకు ప్రియపుత్రుండగు రాముని నేనాశ్రయింతును. 18

శ్లో॥ రామం వీరాసనస్థం హృదయగతకరో దంచితజ్ఞానముద్రం
జానున్యాసక్తహస్తం క్షితివరతనయా భూషితం వామభాగే
షట్కోణే వ్యాహరంతం పవనసుతయుతం మానసే మానయంతం
సుగ్రీవే సేవమానే ధృతశరధను పాదక్షిణే లక్ష్మణేన. ౧౯

మ. శరచాపాన్వితమైన లక్ష్మణుడు నాత్మాత్మపుత్రి పార్శ్వస్థులై
కరమొప్పఁ రవిజనుడు గొల్వఁగను వ్యాఖ్యానంబు సామీరిన్
పరషట్కోణనివాసియై తెలుపు సర్వజ్ఞుఁ సువీరాసన
స్థిరుహృత్సంస్థితబోధముద్రకరుస్నిగ్ధోరుపర్వోజ్జ్వల
త్కరపద్ముఁ రఘురామచంద్రు మనసా కాంచన్విలోకింపుమా. ౧౯

తా॥ ధనుర్బాణంబులు ధరించి లక్ష్మణుండును అంజలి ఘటించి సీతయు పార్శ్వద్వయములం దుండ సుగ్రీవుఁడు సేవచేయుచుండ హనుమంతుండు సమీపమున తత్వవ్యాఖ్యానము చేయుచు నిలచియుండ వీరాసనము వైచికొని జ్ఞానముద్ర హృదయంబున ప్రకాశించియుండ నొప్పు రాముని నా హృత్పద్మంబున గాంచుచున్నాను.

శ్లో॥ రామం సౌమిత్రిమిత్రం రఘుపతిమమలం రామచంద్రం రమేశం
రమ్యం శ్రీరాఘవేశం శుభలలితముఖం శుద్ధసత్వం సువీరం
సీతాసౌందర్యపాత్రం సురమునివినుతం నీరదేందీవరాభం
వందే వందారుపాలం రజనిచరహరం రమ్యకోదండరామం. ౨౦

శా. రాముఁ సత్యపరాక్రముఁ వరసుమిత్రాపుత్రమిత్రుఁ రఘు
స్వామిఁ భూమిసుతాధినాథుని బుధస్తవ్యుఁ బరేశున్ బరం

ధాముఁ రాఘవు రాఘవు రామచంద్రుని సుధాధామాననున్
శ్యాముఁ దైత్యవిరాముఁ గార్ముకధరున్ సద్భక్తిం గీర్తించెదన్. ౨౦

తా॥ సత్యపరాక్రముండును శుభలక్షణయుతమగు మోము కలవాఁడును సీతసౌందర్యమునకు తగినవాఁడును దేవతలచే మునులచే పొగడ్తనొందినవాఁడును మంచిధనస్సు హస్తంబునుండి నల్లకలువలవంటి నేత్రంబులతో నొప్పువాఁడు నగు రాముని భక్తితో సేవింతును. 20

శ్లో॥ రామం చందనశీతలం క్షితిసుతామోహాకరం శ్రీకరం
వైదేహీనయనారవిందమిహిరం సంపూర్ణచంద్రాననం
రాజానం కరుణాసమేతనయనం సీతామనస్స్యందనం
సీతాదర్పణచారుగండలలితం వందే సదా రాఘవం. ౨౧

మ. పరశ్రీచందనశీతలున్ శుభకరున్ వైదేహిమోహాకరున్
ధరణీజాలసకంజహితు సీతామానసస్యందనున్
గరుణాసంయుతలోచను న్మిథిలరాట్కన్యామణీదర్పణ
సురదత్యున్నగండభాగు రఘువంశున్ రాము సేవించెదన్. ౨౧

తా॥ మంచిగంధపుపోలిక చల్లదనంబు కలిగి భూదేవికి మోహంబును బుట్టించుచు నామె కన్నులనియెడి పద్మంబులకు సూర్యుని భాతి గనుపించుచు దయకల నేత్రంబులు కలిగి సీతాదేవి గండస్థలంబుల నుఅద్దములకు కాంతినొసంగు రాముని సేవింతును. 21

శ్లో॥ రామం శ్యామాభిరామం రవిశశినయనం కోటిసూర్యప్రకాశం
దివ్యం దివ్యాస్త్రపాణిం శరముఖశరధి చారుకోదండహస్తం
కాలం కాలాగ్నిరుద్రం రిపుకులదహనం విఘ్నవిచ్ఛేదదక్షం
భీమం భీమాట్టహాసం సకలభయహరం రామచంద్రం భజేహం.

మ. శరచాపోజ్జ్వలహస్తు శత్రుకుల నిస్తారున్ సహస్రాంశుకో
టీరమాభ్రాజితు శోషణుని కోటీరార్కచంద్రార్కభా

స్వైరదత్తద్వయువిఘ్నసంహారు ఘనశ్యామాంగున్ మాట్టహా
సరసోద్దీపితుసాధ్వసాపహారురఘుస్వామిన్ మదిన్ భజింతున్.

తా॥ చామనచాయయు సూర్యచంద్రులు నేత్రములుగను దివ్యాస్త్రంబులు చేతులందుకలవాడును ధనస్సు హస్తమందుకలవాడును కాలాగ్ని రుద్రుండును శత్రువులకు నగ్నివంటివాడును నగురాముని సేవింతును. 22

శ్లో॥ రామచంద్రచరితాకథామృత లక్ష్మణాగ్రజగుణానుకీర్తనం
రాఘవేశతవపాదసేవనం సంభవంతుమమజన్మజన్మని. ౨౩

ఉ. రామభవత్కథామృతము రమ్యత గ్రోలగనామతకీర్తనల్
ప్రేమనొనర్పనీదు గుణలీలలుసంస్మరణంబు సేయమే
ధామతినీదుపావన పదద్వయసేవయొనర్చునట్లుగా ౨౩
మానకజన్మజన్మముల మానకత్కృపనిమ్ము వేడెదన్.

తా॥ ఓరాముడా ; నీకథలమృతము వంటివని యు నీలీలలు నీకీర్తనలు పాపంబులను హరించునని మానకనన్ని జన్మంబులందు నిన్నే సేవింతును. 23

శ్లో॥ రామోమత్కులదైవతంసకరుణం రామంభజేసాదరం
రామేణాఖిలఘోరపాపనిహతం రామాయతస్మైనమః
రామాన్నాస్తిజగత్త్రయైకసులభో రామస్యదాసోస్మ్యహం
రామేప్రీతిరతీవమేకులగురో శ్రీరామరక్షస్వమాం. ౨౪

ఉ. రాముడభీష్టదైవత సురాముని భావనజేయుచుందు శ్రీ
రామునిచేతిమద్దురితరాసు లడంగునురామభక్తకే
న్ప్రేమనమస్కరింతు రఘువీరునికంటె బరంబులేదు శ్రీ
రామునకేనుదాసుడను రామునియందున భక్తినాకగున్. ౨౪

తా॥ రాముడు నాకులదేవత. నేను రాముని సేవింతును. రాముని చేనన్ని పాపంబులును మాసిపోవును. రామునికొఱకు వందనము. రా

మునికంటె సులభుఁడు మూఁడులోకంబులందును లేడు. నేను రాముని యొక్క దాసుడను. రామునియందు నాకెంతేని ప్రేమకలదు. అతఁడే నన్ను రక్షించును. 24

మూ. శ్రీరామచంద్రవరకీర్తిసురద్రుమస్య । తారాగణస్సుమనసః
ఫలమిందుబింబం । మూలంఫణాఫణిగతం గగనంచమధ్యం
శాఖాదిశోభువనమండలమాలవాలం. ౨౫

ఉ. రామునికీర్తికల్పకము రమ్యసుమంబులు తారకల్సుధా
ధాముఁడు తత్ఫలంబు విధికంబగుశాఖలు దిగ్వితానము
ల్భూమియనాదిభోగవతి మూలముమధ్యముపుష్కరంబగున్
రామునుతింప నేరికిదరంబు కరంబతిభక్తిఁగొల్చెదన్. ౨౫

తా॥ ఎవనికీర్తి కల్పవృక్షము వంటిదిగనుండి నక్షత్రములు పూలుగనుండి చంద్రబింబము ఫలముగానుండి దిక్కులు శాఖలుగనుండి మొదలు పాతాళంబును మధ్యము ఆకాశముగనుండి ప్రకాశించునో ఆరాముని నుతింపనేరికిని శక్యంబుకాదు. 25

మూ. వైదేహీంముదితో౽భిజాతపులకాం గాఢంసమాలింగయన్
వామేనస్తనచూచుకంపులకితం వామాంకరేణస్పృశన్
తత్త్వందక్షిణపాణినాకలితయా చిన్ముద్రయాబోధయన్
రామోమారుతిసేవితస్స్మరతుమాం సామ్రాజ్యసింహాసనే. ౨౬

శా. సీతన్మోదమునొందవామకర సంశ్లేషంబుగావింపుచున్
బ్రీతిన్ దత్కుచమంటిదక్షిణపు పాణిన్ దత్త్వముందెల్పుచు
న్వాతోత్పన్నునిసేవగైకొనుచు నానందంబునన్ లోకవి
ఖ్యాతిం బంచముఖాసనస్థుఁడగు రామాధీశుఁ బ్రార్థించెదన్. ౨౬

తా॥ ఎవఁడు సీత నెడమచేతితో కౌగలించుకొనుచు కుడిచేతిని పులకరించిన సీత చనుమొనలమీఁదనుంచి హనుమంతుని సేవనందుచు

నానందముతో సామ్రాజ్యసింహాసనంబుననుండునో ఆరాముని సదా
ప్రార్థింతును. 26

మూ. వామాంకస్థితజానకీపరిలసత్కోదండదండంకరే
చక్రంచోర్ధ్వకరేణబాహుయుగళే శంఖంశరందక్షిణే
బిభ్రాణంజలజాతపత్రనయనం భద్రాద్రిమూర్ధ్నిస్థితం
కేయూరాదివిభూషితంరఘుపతిం రామంభజేశ్యామలం. ౨౭

మ. శరచాపాబ్జరథాంగముల్కర చతుష్కప్రాప్తమైయుండ సు
స్థిరవామాంకమునందుసీతనియతిన్ సేవింపభద్రాద్రిపై
నిరతైనట్టిసరోజనేత్రుఁబరు యోగీంద్రేంద్రసంస్తోత్రుభా
సురకేయూరవిభూషణున్దలచెదన్ శుద్ధాంతరంగంబునన్. ౨౭

తా॥ నాలుగుచేతులందును శంకచక్రగదాపద్మంబులుండి సీత
యెడమవైపున నొయ్యారముగ గూరుచుండ భద్రాద్రియందు వసిం
చు శ్రీరామచంద్రుని నాహృదయంబున సేవింతును. 27

మూ. వామేభూమిసుతాపురస్తుహనుమా న్పశ్చాత్సుమిత్రాసుత
శ్శత్రుఘ్నోభరతశ్చ పార్శ్వదళయోర్వాయ్వాదికోణేషుచ
సుగ్రీవశ్చవిభీషణశ్చయువరాట్ తారాసుతోజాంబవాన్
మధ్యేనీలసరోజకోమలరుచిం రామంభజేశ్యామలం. ౨౮

మ. తనవామాంకమునందుసీత చెలువొందన్ వెన్కసౌమిత్రిపా
వనియున్ ముంగళ శత్రుఘాతిభరతుల్ పార్శ్వంబులన్ భానునం
దననీలాంగదముఖ్యులన్యమగు దిక్స్థానంబులందుండగా
ఘననీలాంగుద దంతరస్థితుమదిఁ గాంచింతురామప్రభున్. ౨౮

తా॥ ఎడమవైపున సీతయు ముందుహనుమంతుడును వెనుక
లక్ష్మణుండును భరతశత్రుఘ్నులు రెండువైపులను మధ్య సుగ్రీవ
విభీషణాంగద జాంబవంతులును నుండ వైభవముననుండు రాముని సే
వింతును.
28

మూ. వైదేహీసహితంసురద్రుమతలే హైమేమహామంటపే
మధ్యేపుష్పకమాసనేమణిమయే వీరాసనేసుస్థితం
అగ్రేవాచయతిప్రభంజనసుతే తత్వంమునిభ్యఃపరం
వ్యాఖ్యాంతంభరతాదిభిఃపరివృతం రామంభజేశ్యామలం. ౨౯

ఉ. భాసురకల్పమూలమున భర్మగృహంబున బుష్పకాతరో
పాసితనూత్నరత్నమయ పంచముఖాసన మందుముఖ్యనీ
రాసనుడై సతీసహితుడై పరతత్వము సోదరాన్వితుం
డై సరసన్మరుత్సుత సమర్చితుడైన విభుఁ భజించెదన్. ౨౯

తా॥ కల్పవృక్షంబు మొదట బంగారుమండపమున మణిమయాసనమున వీరాసనంబువై చికొని భార్యయు భరతాదిసోదరులును గొలువ హనుమంతుడు కొనియాడుచుండ మునులయెదుట పరతత్వవ్యాఖ్యానముచేయు రామునిసేవింతును. 29

మూ. వైదేహీంపరిరభ్యజాతపులకాం లజ్జావతీంసుస్మితాం
కాంచీనూపురహారకంకణల సత్కర్ణావతంసోజ్జ్వలాం
కస్తూరీఘనసారచర్చితకుచాం చంద్రాననాంశ్యామలం
కందర్పాధికసుందరం రఘుపతిం శ్రీరామచంద్రంభజే. 30

చ. దరహసితాననున్ బులకితన్ ఘనసారమృగీమదాగరు
స్ఫురదనులేపనన్ గనకభూషణ భూషితపూర్ణచంద్రచం
ద్రికవదనన్ విదేహనిసుతన్ మదిరంజిల్లగఁజేయునట్టికం
ధరసమవర్ణునంగజ శతప్రతిమానుని రామునెన్నెదన్. 30

తా॥ చిరునవ్వుమొగంబున వెలయు మంచిగంధాదులను శరీరమునసలదుకొని బంగారునగల నొడలనలంకరించుకొని సీతకు మోదంబుగూర్చు రామునిసేవింతును. 30

మూ. వైదేహీరమణంవిభీషణవిభుం విష్ణుస్వరూపంహరిం
విశ్వోత్పత్తివిపత్తిపోషణకరం విద్యాధరైరర్చితం

వైరిధ్వంసకరంవిరించిజనకం విశ్వాత్మకంవ్యాపకం
వ్యాసాంగీరసనారదాదివినుతం వంతామహేరాఘవం.

చ. జనకసుతాధినాథుఁడుపుజైత్రు సురార్చితవిశ్వవిశ్వసం
జననవినాశకారణప్రశస్తచరిత్రు విభీషణావనున్
సనకసనందనాద్యఖిల సన్మునిసన్మునివిష్ణురూపునిఁ
వనరుహసూతితండ్రిరఘువర్యుహరిన్ శరణంబువేడెదన్.

తా॥ విభీషణప్రభుండును ప్రపంచమును పుట్టించుట
చుటకు నశింపుచేయుటకు కారకుండును విద్యాధరపూజితుండ
సాదులచేకొనియాడబడువాడును నగురామచంద్రునిశరణంబువే

పూ. మైథిల్యానగరేవివాహశమయే కల్యాణవేద్యంతరే
సామంతేవిమలేందురత్నఖచితే పీఠేవసంతౌశుభే
శృణ్వంతౌనిగమార్థవేదివిదుషా మాశీర్గిరోరాజితౌ
పాయాస్తాంసు వధూవరౌరఘుపతీ శ్రీజానకీరాఘవౌ.

చ. పరిణయవేళ మైథిలనృపాలగృహాంతర రత్నవేదికన్
సురుచిరవేదవిద్బుధను సూక్తులువించుసమంచితంబుగా
పరగవధూవరత్వమున భాసిలిభూవర సేవ్యులైనయా
ధరణిసుతారఘూద్వహులు దారమతిన్ మముబ్రోతురెప్పు

తా॥ వివాహకాలమున యేపుణ్యాత్ములు జనకమః
గృహంబునందలి రత్నంపుటరుగునందు వేదవాక్కులను వినుచ
వరులను పెర్లతో రాజులచే సేవింపబడిరో యాసీతారాములు
రక్షింతురుగాక.

శ్లో॥ అసితకమలభాసా భాసయంతంత్రిలోకం
దశరథకులదీపం దైవతాంభోజభానుం
దినకరకులబాలం దివ్యకోదండపాణిం
కనకఖచితరత్నాలంకృతం రామమీడే.

మ. ఘననీలాంబుదవర్ణదేహు భువనైకభ్రాజితున్ దేవతా
వనజాతాంబుజమిత్రుమిత్రకుల భాస్వత్కీర్తిసాంద్రుం శరా
సన బాణోజ్జ్వలహస్తురత్నవిల సత్సౌవర్ణసద్భూషణున్
మునిసంస్తోత్రచరిత్రుదాశరథిరాముం గొల్తునెల్లప్పుడున్ 33

తా॥ నల్లనిమేఘమువంటి శరీరంబుకలవాడును మూడులోకంబులందు ప్రకాశించువాడును దశరథుని వంశమునకు దీపమువంటివాడును సూర్యవంశమునకు వృద్ధిని దెచ్చినవాడును హస్తమున దివ్యశరంబులున్నవాడును బంగారు నగలను ధరించి వెలయువాడునగు రాముని సేవింతును. 33

శ్లో॥ సుస్నిగ్ధంనీలకేశం స్ఫుటమధురముఖం సుందరభ్రూలలాటం
దీర్ఘాక్షంచారునాసాపుట మమలమణిశ్రేణికాదంతపంక్తిం
బింబోష్ఠంకంబుకంఠం కఠినతరమహోరస్కమాజానుబాహుం
ముష్టిగ్రాహ్యావలగ్నంపృథుజఘనముదారోరుజంఘాంఘ్రియుగ్మం 3౪

ఉ. చారువిశాలనేత్రువిలసన్మధురానను నీలకేశు శృం
గారలలాటదీర్ఘకరుఁ గంబుగళున్ రమణీయనాసికుం
గ్రూరభుజాంతరున్ సరస కుందరదున్ దనుమధ్యసుందరుం
సారసనైకతాంఘ్రివిలసజ్జఘనున్ రఘురాముఁ గొల్చెదన్. 3౪

తా॥ విశాలమైన నేత్రంబులును తియ్యనిమాటలును నల్లనికేశంబులును చక్కని నుదురును పొడవగు చేతులును శంఖమువంటి కంఠంబును నందమగు ముక్కు తెల్లనిపండ్లునుసన్నని నడుము రంభాతరువుల వంటితొడలును పద్మంబులవలెనున్న పాదంబులునుకలిగియుండురాముని స్తుతించెదను. 34

శ్లో॥ వందామహేమహేశానచండకోదండఖండనం
జానకీహృదయానంద చందనంరఘునందనం. 3౫

చ. జలనిధివేష్టితాఖిలరసాభృదహీంద్ర విభూషణాది కో
జ్జ్వలహరచాపఖండన విశాలభుజాబలశాలికిం దయా

జలధికిభూమిజాహృదయ సారసహేళికిశీలికిన్మహా
బలతనయార్చితాంఘ్రినవపద్మునకుం శరణంబొనర్చెదన్. 3౪

తా॥ సమస్తభూషణంబులును కలిగి మహాబాహుదండ కోదండ ముండి సీతహృదయంబునకు నిరంతరము చల్లదనంబు నిచ్చురఘునందనుడే నాకురక్షకుడు. 35

శ్లో॥ జానాతిరామతవనామరుచిర్మహేశో జానాతిగౌతమసతీ
చరణప్రభావం । జానాతిదోర్బల పరాక్రమ మీశచాపో
జానాత్యమోఘపటుబాణగతింపయోధిః. 3౬

ఉ. తారకనామమంత్రరుచిదక్షుసుతారమణుండెఱుంగునీ
పావనపాదపంకజ ప్రభావమహల్యయెఱుంగుమిక్కిలిన్
దేవరదోర్బలంబు శివదేవునిచాప మెఱుంగునీదు మే
ధావిభవంబుగల్గు శరఘాటిసముద్రుఁడెఱుంగురాఘవా. 3౬

తా॥ ఓరామచంద్రా ; నీనామమహత్వమును శివుండును నీ పాదవిధత్రత నహల్యయు నీభుజబలంబును శివధనువును నీబాణముల మహత్వము సముద్రుండును యెఱుంగుదురుగాని యితరులెరుగరు. అట్టినిన్ను నేగొలుతును. 36

శ్లో॥ దివ్యస్యందనమధ్యగంరణరణచ్చాపాన్వితంభీషణం
కాలాగ్నిప్రతిమానబాణకలితం ఘోరాస్త్రతూణీద్వయం
సుగ్రీవాంగదరావణానుజమరుత్పుత్రాదిసంసేవితం
రామంరాక్షసవీరకోటిహరణం రక్తాంబుజాక్షంభజే. 3౭

శా. శౌర్యస్యందనమధ్యగుఁరణరణచ్చాపాన్వితున్‌రాఘవున్
ఘోరాగ్నిప్రతిమానబాణకలితున్ క్రూరాస్త్రతూణీద్వయున్
శూరాత్రోద్భవరావణానుజమరు త్సూనాదిసంసేవితున్
వీరున్‌రక్తసరోజనేత్రుమహాకవిద్వేషున్ బ్రశంసించెదన్. 3౭

తా॥ గొప్పరథంబుమధ్యచేత ధనువునుంచుకొని కాలాగ్నివలె

శత్రువులకుగానంబడుచు సుగ్రీవాంగద విభీషణహనుమంతులు చుట్టు
కొలువ రాక్షసమూకను చెండాడురామునికీర్తించెద. 37

మూ. బ్రహ్మాద్యామరసిద్ధజన్మభువనం యన్నాభిపంకేరుహం
శ్రీనిర్వాణనికేతనంయదుదరం లోకైకశయ్యాగృహం
యఃకమలాక్షవిలాసభావభవనం యన్నామమంత్రంసదాం
వాసాగారమఖండమండలనిధిః పాయాత్సనోరాఘవ. 3౮

ఉ. ఎవ్వడనాదిపద్మమున రహిన్విధిముఖ్యుల జన్మకారణం
బెవ్వని వక్షమిందిరకు నింపగునట్టి విలాసమందిరం
బెవ్వడుముక్తికిన్స దనమెవ్వఁడ శేష జగద్విధాయకుం
డెవ్వనినామమెంతురు మునీశ్వరులా రఘురాముగొల్చెదన్. 3౮

తా॥ ఎవని నాభికమలంబు బ్రహ్మాదుల జననంబునకు కారణ
మో యెవనివక్షస్థలంబున లక్ష్మి నివాసముండునో యెవడు ముక్తికి
సదనమో యెవని నామమును మునులు నిరంతరము స్మరింతురో యా
రఘురామునే నేను సేవింతును. 38

శ్లో॥ శృంగారక్షితినందనీని హరణేవీరంధనుర్భంజనే
కారుణ్యంబలిభోజనేద్భుత రసంసింధౌగిరిస్థాపనే
హాస్యంశూర్పణఖాముఖే భయనుఘేభీభత్సమన్యాముఖే
రౌద్రంరావణమర్దనేమునిజనే సాంతంవపుఃపాతునః. 3౯

మ. ధరణీపుత్రి మునీంద్ర శంకర ధనుర్దైత్యారిలంకాపురీ
శ్వరవైరోచనరావణాదులకు స్సాధారణపౌధిచే
వరశృంగారముశాంతవీరభయ భీభత్సాద్భుతోగ్రంబు
గరుణాహాస్యరసంబులుప్పతిలురాడ్గాత్రంబు భావించెదన్. 3౯

తా॥ ఎవనిదేహము సీతకు శృంగారరసంబును శివధనువునకు
వీరరసంబును సుగ్రీవునకు కరుణారసంబును సముద్రున కద్భుతరసం
బును గిరిస్థాపనకు హాస్యరసంబును శూర్పణఖముఖంబునకు భయా

నకరసంబును శత్రువులకు భీభత్సరసంబును రావణునకు రౌద్రరసం
బును మునులకు శాంతరసంబును కలిగింపజేసెనో యట్టిరాముని దేహం
బును నామదిలో నెంతును. 39

శ్లో॥ మాతా రామో మత్పితా రామచంద్రో భ్రాతా రామో
మత్సఖా రాఘవేశః। సర్వస్వం మే రామచంద్రో దయాళుః
నాన్యం దైవం నైవ జానే న జానే.

ఉ. రాముఁడు తండ్రి మజ్జనని భ్రాతయు రామచంద్రుఁడే
రాముఁడె మిత్రుఁడుం గురుడు రాముఁడె సర్వధనంబు రాముడే
రాముఁడె సత్కృపాకరుఁడు రామునితో సరియన్యదైవమున్
వేమరు లేదు లేదనుచు వేడ్క భజించెద నిష్టసిద్ధికిన్. ౪౦

తా॥ రామా! నీవే నాకు తండ్రివి. తల్లివి. అన్నవు. స్నేహితు
డవు. గురుడవు. ధనంబవు. నీవే నాయందు దయకలవాడవు. యితరదై
వముల నే సేవింపక సదా నిన్నే సేవించి నాకోరికల నెరవేరుచుకొందును. 40

శ్లో॥ మూలే కల్పద్రుమస్యాఖిలమణి విలసద్రత్నసింహాసనస్థం
కోదండద్వంద్వభాణైః కలితకరయుగేనార్చితం లక్ష్మణేన
వామాంకన్యస్తసీతం భరతధృతమహామౌక్తికచ్ఛత్రకాంతిం
శత్రుఘ్నంచామరాభ్యాం విలసితమనిశం రామచంద్రం భజేహం.

చ. సురతరుమూలమందు మణిశోభిత పీఠిని సీతతో వసిం
పరహి సుమిత్రపుత్రకుఁడు మార్గణచాపము లందియివ్వగా
భరతుడు పుండరీకము శుభస్థితిఁ దాల్పఁగ శత్రుఘాతి చా
మరలను వీవఁ జెన్నగు సమస్తజకత్ప్రభు రాముని నెన్నెదన్. ౪౧

తా॥ కల్పవృక్షము మొదట రత్నపీఠముననుండి లక్ష్మణుడు ధన
స్సును చేతికీయగా భరతుడు తెల్లగొడుగు పట్ట శత్రుఘ్నుడు వింజా
మర వీవగా సీత యెడమవైపుననుండగా ప్రకాశించు రాముని సదా స్మ
రింతును.

41

శ్లో॥ వామేకోదండదండం నిజకరకమలేదక్షిణేబాణమేకం
పశ్చాద్భాగేచనిత్యం దధతమభిమతం సానుతూణీరభారం
నామేవామేలసద్భ్యాసహమిళితతనుంజానకి లక్ష్మణభార్యం
రామంస్యామంభజేహం ప్రణతజనమనఃఖేదవిచ్ఛేదదక్షం. ౪౧

మ. ఇరుగడలందులక్ష్మణమహీసుతలుం జెలువొందఁదూణము
న్వరముశరాసనంబువరుసన్దరమూంగ కరంబులందు వి
స్ఫురతందనర్పభక్తజన పుంజవిపద్ధరుఁడయినరామభూ
వరుఁడుజగద్గురుండు భగవంతుఁడనంతుఁడునన్నుఁబ్రోవుతన్. ౪౧

తా॥ రెండువైపుల సీతాలక్ష్మణులుండి ధనుర్బాణంబులు రెండు హస్తంబులనిండుచేయ భక్తులకష్టముల వారింపనుండు రాముడేనన్ను రక్షించును. 42

శ్లో॥ అంభోధరశ్యామళమంబుజాక్షం । ధనుర్ధరంవీరజటాకలాపం
పార్శ్వద్వయేలక్ష్మణమైథిలీభ్యాం। నిషేవ్యమాణంప్రణమామిరామం

మ. శరదశ్యామల గాత్రుపార్శ్వయుగళస్థానావనీజానుజుం
గురుతామ్రాంశుజటాకలాపువిలసత్కోదండ హస్తన్బరా
త్పరుఁబంకేరుహ పత్రనేత్రుఁగరుణాపాత్రున్సుధస్తోత్రుఖే
చరసత్పుత్రుసురారిజైత్రురఘువంశస్వామి గీర్తించెదన్. ౪౩

తా॥ మేఘమురీతి నల్లనైన దేహమును పద్మములవంటి కన్నులును ధనువుతో కాంతించు చేతులును రెండువైపుల సీతాలక్ష్మణులును సేవింపనుండు రామునిసేవింతును. 43

శ్లో॥ కోదండదీక్షాగురుమప్రమేయం సలక్ష్మణం దాశరథిందయాళుం
ఆజానుబాహుం జగదేకవీరమనాథనాథం రఘునాథమీడే. ౪౪

మ. గురుకారుణ్యపయోనిధాను విలసత్కోదండదీక్షాగురు
న్వరకల్యాణగుణాకరున్సుభకరున్వైదేహిసంయుక్తుదా

శరధిన్ లక్ష్మణసేవ్యు నార్తజన రక్షాదక్షుదీక్షాకరు
న్స్ఫురునాజానకరుఁ జగద్గురుహరిన్ భక్తిన్ ప్రశంసించెదన్. ౪౪

తా॥ గొప్పధనుర్విద్య నెఱింగినవాఁడును లక్ష్మణసహితుండును దశరథునికులంబునకు మణియు కరుణాలవాలుండును మోకాలివఱకు వ్రేలాడు బాహువులుకలవాఁడును జగదేకవీరుండును దీనులకుదిక్కగు వాఁడునగు రాముని సదాసేవింతును. 44

శ్లో॥ కర్పూరాంగవిలేపనంరఘువరం రాజీవనేత్రం ప్రభుం
కస్తూరీనికరాకృతింఖరధృతి ప్రధ్వంసినంశ్రీహరిం
కందర్పాయుతకోటిసుందరతనుం కామారిసేవ్యంగురుం
కాంతాకామదమప్రమేయ మమలంసీతాసమేతంభజే. ౪౫

మ. ఘనకర్పూరవిలేపనున్ రఘువరుం గామారిసేవ్యున్ఘనా
ఘనగాత్రు న్సరసిజనేత్రుఖరరక్షః ధ్వంసరామున్ననా
తనుఁగందర్ప శతోనిమాకృతినిగాంతాకామదున్ శ్రీహరి
న్జనకక్ష్మారమణాసుతాననసరోజా తార్కుభావించెదన్. ౪౫

తా॥ శరీరమున కర్పూరమలదుకొని రఘువంశమునకు మణి యుపద్మనేత్రుండును కోటిమన్మథుల సౌందర్యమువంటి యందము కలవాఁడును ఖరాసురుని జంపినవాఁడును శివునిచే సేవింపబడువాఁడును సీతముఖపద్మమునకు సూర్యుని వంటివాఁడునునగు కాంతలకుకామముల నొసంగు వాఁడును నగురామునిసేవింతును. 45

మూ. నీలాభ్రబృందసదృశంపరిపూర్ణ దేహం దిక్పాలకాది
సురసేవితపాదపద్మం । పీతాంబరం కనకకుండలశోభి
తాంగం సీతాపతింరఘుపతిం సతతంభజామి. ౪౬

మ. మృగనాభీనిభసుందరాంగు భవన్మిత్రున్ బవిత్రుఁ లస
న్నిగమాంతార్థవిచారవర్యురుత వాణీనాథుంబీతాంబరున్
దిగధీశానముఖామరావరుని ధాత్రీపుత్రికాధీశ్వరుఁ
భగవంతున్మణిమండలాభరణు సంభావింతునశ్రాంతముఁ. ౪౬

తా॥ నల్లనమేఘకళవంటి దేహంబుకలిగి యష్టదిక్పాలకులు పాదంబులొత్త బంగారుకుండలములతో పీతాంబరముతోను వైచవంననుండు రామచంద్రునే నిరంతరము సేవింతును. 46

మూ. భర్గబ్రహ్మసురేంద్రముఖ్య దివిజప్రాంచత్కిరీటగ్రసం
సర్గానేకమణిప్రభాకరసహస్రాభంపదాంభోరుహం
దుర్గాసంతతసంస్తుతాంఘ్రికమలం దుర్వారకోదండినం
గంగావిస్ఫుటమౌళిమానసహరం కళ్యాణరామంభజే. ౪౫

శా. భర్గాంభోజభవేంద్ర ముఖ్యదివిజప్రాంచత్కిరీటాగ్ర సం
సర్గానేకమణిప్రభాకర సముంచత్పాదపంకేరుహున్
దుర్గాసంతతసన్నుతాంఘ్రియుగళున్ దోషావహున్ మానిరా
డ్వర్గప్రస్తుతుశంభుమానసహరున్ వైకుంఠుఁబ్రార్థించెదన్. ౪౬

తా॥ బ్రహ్మయు శివుడు యింద్రుడు మొదలగు దేవతల కిరీటములందలి మాణిక్యములచే సేవింపబడు పాదంబులును సీతచే నొత్తబడు పాదపద్మంబులును కలిగి యీశ్వరుని మానసమును హరించిన రాముని సేవింతును. 47

మూ. అగ్రేప్రాంజలిమాంజనేయమనిశం వీరంచతారాసుతం
పార్శ్వేపంక్తిముఖానుజంపరిసరే సుగ్రీవముగ్రాననే
పశ్చాల్లక్ష్మణమంతికేజనకజాం మధ్యేస్థితం రాఘవం
చింతాతూలికయాలిఖంధితినుయశ్చిత్తేషుపీతాంబరం ౪౭

చ. పవనజుడంగదుండెదుటఁ బ్రాంజలులై వినుతింపఁజెంగటన్
రవిసుతరావణానుజులు రంజిల వెన్కసుమిత్రసూతి తా
నివసుతుడై చెలంగ నవనీసుతుడావల నుండసింహపీ
ఠివెలయుభాతినెప్పుడుజటీహృదయోజ్జ్వలు రామునెన్నెదన్. ౪౮

తా॥ హనుమదాంగదులు యెదుటదోసిలి మోడ్చి నిలచి యుండగా సుగ్రీవ విభీషణులు వెనుకవైపున నుండగా లక్ష్మణుడు

సమీపమున నుండగా సీత వెంటనంటి యుండ సింహాపీఠముననుండు రాముని గొల్చెదను. 48

శ్లో॥ క్షీరాంభోనిధిమధ్యవర్తినిసితే ద్వీపేసువర్ణాచలే
రత్నోల్లాసితకల్పభూరుహతలే జాంబూనదేమంటపే
తేజోభ్రాజితవేదికేసురుచిరే మాణిక్యసింహాసనే
హేమాంభోరుహకర్ణికోపరితలే వీరాసనస్థంభజే. ౪౯

మ. తెలిదీవిన్ గనకాద్రిదుగ్ధనిధి సుద్దీప్తామనోకహ
స్తలజాంబూనదమంటపంబునవిభాస్వద్వేది కారుజితో
జ్జ్వలసింహాసనజాతరూపముయకం జాతస్ఫురత్కర్ణికా
స్థలిశ్రీరాసనయుక్తుడైన రఘువంశ స్వామింగీర్తింంచెదన్. ౪౯

తా॥ పాలసముద్ర మధ్యమున తెల్లనిదీవియందు సువర్ణపర్వతమున రత్నములచే కాంతించు కల్పవృక్షముల మొదటజాంబూనదమండపమునందలి యరుగుపైనున్న మాణిక్యసింహాసనమున వీరాసనంబుననుండు రామునిసేవింతును. 49

శ్లో॥ దోర్దండైకక మండలీకృతమహాకోదండచండాశుగై
ర్నిర్ఘాతై రవికోటితుల్యవిశిఖై ర్బ్రహ్మాది ముఖ్యస్తుతైః
సుగ్రీవాదిసమస్తవానర వరానాజ్ఞాపయంతంగిరా
తత్వంతాడయతాడయేత్యనుపదం శ్రీరామచంద్రంభజే. ౫౦

మ. కరదండంబునమండలీకృతమహా కాండాసనోన్ముక్తభా
స్వరకోటిప్రకటప్రభానిశిత నిర్ఘాతంబులై పద్మజా
మరసంస్తోత్రములయినబాణములచే మర్దింపుడున్ వేగవా
నరసంఘంబులతోడదైత్యవరులన్ మర్దింపుమర్దింపు మం
చురయంబొప్పగదెల్పురామ వసుధీశుండిచ్చునిష్టార్థముల్. ౫౦

తా॥ ఏపుణ్యమూర్తి తనహస్తమునందు కాంతించు ధనువునందలి బాణంబులచే రాక్షసులను జంపుచు హనుమదాది వానరులకు

త్వరగా చంపుడు చంపుడని చెప్పుచుండెనో యారాముని నేను సేవింతును

శ్లో॥ భూకంపం జనయన్నభోవిదళ యన్నంభోనిధింక్షోభయన్
దైతేయాంశ్చవిమర్దయన్ గిరివరాన్ భిందన్ దిశంపూరయన్
వైదేహీంమతిమోదయన్ సకల గీర్వాణాన్ శిరఃకంపయన్
కల్యాణోరఘురామబాణవిలసత్కోదండచండధ్వనిః. ౫౧

ఉ. రామునిచాపమార్వి శుభదావమునన్ తలలూపు దేవతా
స్తోమము దైత్యులార్తిఁగని సోలుదురబ్ధులు మ్రోయు మైథిలీ
భామిని సంతసించుపడి బ్రద్దలగుం వసుధాధరంబులుం
భూమిజలించు నంబరము బూరటిలున్ దిశలెల్లఘూర్ణిలుం. ౫౧

తా॥ ఎవని చేతియందలి ధనుస్సుయొక్క ధ్వని భూమిని కంపింపజేయుచు నాకాశమును బ్రద్దలగొట్టుచు సముద్రమును క్షోభింపజేయుచు రాక్షసుల కాశ్చర్యముగొల్పుచు దేవతలకు వింతసేయుచు సీతను సంతోషపెట్టుచు దిక్కులనిండించుచు పర్వతముల బడగొట్టుచుండునో యారాముని సేవింతును. 51

శ్లో॥ విమలకమలనేత్రం విస్ఫురన్నీలగాత్రం
తపనకులపవిత్రం దానవధ్వాంతమిత్రం
భువనశుభచరిత్ర భూమిపుత్రీకళత్రం
దశరథవరపుత్రం నౌమిరామాఖ్యమిత్రం ౫౨

చ. సరసిజపత్రనేత్రుసురశాత్రవజైత్రుపతత్రిపుత్రునిం
ధరణిసుతాకళత్రుజనతానుతిగాత్రుని రాజపుత్రభా
సురచరిత్రు నీలమణి శోభితగాత్రు మహేశమిత్రుభా
స్కరకులసత్పవిత్రుగుణసాంద్రు రఘూద్వహునాశ్రయించెదన్.

తా॥ విడిచిన తామరరేకులవంటి కన్నులును నల్లని దేహంబును గలిగి సూర్యకులమున కలంకారమై లోకములోని కెల్ల శుభచరిత్ర కలిగి సీతకుభర్తయై దశరథపుత్రుడైన రామునికివందనము. 52

శ్లో॥ జననీజానకీసాక్షాజ్జనకో రఘునందనః
లక్ష్మణోమిత్రమస్మాకం కోవిచారఃకుతో భయం
జననీ రామచంద్రోమే జననీజనకాత్మజా
హనుమత్ప్రముఖా స్సర్వే హరయో మమబంధవః. ౫౩

చ. జనకుడు రామచంద్రుడగు జానకితల్లిసుమిత్రసూతిమా
కనయముమిత్రుండంగద మహాబలపుత్రవిభీషణార్కనం
దనముఖులాత్మబాంధవ జనంబులుగానవిచారముక్ భయం
బునుకలుహంబుదీసతయు బొందునే మానక మానసంబునక్. ౫౩

తా॥ రాముడు నాకుతండ్రి. సీతతల్లి. లక్ష్మణుడున్నేహితుడు. హనుమద్విభీషణాంగద సుగ్రీవులు బంధువులు. నాకెందునుభయంబు లేదు. 53

శ్లో॥ జగతివిశదమంత్రంజానకీ ప్రాణమంత్రం
విబుధవినుతమంత్రం విశ్వవిఖ్యాతమంత్రం
దశరథసుతమంత్రం దైత్యసంహారమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రం. ౫౪

చ. సకలజగత్పవిత్ర మునిశారదచైత్రము ధారుణీసుతా
ధిక ప్రదమప్రదం బఖిలదిక్పరిపాలనా పాలనంబుసే
వకజనకల్పకంబు భయవారణకేసరోపమం
బకలుషమద్వితీయముఖలాతిన్ విరామము రామమంత్రమున్.

తా॥ లోకమున ప్రసిద్ధినొంది సీతకుప్రాణమై దేవతలచే పొగడ్తనుండి జగంబులనెల్ల నిండియుండి రాక్షసులకు నాశంకారమైన రామమంత్రమును నేజపింతును. 54

శ్లో॥ సీతాయాదక్షిణే పార్శ్వేలక్ష్మణస్యచ పార్శ్వతః
తన్మధ్యే రాఘవంవందే ధనుర్బాణధరంహరిం
చంద్రోపమంమలయచందన చర్చితాంగం
మందారపుష్ప పరిపూజిత పాదపద్మం. 55

బ్రహ్మేంద్రవంద్యమనిశంమునిబృందసేవ్యం
వందేరవిందనయనం రఘురామచంద్రం. ౫౫

చ. సరసవిదేహరాజతను సంభవలక్ష్మణయుక్తుదేవతా
తరుసుతపూజితాంఘ్రి నవతామరసద్వితయున్ సరస్వతీ
శ్వరసుర వర్యమౌనిజన వందితుఁజనచ్చేతుఁ లస
ద్గురుశరచాపధారణురఘూద్వహు రాముని నెంతు నెంతయున్.

తా॥ సీతను గుడివైపునను లక్ష్మణుం డెడమవైపునను ధనుర్ధరుడై శరీరమునకు కర్పూరముపూసికొని బ్రహ్మాదులకు వందనీయుడైన రఘురాముని సేవింతును. 55

శ్లో॥ ఇక్ష్వాకునందనంసుగ్రీవపూజితంత్రైలోక్యరక్షకంసత్యసంధంసదా
రాఘవంరఘుపతింరాజీవలోచనంరామచంద్రంభజేరాఘవేశంభజే.

మ. మనువంశాంబుధి పూర్ణచంద్రు రఘురామస్వామిఁ త్రైలోక్యపా
వనుసుగ్రీవసమర్చితాంఘ్రికమలున్ లక్ష్మీధరున్ సత్యసం
ధునిగంజాయతనేత్రువీరరఘునాథున్ రాఘవున్ రామచం
ద్రునిభక్తాంగనకల్పకంబు మదిసంతోషంబునం గొల్చెదన్. ౫౬

తా॥ ఇక్ష్వాకువంశమునకు కీర్తితెచ్చి సుగ్రీవునిచే పూజలందిన మూడులోకంబులను రక్షించుచు సత్యసంధుండైన రామచంద్రునినే సేవించుచున్నాను. 56

శ్లో॥ బ్రహ్మామృతానందఫలప్రదాయినం । వేదాంతవిజ్ఞానసుగంధ
పుష్పితం । సీతాశుభాంగాంచితబాహుశాఖినం । శ్రీరామ
కల్పద్రుమమాశ్రయామః. ౫౭

మ. అలసీతాంగన సత్కరోరువిటపంబై భవ్యవేదాంతని
ర్మలవిజ్ఞానసుగంధపుష్పయుతమై బ్రహ్మామృతానందస
త్ఫలదంబై పరతత్వ విద్వరులకున్ భావింపప్రాధాన్యమై
యలరున్ శ్రీరఘురామకల్పకమునేనశ్రాంతమున్ గొల్చెదన్ ౫౭

తా॥ సీతఅవయవంబులను శాఖలచేతను జ్ఞానంబను సుగంధపు
ష్పంబులచేతను బ్రహ్మానందమను ఫలంబుచేతను నుండితత్త్వవేత్తలకు
భావింపనదైన శ్రీరామయను కల్పవృక్షమును నేనుసేవింతును. 57

శ్లో॥ కనకనికషభాసా సీతయాలింగితాంగో
నవకువలయదామశ్యామ వర్ణాభిరామః
అభినవయుత విద్యున్మండితో మేఘఖండ
శ్శమయతుమమతాంసర్వదా రామచంద్రః ౫౮

చ. ఉరుతరతప్తభర్మనికషోజ్వలమైన ధరాతనూభవా
సరసతగూడినీలమణి జాలవిరాజితుడై తటిల్లతా
స్ఫురతసితాబ్రమోయనగ బొల్పువహించిన రాఘవుండు మ
ద్దురితసముద్భవంబైనదుస్తరతాపము బాపి బ్రోవుతన్. ౫౮

తా. బంగారువరవుదు రాయితో కాంతించు సీతతోగూడి
మెఱుపులతోనొప్పు మేఘంబులరీతి నొప్పురామునినే సేవింతును. 58

శ్లో॥ అలంశాస్త్రాభ్యాసైరల మసకృదామ్నాయపఠనై
రలంతీర్థస్నానై రలమఖిలయాగవ్రతజపైః
అలంయోగాభ్యాసైరల మపిమహాపాతకధియా
యదస్మాకంరామస్మరణ మహిమాసావిజయతే. ౫౯

ఉ. చాలును శాస్త్రపాఠములుచాలును వేదములభ్యసించుటల్
చాలుజపంబులుందపముచాలు వ్రతంబులుతీర్థయాత్రలున్
జాలునదోపవాసములు సత్క్రతువుల్ ఘనయోగనిష్ఠలున్
జాలగభీతిమాన్పరఘుసత్తము సంస్మరణంబు గల్గుటన్. ౫౯

తా॥ శాస్త్రంబుల నభ్యసించియు వేదంబులను బఠించియు
జపతపంబులచేయుటయు వ్రతంబుల నాచరించుటయు తీర్థయాత్రల
గావించుటయు నుపవాసంబు లొనర్చుటయు యోగాభ్యాసముం జేయు
చు కాలముపాడుచేయుటకంటె రామస్మరణచేయుట మంచిది. 59

శ్లో॥ సీతామనోమానసరాజహంస । సంసారసంతాపహరక్షమాళో
శ్రీరామదైత్యాంతకశాంతరూప । శ్రీతారకబ్రహ్మనమోనమస్తే.

మ. కమనీయావనిజాతమానశమనుః కాసారహంసుఁ హిత
క్షముఁ దైత్యాంతకుశాంతరూపిని బృహత్సంసారసంతాపఘో
రమహాంభోనిధితారణున్ రఘువరున్ రాజీవపత్రేక్షణున్
విమలుఁ దారకబ్రహ్మముఁ దలచి సేవింతున్ గృపాకాంక్షినై.

తా॥ సీతమనంబునకు రాజహంసయు సంసారమునకునావయు
దైత్యాంతకశాంత రూపంబును నగు రామతారక మంత్రంబును
స్మరింతును. 60

శ్లో॥ కదావాసాకేతేవిమల సరయూతీరపులినేసమాసీనశ్శ్రీమ
ద్రఘుపతిపదాబ్జేహ్యదిభజన్ । అయేరామస్వామిన్ జన
కతనయావల్లభవిభోప్రసీదే నుక్రోశనిన్నిమిషమివ నేష్యా
మిదీవసాన్. ౬౦

మ. గురుసాకేతపురీసమీపసరయూకూలంబునన్ సైకతో
పరియందొక్కెతటిన్ వసించినమహాభాగాంఘ్రిపంకేజముల్
స్థిరవృత్తిఁ భజియింపుచున్ వరదయోసీతేశప్రత్యక్షమై
కరుణింపం దగునన్నఘుస్రములునిక్కంబుల్ నిమేషం బగున్. ౬౦

తా॥ రామా ; సరయూనదీ తీరంబునందలి యిసుకతిన్నెలం
దు వసించి వానిని పవిత్రంబొనర్చిన నీపాదపద్మంబులను సేవింపుచు
దినంబులను నిమిషములుగా గడపెదను. 61

శ్లో॥ కదావాసాకేతే తరుణతులసీకానన నవనేనివిష్టి
స్సంపశ్యన్నవిదితవిశాలోర్ధ్వతిలకం
అయేసీతానాథస్మృతిజనపతేదానవజయిన్ప్రి
సీతేతిక్రోశన్నిమిషమివ నేష్యామి దివసాఁ. ౬౨

శా. సాకేతంబున నొక్కవేళ తులసీసంతానమధ్యస్థుఁడై
శ్రీకల్యాణముఖంబునన్ దిలకముల్ జెల్వొందునారము హే
కాకుత్స్థేశవిదేహజాధిపతియో హాహాసుప్రసన్నుండవౌ
మాకన్నట్టిదినంబులు న్నిమిషమహామంత్రంబుగా ద్రోచెదన్. ౬౨

తా॥ ఓరామా; సాకేతపురంబున తులసీవనమధ్యంబునహోమంబు లొనర్చుచు నీనామంబును స్మరించుదినంబులు మాకునిముషంబులయ్యెనుగదా? 62

శ్లో॥ కదావాసాకేతే మణిఖచితసింహాసనతలే
సమాసీనంరామంజనకతన యాలింగితతనుం
అయేసీతారామ త్రుటితహరధన్వ న్రఘుపతే
ప్రసీదేతి క్రోసన్నిమిషమివ నేష్యామిదివసాన్. ౬౩

మ. తనసాకేతసభాంతరస్థలిలసద్రత్నోజ్జ్వలత్పీఠిభూ
తనయాలింగితుఁడై యొకప్పుడును మోదంబొప్పనున్నట్టిరా
మునినోహోశివచాపఖండనధరాపుత్రీపతిన్ ముంగలన్
గనుపట్టంచగునన్నఘస్రములు నిక్కంబున్నిమేషంబగున్. ౬౩

తా॥ ఓరామా; అయోధ్యలో రాజసభయందు సీతనుగౌగిలించికొని యొకమారును మునితత్వోపదేశంబున నొక్కమారును నున్న నిన్నుజూచిన దినంబులు నిమిషంబులైపోయెనుగదా? 63

శ్లో॥ మార్గేమార్గేశాఖినాంరత్న వేదీ వేద్యాంవేద్యాంకిన్నరీబృందగీతం । గీతేగీతేమంజుళాలాపగోష్ఠి । గోష్ఠ్యాంగోష్ఠ్యాం త్వత్కథారామచంద్ర. ౬౪

చ. పొలుపగుమార్గమార్గముల భూజములందలి రత్నవేదికా
స్థలమునకిన్నరీతతులు తానలయాన్వితగానవై ఖరిన్
నలలితమైనగోష్ఠి యెడసన్నుతిఁజేతురు రామచంద్రనీ
విలసితసత్కథామృతమువేడ్క లిగిర్చినచిత్తవృత్తులై. ౬౪

తా॥ ఓరామా; ప్రతిమార్గమందును కిన్నరులతో గూడ గానంబొనర్చుచు నీనామంబు ననేకవిధంబుల బాడుదురు. 64

శ్లో॥ వృక్షేవృక్షేవీక్షితాః పక్షిసంఘాః
సంఘేసంఘేమంజులా మోదవాక్యం
వాక్యేవాక్యేమంజులా లాపగోష్ఠి
గోష్ఠ్యాంగోష్ఠ్యాం త్వత్కథా రామచంద్ర. ౬౫

ఉ. భూరుహభూరుహంబులను బొల్పుగనున్న ఖగవ్రజంబులిం
పారగమంజులోత్కరములైన సుభాషలయందు వేడ్క బెం
పారినరమ్యగోష్ఠియెడసంచితమైన భవత్కథాసుధా
సారమేకర్ణపర్వముగసన్నుతిజేయును రాఘవేశ్వరా. ౬౫

తా॥ ఓరామా; ప్రతివృక్షంబునందును పక్షులు చక్కనివాక్యములతో నీకథామృతంబునే గోష్ఠిగా చెప్పుకొనుచుండును. 65

శ్లో॥ శ్వేతపుష్పకమారుహ్యసీత యాసహరాఘవ
సుగ్రీవాదిభవద్భక్తైర్మనోమధ్యేరమస్వమే. ౬౬

మ. సితవిభ్రాజితపుష్పకంబున ధరాసీమంతినీపుత్రికా
శ్రితవామాంకుడవై రఘూద్వహరమాచిత్తేశ్వరా త్వేశమా
రుతపుత్రాదిసమస్తభక్తజనులారూఢిన్ బ్రవేష్టింపన
ద్భుతరమ్యాకృతివై మదీయమగుచేతోవీధి గ్రీడింపవే. ౬౬

తా॥ ఓరామా; నీవు సుగ్రీవాది వానరసమేతుండవై సీతనీకు వామపార్శ్వంబుననుండ శ్వేతపుష్పకము నెక్కి నామనోవీధియందు తిరుగుమా. 66

శ్లో॥ దోర్భిఃఖడ్గత్రిశూలాంకుశమురుమసిధనుశ్చారు బాణాంకుశాగ్రం
శంఖంచక్రంచఖేటం హలముసల గదాభిండివాలంచ పాశం
విద్యుద్వహ్న్యంశ్చముష్టి సత్వభయవరకరంబిభ్రతంశుభ్రవర్ణం
వందేరామంత్రినేత్రంసకలరిపుకులం మర్దయంతంప్రతాపైః. ౬౭

మ. శరచాపాసికుఠారముద్గర గదాచక్రంబు భూభిండివా
లరుచిస్ఫారకృశాను ముష్టిహలశూలప్రాసఖేటాదులున్
గరసంఘంబులఁదాల్చినిర్భయకరాఖ్యంబుల్ ప్రకాశింపపాం
డురవర్ణంబు ద్రినేత్రముల్ గలిగితోడ్తోశత్రులంద్రుంచు శ్రీ
కరుఁడవు రామునకెల్ల కాలమునమస్కారంబు లర్పించెదన్. ౬౭

తా॥ ఓరామచంద్రా; శరచాపకుఠారాదులను చేతులందు ధరించి కేవలము నీలమేఘమురీతి నొప్పుచు రాక్షసులను సంహరించు నీకి దేవందనము. 67

మూ. దురితతిమిరచంద్రో దుష్టికంజాతచంద్రః
సురకువలయచంద్ర స్సూర్యవంశాబ్ధిచంద్రః
స్వజననివహాచంద్ర శ్శత్రు రాజీవచంద్రః
ప్రణతకుముదచంద్రః పాతుమాం రామచంద్రః ౬౮

చ. కలుషతమిస్రతంద్రుదరి కంజసుధాంశుఁడు దేవకైరవో
జ్జ్వలశశిసారసాప్తకులవార్ధి మృగాంకుఁడు సంశ్రితోత్కరో
త్పలవిధుడల్పకందసితభానుఁడు నైజజనయికసేవ్యుడున్
విలసితవీరుడయిన రఘువీరుఁడు సత్కృప నన్ను బ్రోవుతన్. ౬౮

తా॥ పాపవినాశకుండును సూర్యవంశోద్ధారకుండును మహావీరుండవునునగు నిన్నుసదా స్మరింతును. 68

మూ. కల్యాణదంకౌశికయజ్ఞపాలం। కళానిధింకాంచనశైలధీరం
కంజాతనేత్రంకరుణాసముద్రం । కాకుత్థ్సరామంకలయామిచిత్తే.

ఉ. చారుకళానిధిన్ విమలసారసపత్రవిశాలనేత్రుబృం
దారకశత్రుజైత్రు శుభదాయకు కౌశికయజ్ఞరక్షకున్
గారుణికాగ్రగణ్యుం బరు గాంచనభూధరుధీరు శూరునిన్
శ్రీరఘురామునిన్ హృదయసీమ గనుంగొనుచుందుఁబొందుగన్.

తా॥ శుభప్రదుడును విశ్వామిత్ర యాగరక్షకుండును మేరువ

ర్వతమువంటి ధైర్యంబుగలవాడును పద్మనేత్రుండును దయాళుండును
నగు రాముని నాహృదయంబున స్మరింతును. 69

మూ. వాల్మీకిస్మృతిమందరేణమథిత స్సీతారమాసంభవః
సుగ్రీవాంగదజాంబవాదిపతగ సౌమిత్రిచంద్రోదయః
వాతోత్పన్నమణిర్విభీషణసుధః పౌలస్త్యహాలాహలో
శ్రీరామాయణదుగ్ధవార్థిరమతే భూయాత్సుఖ శ్రేయసే. ౭౦

శా. ఆవాల్మీకివచోగిరి ప్రమథితంబయి సీతయేలక్ష్మిసు
గ్రీవాదుల్సురభూరుహాదులు దశగ్రీవుండు హాలాహలం
బావాతాత్మభవుండు రత్నముసుమిత్రాపత్యముంజంద్రుడా
దేవారాతిసహోద్భవుండు సుధయైదీపించు రామాయణం
బేవిఖ్యాతిసుధాబ్ధియై యొసగు సత్ప్రేమాభిలాషార్థముల్. ౭౦

తా॥ ఆవాల్మీకి వాక్యంబుచే మథనచేయబడి సీత లక్ష్మిగాను సుగ్రీవాదులు కల్పవృక్షాదులుగను రావణుడు విషంబుగను హనుమంతుడు రత్నముగాను లక్ష్మణుడు చంద్రుడుగాను విభీషణుండమృతముగాను నుండు రామాయణమను క్షీరసముద్రము ప్రేమనిమిత్తము వృద్ధియగుగాక. ౭౦

మూ. రఘునందనఏవదైవంతనో రఘువంశోద్భవఏవదైవతంనః
భరతాగ్రజఏవదైవతంనో భగవాన్ రాఘవ ఏవదైవతంనః.

శా. నరవరశేఖరుండు రఘునందనుడే పరదైవతంబు శ్రీ
వరుడుపరేశుడైన రఘువంశుడేమాపరదైవతంబు శ్రీ
హరిభగవంతుడైన భరతాగ్రజుడేపరదయివతంబుమా
కరయగరామభూవరుడహర్నిశలుం బరదైవతంబగున్. ౭౧

తా॥ మాకారాముడేదేవుడు. రఘువంశసంభవుడే యాధారము. ఆభరతాగ్రజుడే నాకుదిక్కు. 71

మూ. ఉత్ఫుల్లామలకోమలోత్పలదళశ్యామాయ రామాయమన
శ్చంద్రాయప్రశమాయనిర్మల గుణారామాయ రామాత్మనే
ధ్యానారూఢమునీంద్రమానస సరోహంసాయ సంసారవి
ధ్వంసాయాద్భుతతేజసే రఘుకులోత్తంసాయ పుంసేనమః. ౭౨

మ. తతనీలోత్పల కోమలాంగునకు కాయసన్మనోహారికిం
చితమౌనీంద్రమనస్సరోవరల సత్త్వైతసుస్ఫురన్మూర్తికిన్
ధృతికిన్ సద్గుణశాలికిన్ దురితసందోహాటవీవహ్నికి
ద్భుతతేజస్కునకాజిశూరునకు సంతోషంబునన్ మ్రొక్కెదన్.

తా॥ వికసించిన పద్మంబులవంటి నేత్రంబులును సీతామనో
నాథుండును మునిమానస సరోరుహ హంసుండును సద్గుణశాలియును
ద్భుతతేజంబును నగురామునకు నమస్కారము. 72

మూ. రాజీవాయతలోచనం రఘువరం నీలోత్పలశ్యామలం
మందారాంచితమంటపేసులలితే సౌవర్ణకేపుష్పకే
ఆస్థానేనవరత్నరాజిఖచితే సింహాసనేసంస్థితం
సీతాలక్ష్మణలోకపాల సహితంవందేమునీంద్రాస్పదం. ౭౩

శా. మందారస్థల హేమరత్నమయ సద్మద్యోతసత్పుష్పకం
బందున్నైజసభా శుభాసనమునందాసీనుడై మానిస
ద్బృందాశాధిపలక్ష్మణాస్పదుడు నయిప్పృథ్వీసుతాయుక్తుడై
కుందేందీవరవర్ణుడారఘువరున్ కంజాక్షుసేవించెదన్. ౭౩

తా॥ విశాలలోచనుండును నల్లకలువరీతి చామనచాయకలవా
డును మంచారమంటపమున బంగారువిమానమున గూరుచుండునారా
ముని సేవింతును. 73

మూ. వల్లీప్రవాళనవపల్లవపాదపద్మం । కంజేక్షణంజలజనీలసరో
రుహాభం । సీమంతినీనయనమోహన మూలమంత్రం ।
రామంనమామి మునిమానస రాజహంసం. ౭౪

మ. కిసలయవిద్రుమారుణము గేరుపదాంబుజయుగ్మచారిమా
నసరసీసురాలము ఘనప్రతిమానవి నీలుమానుసీ
విసరవిలోచనాంబురుహవిశ్రుతమోహన మంత్రముస్మహో
త్సుసరసిజాక్షుభక్తజనతోషకరున్ రఘురాముగొల్చెదన్. ౭౪

తా॥ క్రొత్తగాచిగిర్చిన చిగుళ్ళవలె మెత్తనై పగడంబులరీతి నెఱ్ఱపాదంబులు కలిగి పద్మదళేక్షుండై స్త్రీలకు సమ్మోహనాస్త్రము వంటివాడగు రామచంద్రునకు వందనములు. 74

మూ. అలంవివాదేనసమానుషోయం । రామాత్మనా రాక్షసమర్దనాయ
భుజంగశయ్యాంపరిముచ్యసాక్షా।న్నారాయణోభూతలమాజగామ

చ. కలహముయేళ మానవుడుగాఁడుసుమీ రఘురామచంద్రుఁడి
య్యిలజనియించెరాక్షసులనే వడిగింపభుజంగతల్పముఁ
దొలఁగిజగన్నియంతయగుతో యజనాభుఁడుదృష్టిపాత్రుఁడై
సలలితమామహామహిమ సర్వజగంబులునన్నుతింపఁగన్. ౭౫

తా॥ జనులారా? కలహమేల? రాముఁడు మనుష్యుఁడుగాఁడు. రాక్షసులనుజంపి లోకులను రక్షించుటకు శేషశయ్యనువీడి భూమికవతరించిన విష్ణువు. ఆరాముఁనే సేవించుదము. 75

మూ. లోకత్రాణానుకారీ దశవదనశిరఃఖండవిచ్ఛేదకారీ
లంకాలంకాలహారీభృగుతనయ మనస్సర్వగర్వాపహారీ
సీరాసిమంతకారీ మణిమయమకుటోద్దివ్య కోదండధారి
శ్రీరామఃపాపహారి శమయతుదురితం భూమిభారాపహారీ. ౭౬

మ. భువనత్రాణుదశాస్యకంఠవిలురద్భూరి ప్రభావాన్విదా
నవరాట్పట్టణవయిభవాపహరు సన్మాణిక్యకోటీరుభా
గనవగర్వాపహరున్ ధనుర్ధరుధరాకన్యానుసారిన్ హరిన్
భువిభారాపహరురాముగొల్తు దురితంబుల్ బాపి రక్షింపగన్. ౭౬

తా॥ లోకరక్షకుండును రావణుని శిరంబుల ఛేదించిన వాఁడును

లంకాపురవైభవహారుండును పరశురాముని గర్వమును హరించినవా
డును నగు రాముడు నాపాపంబులను శాంతింపజేయుగాక. 76

మూ. బ్రహ్మాదియోగి మునిపూజితసిద్ధమంత్రం
దారిద్ర్యదుఃఖ భవరోగ వినాశమంత్రం
సంసారసాగర సముత్తరణైకమంత్రం
వందేమహాభయహరం రఘురామమంత్రం. ౨౨

ఉ. సారసగర్భయోగిమునిసం స్మరణీయము దుఃఖరోగసం
హారకముం దరిద్రకలుషాపహముం భయవారకంబుసం
సారపయోధితారకము సర్వసుపర్వమనోవిహారముం
శ్రీరఘురామమంత్రముగురించి నమస్కృతులాచరించెదన్. ౨౨

తా॥ బ్రహ్మమొదలగు యోగులకు సిద్ధమంత్రమువంటిదియు
దరిద్రదుఃఖమును నశింపజేయునదియు సంసారసముద్రమును దాటిం
చునదియు నగు రామమంత్రమునే సేవింతును. 77

మూ. శత్రుచ్ఛేదైకమంత్రం సకలముపనిషద్వాక్యసంపూజ్యమంత్రం
సంసారోత్తరమంత్రం సముచితసమయే సంగనిర్యాణమంత్రం
సర్వైశ్వర్యైకమంత్రం వ్యసనభుజగ సందష్టసంత్రాణమంత్రం
జిహ్వే శ్రీరామమంత్రం జపజపసతతం జన్మసాఫల్యమంత్రం

మ. ఉరుసంసారసముత్తరంబు నిగమాంతోక్తార్చితంబున్ సమ
స్తరిపుధ్వంసముజన్మపావనముగా తత్రాగవేళాసము
చ్చరితంబున్ వ్యసనాహిదష్ట జనరక్షామైశ్వర్యదం
బరుదా శ్రీరఘురామమంత్రమునుజిహ్వా భక్తిం గీర్తింపుమా.

తా॥ శత్రునాశనకారకంబు నుపనిషత్తులచే పూజింపబడునది
యుసంసారమును తరింపజేయునదియు సర్వైశ్వర్యములకు పూజనీయం
బును వ్యసనంబుల పోగొట్టునదియు జన్మసాఫల్యమైనదియు నగురామ
మంత్రమును సేవింతును. 78

శా. ఆడకణన్మహాహాడధనుర్గుణాఢ్యం। బ్రహ్మాస్త్రముండీకృతరాక్షసేం
రథాధిరూఢంరణరంగధీరం। రామంభజేరక్తసరోరుహాక్షం. (ద్రం

మ. పాకారాతిశతాంగమెక్కి రణభూభాగంబుగంపింపగా
నాకర్ణాంతధనుర్విముక్తదృఢబ్రహ్మాస్త్రంబునన్ రావణుఁ
లోకశ్రేణినుతింపఁద్రుంచినబుధశ్లోకున్ సరోషాంబరుఁ
గాకుత్స్థాన్వయదుగ్ధవారినిధిరాకారిఁ జంద్రుంగీర్తింతుఁ జెదఁ. ౭౯

తా॥ ఇంద్రుని రథంబునెక్కి భూమిచెల్లాచెదరై ధనువు నాక
ర్ణాంతము సారించి బ్రహ్మాస్త్రంబుచే రావణుని జంపిన రఘుకులచం
ద్రుండగు శ్రీరాముని సేవింతును. 79

శా. ఏతౌతాదశకంఠకంఠకదళీ కాంతారజాంతిచ్ఛిదౌ
వైదేహీకుచకుంభకుంకుమరజః పంకారుణాలంకృతౌ
విశ్వత్రాణవిదానసాధు సరసప్రారంభయూపౌ భుజౌ
దేయాస్తాముఱువిక్రమారగుపతేశ్శ్రేయాంసి భూయాంసినః. ౮౦

క. కలుషనిశాచరేంద్రదశకం ధరకంథరకాననచ్ఛిదో
జ్జ్వలితములుర్వీజోరుకుచ చర్చితకుంకుమపంకిలారుణం
బులుభువనావన ప్రకటభూరిమహాధ్వరయూపముల్ జనే
ట్కులభవదీయబాహువులు కోరినకోర్కులు నిచ్చునిచ్చలున్. ౮౦

తా॥ ఎవనిబాహువులు దుష్టరాక్షసులను సంహరించుటకు క
ఠోరమగు కుఠారములను ధరించినవియు లోకములను రక్షించుయా
గంబులకు యూపస్తంభంబులును నైనవో వానిని నేనునాకోర్కెలు
దీరగొల్తును. 80

శ్లో॥ వామాంకోదరిసంస్థితావనిసుతా మాముక్తభూషోజ్జ్వలాం
పశ్యంతంపరిపూర్ణచంద్రవదనం భ్రాజత్కిరీటోజ్జ్వలం
అసీనంనవరత్నరాజిఖచితే సింహాసనేరాఘవం
సుగ్రీవాంగదలక్ష్మణానిలసుతైరా సేవ్యమానంభజే. ౮౧

మ. తనవామాంకమునందలంకరణ సీతాలోకనాసక్తుడై
ఘనరత్నోజ్జ్వలసత్కిరీటధరురాకా చంద్రబింభాస్యుగాం
చనసింహాసన సంస్థితుఁ రవిజపజఁన్యాత్మసత్పౌత్ర్రసా
వనిసౌమిత్రిప్రసేవితుండగు రఘుస్వామిన్ భజింతున్ మదిఁ. ౮౧

తా॥ సీతయలంకరించుకొని యెడమవైపుననుండ రత్నఖచితకిరీ
టమును ధరించి సింహాసనస్థుడై యుండి సుగ్రీవాది వానరవీరుల ర
క్షించు రాముని నామదిలో దలంతును. 81

శ్లో॥ జానక్యాః కమలాంజలిపుటేయాః పద్మరాగాయితాః
న్యస్తా రాఘవమస్తకేతువిలసత్కుంద ప్రసూనాయితాః
స్రస్తాశ్శ్యామలకాయకాంతికలితాః యాయింద్రనీలాయితాః
ముక్తాస్తాశ్శుభదాభవంతుభవతాం శ్రీరామవైవాహికాః. ౮౨

చ. పరిణయవేళసీతకరపద్మయుగస్థితమౌక్తికాలిక
య్యరుణమణిప్రభ న్వెలసెయాజితనూజుశిరంబునందుకుం
దరుదులుగల్గెరాముతనుధామముచేత వినీలరత్నవి
స్ఫురితములయ్యె దన్మనులుసుస్థిర సంపదలిచ్చునిచ్చలుఁ. ౮౨

తా॥ వివాహవేళ సీతచేతులందలి మాణిక్యంబులును ముత్తె
ములును కాంతినీయ రామునికంఠమాలచే మునులశిరంబునందు కుం
దరదులు కల్గగా నామునులకు స్థిరసంపదల నొసంగును. 82

శ్లో॥ నిత్యంశ్రీరామమంత్రం నిరుపమధికం నీతివిజ్ఞానమంత్రం
స్తుత్యంశ్రీరామమంత్రం సదమలహృదయేసర్వదారోగ్య మంత్రం
సత్యశ్రీరామమంత్రం సులలితసుమనస్సౌఖ్య సౌభాగ్యమంత్రం
పఠ్యంశ్రీరామమంత్రం పవనజవరదం పాతుమాం రామమంత్రం.

ఉ. నిత్యమునిశ్చమానమును నీతివివేకము నిర్మలంబునా
దివ్యశుభప్రదాయదము దీనజనార్తికరంబు యోగిసం

స్తుత్యముసజ్జనప్రకటరోషకరంబు వరంబునంజనా
శత్యవరప్రదంబురఘువర్యుని మంత్రమునన్ను బ్రోవుతన్. ౮౩

తా॥ సితినిధియు హృదయంబున కారోగ్యవిధియు మనస్సౌఖ్యంబులకు సౌభాగ్యనిధానంబును హనుమంతునకు వరంబిచ్చునదియు నిత్యమైనదియు నిరుపమానమైనదియు నగు శ్రీరామ మంత్రమును నేసేవింతును. 83

శ్లో॥ వ్యామోహప్రశమౌషధం మునిమనోవృత్తిప్రవృత్త్యౌషధం
దైత్యోన్మూలకరౌషధం భవభయప్రధ్వంసనయికౌషధం
భక్తానందకరౌషధం ప్రభువనేసంజీవనయికౌషధం
శ్రేయఃప్రాప్తికరౌషధం పిబమనః శ్రీరామనామౌషధం. ౮౪

చ. భవభయభేషజం బురిభంజనమాశ్రిత తోషణంబుదా
నవవరసర్వహారణంబు మునీశ్వరసేవితంబుమో
హవిదళనంబులోకనివహప్రకటోజ్జ్వల జీవనంబెనా
రవికులరామనామకమహౌషధమున్ కృపనన్నుబ్రోవుతన్. ౮౪

తా॥ సంసారభయనాశకుండును మునులమనంబుల కౌషధంబును రాక్షస నాశంకరుడును భక్తులకానందదాయియు మంగళప్రాప్తికరుండును శ్రీరాముని నామం బను నౌషధము నన్ను రక్షించుగాత.

శ్లో॥ ధ్యాయేత్ప్రాతస్సురేశం రవికులతిలకం రంజితానందలోకం
బాలంజాలారుణాక్షం భవముఖవినుతం భావగమ్యంభవఘ్నం
దీవ్యంతంస్వర్ణకేయూరమణిగణనికరైర్భూషణై రుజ్జ్వలాంగం
కౌసల్యాదేహజాతం మమహృదయంగతం రామమీషత్స్మితాస్యం.

మ. స్మితవక్త్రున్ గలుషాపహున్ సురమునిశ్రేష్ఠసుతున్
శంకరార్చితపాదుఁ బరు గౌసలేయునుజనప్రీతిప్రదుఁ భూషణాం
చితుబాలారుణనేత్రుభాస్కరకులుఁ శ్రీరాఘవున్ లోకరం
జితునిన్ హృత్సరసీరుహాంతరగతుఁ సేవింతుఁ బ్రాహ్మంబున్. ౮౫

తా॥ రవికులతిలకుండును లోకుల నానందింప జేయువాడును బాలుండును సంసారనాశకుండును మణిగణ నికరంబులను ధరించినవాడును నాహృదయము నందున్నవాడును నగు రాముని నే నుతింతును. 85

శ్లో॥ మధ్యాహ్నే రామచంద్రంమణిగణలలితంమందహాసావలోకం
మార్తాండానేకభాసం మరకతనికరాకార మానందమూర్తిం
సీతావామాంకసంస్థం సరసిజనయనం పీతవాసోపనాసం
వందేహంవాసుదేవం పరదశరథసుమంమానసేమేవిభాంతం. ౮౬

మ. దరహాసేక్షణత ప్తకాంచనలసద్రత్నోజ్జ్వలాకల్పునిన్
శరకోదండకరాంబుజుఁ మరకతచ్ఛాయాభిరాముఁ విభా
స్వరకోటిద్యుతుజానకీసహితు రాజశ్రేష్ఠుజ్యాయోనదాం
బరుశ్రీరామునిమధ్యమాహ్నమునసంభావించినేమ్రొక్కెదన్. ౮౬

తా॥ మణిగణలలితుండును చిఱునవ్వుచూపులు కలవాడును సూర్యకాంతివంటి కాంతికలవాడును, పీతాంబరధరుండును వసుదేవాత్మజుండును నగురాముని నాహృదయంబున స్మరింతును. 86

శ్లో॥ ధ్యాయేద్రామసుధాంశునంత సకలభవారణ్యతా ప్రహారం
శ్యామంశాంతసురేంద్ర సురమునివినుతంకోటిసూర్యప్రకాశం
సీతాసౌమిత్రిసేవ్యం సురనరసుగమం దివ్యసింహాసనస్థం
సాయాహ్నేరామచంద్రంస్మితరుచిముఖంసర్వదా మే ప్రసన్నం.

మ. శ్రితపాపాటవివహ్నిలక్ష్మణ ధరిత్రీపుత్రికాయుక్తునం
చితచంద్రాననుశాంతుదేవ మునిసంసేవ్యుఁ వినీలాకృతిన్
స్మితవక్త్రున్ రవికోటిసన్నిభమణీసింహాసనస్థాసనం
స్థితుశ్రీరామదినాంతమందుమదినే జింతింపనిష్టాప్తికిన్ ౮౭

తా॥ సంసారసాగరతారకుండును శాంతయుతుండును సురమునివినుతుండును దేవమానవసుగముండును దివ్యసింహాసనస్థుండునునగు రామునిహృదయంబున స్మరింతును. 87

శ్లో॥ కేయూరాంగదకంకణై ర్మణిగణై ర్వైరోచమానంసదా
రాకాపర్వణిచంద్రకోటిసదృశం ఛత్రేణవై రాజితం
హేమస్తంభసహస్రషోడశయుతే మధ్యేమహామంటపే
దేవేశంభరతాదిభిఃపరివృతం రామంభజేశ్యామలం. ౮౮

మ. పదియాఱ్వేల పసిండికంబములచే భాసిల్లుగేహంబునం
దుదయోత్తప్రచురచ్ఛతాయుతసముద్యోగాబ్జసంకాశునం
గదకోటీరవిభూషణుఁ భరతముఖ్యభ్రాతృ సంసేవితున్
సదయాత్మున్ రఘురామునీరదఘనశ్యాముఁ దలంతుఁ మదిఁ ౮౮

తా॥ పదారువేల బంగారుస్తంభములచే కాంతించుగృహంబునం
దు కోటిసూర్య ప్రకాశమానంబుగ భరతుఁడు మొదలగు వారిచే సేవింప
బడుచునుండు రఘురాముని నాహృదయంబున తలంతును. 88

శ్లో॥ విహాయకోదండమిమంము హుః ర్హగృహాణపాణౌ మణిచారువేణి
మయూరబర్హాంచనిజోత్తమాంగే సీతాపతేరాఘవరామచంద్ర.

మ. శరచాపంబులుమానబర్హిణుని వంశంబుల్ శిరంబందు స
త్కరయుగ్మంబున బూనగాదగు ముహూర్తంబురఘూత్తం సభా
స్కరవంశాబుధిపూర్ణ చంద్ర నగరస్తోకంజాతుభూ
శరమాళీస్థకిరీటరత్న విలసత్పాదాబ్జ రామప్రభో. ౮౯

తా॥ ఓ రామచంద్రా ; నీవీకోదండమునువిడిచి చేతియందుమా
ణిక్యముల స్థాపించిన పిల్లనగ్రోవిని శిరంబున నెమలిపింఛంబును నొక
మారు ధరించినాకు దర్శనమిమ్ము. 89

శ్లో॥ శుద్ధాంతేమాతృమధ్యేదశరథపురతః సంచరంతం పరంతం
కాంచీదామానువిద్ధంపతిమణిబిల సత్కింకిణీనిక్వణాంగం
ఫాలేముక్తాలలామంపదయుగనినద న్నూపురంచారుహాసం
బాలంరామంభజేహం ప్రణతజనమః ఖేదవిచ్ఛేదదక్షం. ౯౦

ఉ. అంతిపురంబునందశరథాధిపుముంగల మాతృమధ్యమం
దెంతయుమాటలాడుతరి హేమమణీ పదనూపురంబులా

క్రాంతనితంబఘంటికలు రంజిలముత్యపు గావిరేకయుఁ
వింతగజెన్నుమీరు రఘువీరుకుమారును దారునెన్నెదన్. ౯౦

తా॥ అంతఃపురమునందు దశరథునిముందు తల్లులముందును నీవుమాటలాడునప్పుడు బంగారు అందెలును బంగారుమొలనూలును ముత్యాల రావిరేకయు ముదంబుగొల్పునట్లుండు రాముని సేవింతును.

శ్లో॥ సంపూర్ణచంద్రవదనం సరసీరుహాక్షం । మాణిక్యకుండలధరం మకుటాభిరామం । చాంపేయగౌరవదనం శరచాపహస్తం శ్రీరామచంద్రమనిశం మనసాస్మరామి । ఇంద్రనీలమణిసన్నిభదేహం వందనీయమసకృన్మునిబృందైః లంబమానతులసీవలమాలం । చింతయామిసతతం రఘువీరం. ౯౧

చ. సురచిరపూర్ణచంద్రముఖ శోభితరత్నకిరీటకుండలా
భరణుసువర్ణచేలునశుచివత్రుసారసపత్రనేత్రు భా
సురశరచాపహస్తు నతసూరివిమానువనీ గాత్రు సు
స్థిరవమాలికంరఘుపతిన్నియతిన్మనసా స్మరింపుమా. ౯౧

తా॥ పూర్ణచంద్రవదనుండును సరసీరుహాక్షుండును మణికుండలధరుండును శరమును శరచాపహస్తుండును యింద్రనీల మాణిక్యములతోసమమగు దేహముకలవాడును మునివంద్యుండును తులసీమాధరుండును నగురాముని మనంబున స్మరింతును. 91

శ్లో॥ రామచంద్ర దయసాంద్ర రఘువీరనృపోత్తమ
లోచనాభ్యాంకృపాపూర్ణ పూరణాభ్యాంవిలోకం ౯౨

మ. శ్రీరఘురామచంద్ర సుచరిత్రకృపాకరాజశేఖరా
సూరిజనస్తుతాంఘ్రి యుగసుందరగాత్ర ధరానుతాధిపా
చారువిలోచనంబునను సత్కరుణాపరిపూర్ణదృష్టిచే
నారయుమయ్యనన్ను నిరతాశ్రయుడంచు దలంచుమక్కువన్.

తా॥ ఓరామచంద్రా; దయాసాంద్రా; నీపరిపూర్ణకటాక్షవీక్షణంబుల నన్నొకసారిచూడుము. 92

మూ. రామేతివర్ణద్వయమాదరేణ । సదాస్మరన్ ముక్తిముపైతి జంతుః । కలౌయుగేకల్మషమానుషాణా । మన్యత్రధర్మేఖలునాధికారః । భక్తప్రియంభక్తసమాధిగమ్యం । చింతాహరంచింతితకామధేను । సూర్యేందుకోటిద్యుతిభాస్వరంతం । రామంభజే రాఘవ రామచంద్రం. ౬౩

చ. సలలితరామవర్ణయుగ సంస్మరణంబునముక్తిచేకురు
న్కలియుగమందునన్యమగు కర్మములందతికాంక్షలేటికి
న్మలనసఖాబ్జకోటిరుచి నమ్రజనప్రియు నార్తికల్పకం
బిలనుజనవ్యథాపహరు నిష్టఫలప్రదురాము నెన్నెదన్. ౬౩

తా॥ "రామ" అను రెండక్షరములనుస్మరించినంతమాత్రము నముక్తికలుగును కలియుగమునందు పాపంబులన్నియు నశించును. కర్మముల విడువుము. ఆర్తులపాపంబులను హరించువాడును జనులదుఃఖముల బాపువాడునునగు రాముని వేడుడు. 93

మూ. సకలభువనరత్నం సర్వశాస్త్రార్థరత్నం
సమరవిజయరత్నం సచ్చితానందరత్నం
దశముఖహరరత్నం దానవారాతిరత్నం
రఘుకులరూపరత్నం పాతుమాంరామరత్నం. ౬౩

చ. ఇనకులరాజరత్నమసురేశ్వర మథనరత్నముర్వణా
వనిజయరత్నమున్నిగమ వర్ణితరత్న మమేయరత్నము
న్దనుజవినాశరత్నమువిధాత సమర్చితరత్నమున్ జగ
జ్జనుతరామరత్న మనిశంబుకృపామతినన్నుబ్రోవుతన్. ౬౩

తా॥ సకలలోకరత్నంబును సర్వశాస్త్రంబులను అర్థంబులకు రత్నంబును సమరవిజయరత్నంబును రావణునిహరించిన రత్నంబును నగురామరత్నము మాపాపంబులను పోగొట్టుగాక. 93

మూ. మాతుఃపార్శ్వే చరంతం మణిమయశయనే మంజుభూ
షాంచితాంగం । మందంమందంపిబంతం ముకుళితనయన
స్తన్యమన్యస్తనాగ్రం । అంగుళ్యగ్రైస్స్పృశంతంసుఖపర
వశయాసుస్మితాలింగితాంగం । గాఢంగాఢంజనన్యాఃకల
యతుహృదయేమామకంరాజబాలం. ౯౫

చ. సరసతరత్నతల్పమున సైరణభూషణభూషితాంగుడై
దరహాసితంబునన్ జనని స్తన్యముగ్రోలుచునొక్కకేలనా
దరణకుచాగ్రమంటి ప్రమదంబునకన్నులు మూసికౌగిటన్
పరవశసౌఖ్యమొందు పసిబాలునిరాముని గాంతునెమ్మదిన్. ౯౫

తా॥ సరసమగు పాన్పుపై తల్లిప్రక్కను పరుండి చిరునవ్వునవ్వుచు నొకప్రక్కపాలుద్రావుచు రెండవచంటిమీద చేతితోనెమ్మదిగధ్వనిచేయుచు సంతోషంబున కన్నులుమూసికొని కౌగిలియందు సౌఖ్యపడురాముని బాల్యమును స్మరింతును. 95

శ్లో॥ రామాభిరామనయభిరామం వాచాభిరామం వదనాభిరామం
సర్వాభిరామందసదాభిరామం వందేసదాదాశరథించరామం. ౯౬

ఉ. రాముసదాభిరాముదిన రాజకులాంబుధి సోముజానకీ
రామునురారిభీము వరరాజలరాము వినీల నీరద
శ్యాముపవిత్రనాము విలసన్మణిదాము సమర్చితామర
స్తోముగుణాభిరాము నతసోముదలంచి నమస్కరించెదన్. ౯౬

తా॥ మనోహరరూపంబున రమ్యమానుడై వాక్కుల కగోచరుడై యందరకు నింపుచేయువాడైయుండు రఘురామునికి వందనములు.

శ్లో॥ జయజయరఘురామ శ్రీముఖాంభోజభానో
జయజయరఘువీర శ్రీమదంభోజనేత్ర

జయజయరఘునాథ శ్రీకరాభ్యర్చితాంఘ్రే
జయజయరఘువర్య శ్రీశకారుణ్యసింధో. ౯౬

చ. జయజయరామచంద్ర విలసత్కమలాసన కంజభాస్కరా
జయజయరాఘవేంద్ర మునుచంద్రసమర్చితపాదపంకజా
జయజయజానకీరమణ సారసపత్త్రవిశాలలోచనా
జయరఘువీరదాసనుత సత్కరుణావరుణాలనచ్యుతా. ౯౬

తా॥ ఓరామా? విలసత్కమలాసనా? కంజభాస్కరుడా; జానకీరమణా; సారసపత్రవిశాలలోచనుడా? సత్కరుణాలవాలుడా? నాకు దర్శనమిమ్ము. 97

శ్లో॥ జయజయవరశంఖ శ్రీగదాచక్రధారి
జయజయనిజదాస ప్రాప్యదుర్లభ్యకామం
త్రిభువనమయసర్వ ప్రాణిభావజ్ఞ విష్ణో
శ్శరణముపగతోహం త్వాంశరణ్యంవరేణ్యం. ౯౭

చ. జయజయశంఖచక్ర వరశార్ఙ్గ గదావిలసత్కరాంబుజా
జయనిజసేవకేప్సితప్రశస్త దురాసదకార్యదాయకా
జయభువనత్రయప్రచుర జంతుమనోజ్ఞరమేశరాఘవా
జయరఘురామచంద్రగుణ సాంద్రనినుశ్శరణంబువేడెదన్. ౯౭

తా॥ వేదవేద్యుండును పరాత్పరుండును దశరథాత్మజుండును నగు రాముడువాల్మీకి కవిత్వమున ప్రసన్నమై భక్తులకు నిష్టఫలంబులను సమకూర్చుగాక. 98

శ్లో॥ వేదవేద్యేపరేపుంసి జాతేదశరథాత్మజే
వేదః ప్రాచేతసాదాసీ త్సాక్షాద్రామాయణాత్మనా. ౯౮

ఉ. ఆగమవేద్యుడైన హరుడాజితనూభవుడై జనించునో
నాగమసంచయంబుచిత మయ్యెనురామకథాస్వరూపమై

భాగుగవాములూరుభవ భవ్యకవిత్వమునన్ ప్రసన్నమై
భాగవతాగ్రగణ్యులకు పథ్యమునై శ్రవణార్హమైతగన్. ౯౯

తా॥ ఓరామచంద్రా; శంఖచక్రగదా పద్మాదిధరుండవై నిజ సేవకుల యిష్టకార్యముల దీర్చువాడవై చెడుకార్యములను తొలంగించువాడై సద్గుణ సాంద్రుండవైన నిన్నుశరణంబు వేడెదను. 99

శ్లో॥ శ్రీరామేత్యేకదా వక్తుం మనోయస్య ప్రవర్తతే
వైకుంఠవాసి నస్తుల్యకులమేకోత్తరంశతం ౧౦౦

ఉ. శ్రీరఘువీరు పేరుతన చిత్తమునందొకవేళభక్తినిం
పారభజింపనెంచిన మహాత్మునియేకశతాన్వయంబు లా
కారుణికాగ్రగణ్యకృపగాంచివసింతు రనంతసంత తా
ధారసముల్లసద్విభవితానవికుంఠ పురీవరంబునన్. ౧౦౦

తా॥ "శ్రీరామ" అనుపదంబు నొక్కమారు భక్తితోస్మరించిన మానవుడు నూరుజన్మంబులందు వైకుంఠమునందు నివాసముగ నుండితీరును. 100

మూ. రాశబ్దోచ్చారమాత్రేణ ముఖాన్నిర్యాతిపాతకాః
పునఃప్రవేశభీత్యాచ మకారస్తుకవాటవత్. ౧౦౧

చ. గరిమరవర్ణమెన్నగ నఘంబులువాక్కుహారంబునంజనం
దిరిగిప్రవేశభీతిని నతిత్వరితంబు మవర్ణమెన్నగా
పరగకవాటమైఱెరిగి ప్రాజ్ఞజనుల్కలివేళయింపుగ
న్నరణనుజేసిపొందుదురు శాశ్వతమైతగుముక్తిమార్గమున్. ౧౦౧

తా॥ "రామ" అను రెండక్షరములలో రకారమునుపఠించిన సమస్తపాపంబులుపోవును. ఆపాపములు మరలహృదయంబునకు జొరకుండ మ అనునక్షరము తలుపువేసినట్లు బంధించును. 101

మూ. శ్రీరామాయణమాదికావ్యమృషిణా వాల్మీకినానిర్మితం
వేదాంతార్థవిశారదై రనుదినం స్తుత్యంసురైర్చితం
శ్రోతౄణామఘనాశనం సురతరోస్తుల్యంతు ముక్తిప్రదం
యేశృణ్వంతిపఠంతిరామచరితం తేయాంతివిష్ణోఃపదం ౧౦౨

శా. శ్రీరామాయణమాదికావ్య మగజాసేవ్యంబు వాల్మీకిచే
నారూఢంబుగనిర్మితంబు నిగమాంతార్థ ప్రబోధంబు మం
దారప్రాయము ముక్తిదంబు విబుధ స్తవ్యంబుదీనిన్ వినన్
ఘోరాంగౌఘహరంబగున్ చదువ వైకుంఠంబు ప్రాప్తంబగున్.

మ. శివసామ్యుండగు నాదిశంకరుఁడుమున్ శ్రీరామకర్ణామృతం
బవసన్ సంస్కృతమేర్పరించె నది మోక్షాపేక్ష చేకూరు వం
శవరాబ్ధీందు ప్రసిద్ధసిద్ధకవినే శ్రద్ధన్ తెనుగించి రా
ఘనపూదండగ నిచ్చినాఁడఁగొనుమా కల్పంబుగా సత్కృపన్. ౧౦౨

తా॥ శ్రీరాముని దివ్యచారిత్రమగు రామాయణము కార్యములలో మొదటిది. వాల్మీకి రచియించినది. వేదార్థబోధిని కల్పవృక్షము వంటిది. ముక్తినిచ్చునది. దేవతలకు స్తుత్యంబు. దీనివినినను చదివినను వైకుంఠంబుకలుగును. 102

మాలిని. విమలకమలమూర్తీ విస్ఫురన్నీలమూర్తీ
శమదమగుణవర్తీ సాదుసంతాపహర్తీ
సుమశరసమగాత్రా సూరిసంస్తోత్రపాత్రా
సమదదనుజజైత్రా తస్మాతనూజాకళత్రా.

గద్యరూప వృత్తము.

ఇది శ్రీరామపాదారవింద మకరందేచ్ఛాత్ముసన్మత్తష
ట్పదవిజ్ఞానపదాబ్జరేణుపటల ప్రాప్తోత్తమాంగోల్లస
న్మదితాంతఃకరుణుండు సిద్ధకవిమాన్యుండైనరామావనీ
శదయాలోలనచేతజెప్పె ప్రథమాశ్వాసంబభీష్టాప్తికిన్.

శ్రీ రా మ క ర్ణా మృ త ము.

ప్రథమాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీ రా మ క ర్ణా మృ త ము.

ద్వి తీ యా శ్వా స ము.

శ్లో॥ శ్రీరామం కనకక్షితీశ్వరసుతా వక్త్రాంబుజాహారిణం
శ్రీమద్భానుకులాబ్ధికౌస్తుభమణిం శ్రీరత్నవక్షస్స్థలం
శ్రీకంఠాద్యమరౌఘ రత్నమకుటాలంకార పాదాంబుజం
శ్రీవత్సోజ్జ్వలమింద్రనీలసదృశం శ్రీరామచంద్రంభజే. ౧

శా. శ్రీమద్భానుకులాబ్ధిగౌస్తుభమణిన్ శ్రీవత్సబాహాంతరున్
సోమాదిక్రతుషుజ్మణీమకుట నచ్ఛోభాంఘ్రిపద్మున్ ధరా
భామాజాన్యసరోజమిత్రు విలసత్ప్రాకారిరత్నాంగు శ్రీ
రాముం దారక నామునామదిని నారాధింతునశ్రాంతమున్. ౧

తా॥ సూర్యకులంబునకు మణియు సీతకు ప్రాణవల్లభుండును క్షేత్రక్షస్థలుండును శివుడు మొదలగు దేవతలచే సేవింపబడువాడును నగు రామునారాధింతును.

1

శ్లో॥ శ్రీరంగేశపదాబ్జలగ్నహృదయం శ్రీశంఖచక్రాన్వితం
శ్రీమన్నిజకరపాదపస్ఫుటపదం శ్రీసింహపీఠస్థితం
శ్రీవైకుంఠసహస్రమస్తకం సద్భోగాసనేశాయినం
శ్రీభూమీసుతమాయుతశ్రితనిధిం శ్రీరామమూర్తింభజే. ౨

శా. శ్రీరంగేశపదాబ్జలబ్ధహృదయున్ శ్రీచందనస్నాన వి
స్తారావ్యన్మణి తసంస్థితుల సచ్చక్రాబ్జహస్తాబ్జశృం
గారాకారవికుంఠధామహరి భుక్స్వర్యంకశాయిన్ హరిన్
శ్రీరామున్ ధరణీసుతాయుతు శ్రితార్తిఘ్నుంభజింతున్ మదిన్. ౧

తా॥ రంగేశపదాబ్జలగ్న హృదయుండై శంఖచక్రాన్వితుండును కల్పవృక్షమువలె వెస్ఫుటమగు పాదంబులు కలవాడును సింహాపీఠాధిష్టితుండును శేషశాయియు నాశ్రితవత్సలుండునగు రాముని స్మరింతును. 2

శ్లో॥ ఆనందనంద మరుణాధర మంబుజాక్షు
మాసీతస్త్ర మతశ్రీకసు మోజ్జ్వలాంగం
అఖాంతవర్ణ మతలంత మమేయ మాద్య
మతాకృతిం రఘుపతి శరణాగతోస్మి. 3

మ. అకలంకాత్మనమేయునాద్యుహరి నిత్యానందుసర్వామరా
ధిపుగంజాక్షుడువర్ణచే సధరువాదిఖాంతవర్ణాత్మదా
రకనామున్నవపల్లవాధరువరున్ రామున్ ఘనశ్యాము సే
వకమందారుసుదారుధీరజనతాద్యున్ మదిన్ గొల్చెదన్. 3

తా॥ ఆనందసముద్రుండును ఎఱ్ఱని యధరంబుకలవాడును పద్మాక్షుండును నల్లనివర్ణమువాడును నిరంకుశప్రతాపుండును సుందరరూపుండును నగు రాముని శరణువేడెదను. 3

శ్లో॥ సాకేతేనవరత్నపంక్తింఖచితే చిత్రధ్వజాలంకృతే
వామేస్వర్ణమయేదశాష్టలలితే పద్మావిమానోత్తమే
ఆసీనంభరతాదిసోదరజనైః శాఖామృగైః కిన్నరైః
దిక్పాలైమునిపుంగవై నృపగనై స్సంసేవ్యమానంభజే. ౪

మ. తనసాకేతమునన్ మణిధ్వజలసత్సౌధంబునన్ బుష్పకం
బునహేమాష్టదళాబ్జమధ్యమమునం బొల్పొంది భ్రాతృవ్యులున్

జనులన్ దిక్పాలురన్ గపుల్ నృపులు నాప్తుల్ కిన్నరుల్ సంతసం
బున గొల్వంజెలువొందు రాముదలతున్ భూపుత్రికాధీశ్వరున్. ౪

తా॥ అయోధ్యాపురంబున మాణిక్యరచిత సౌధంబునందు పుష్పకంబున బంగారుపద్మదళములమధ్య తమ్ములును దిక్పాలురును రాజులును వానరులును బంధువులును కిన్నరకింపురుషాదులును గొల్వ ప్రకాశించు రాముని సదా నామానసమున దలచెదను. 4

శ్లో॥ కందర్పాయుతకోటికోటితులితం కాలాంబుదశ్యామలం
కంబుగ్రీవముదారకౌస్తుభధరం కర్ణావతంసోత్పలం
కస్తూరీతిలకోజ్జ్వలంస్మితనిభం చిన్ముద్రయాలంకృతం
సీతాలక్ష్మణవాయుపుత్రసహితం సింహాసనస్థంభజే. ౫

మ. సుమబాణాయుతసుందరున్ లలితకస్తూరీలలాటోజ్జ్వలున్
కుముదశ్యాముసలక్ష్మణానిలసుతు న్సీతాన్వితున్ గౌస్తుభా
ఖ్యమణియుక్తశుభాస్యకంబుగళునిన్ కర్ణావతంసాప్రభా
నుముకుందున్ మణిపీఠగున్ గొలిచెదన్ చిన్ముద్రయాలంకృతున్.

తా॥ కోటిమన్మథులవలె సుందరరూపుడై వెలుంగుచు వర్షాకాలమేఘమురీతి శ్యాములుండై శంఖమువంటి కంఠంబును గౌస్తుభ మణియుకస్తూరీతిలకంబును కలిగి హనుమంతునిచేతను సీతచేతను సుమిత్రాసుతునిచేతను సేవింప బడుచుండు రాముని సదా నేను సేవించుచుందును. 5

శ్లో॥ వరాభయందివ్యరథాంగశంఖం । సకౌస్తుభం వేష్టితపీతవస్త్రం
కిరీటహారాంగదకుండలాంగం । శ్రీవత్సచిహ్నంశిరసానమామి.

మ. అరిభీకృద్దరివంకనందకగదాద్యస్త్రున్ మహాకౌస్తుభా
భరణున్ రత్నకిరీటకుండలధరున్ పీతాంబరాడంబరున్
వరదున్ శ్రీరఘురామభూరమణు శ్రీవత్సాంకుసీతావనో
హరుగారుణ్యపయోనిధిన్ మదిలో నశ్రాంతమున్ గొల్చెదన్. 6

తా॥ శత్రుభీకరుండును దివ్యరథాంగరథుండును పీతాంబర ధరుండును కిరీటహారాంగదభూషణుండును శ్రీవత్సచిహ్నుండును నగు రామునిమనసార స్మరింతును. 6

శ్లో॥ దిగంబరకింకిణిమేఖలోజ్జ్వలం । లలాటపర్యంతవిలంబితాలకం
కలద్వచక్కందమనీయనూపుర । ద్వయంకుశంరాఘవహంసమామి ౭

చ. ఘనమణినూపురద్వయుదిగంబరుగింకిణిమేఖలోజ్జ్వలున్
ఘనునికలాభిభూషణు నిగ్రమలలాట విలంబితాలకున్
జనులకుతల్లిదండ్రులకు సంతసమొప్పజెలంగుబాల రా
మునువినుతించిసంతతము మ్రొక్కుచునుందు హృదంతరంబునన్.

తా॥ ఘనమణినూపురద్వయుండును. లలాటమువఱకువ్రేలాడు ముంగురులు కలవాఁడును చక్కనినూపురంబును కలిగియుండురామునికివందనములు. 7

శ్లో॥ మందారమూలేమణిపీఠసంస్థం । సునాప్లుతందివ్యవిరాట్స్వరూపం
సబిందునాదాంతరకాంతితుర్య । మూర్ధింభపహ్నరఘువంశరత్నం

మ. అకలంకామరభూజసంస్థ మణిపీఠాసీను నిన్నాదబిం
దుకళాతీతవిరాట్స్వరూపుభగవంతున్ సర్వలోకాధినాయ
కుసీతేశుసుధాభిషిక్తు మనువంశాంభోధిచింతామణిన్
సకలాత్మున్ రఘురామరత్నమగు నాస్వామిన్ మదిన్ గొల్చెదన్

తా॥ మందార వృక్షమూలంబునందు రత్నపీఠంబున వసించిన వాఁడును సద్గుణవిరాజితుండును రఘువంశరత్నమువంటివాఁడును నగు రామునిహృదయంబున స్మరింతును. 8

శ్లో. అనర్ఘ్యమాణిక్యవిరాజమానం! శ్రీపాదుకాలంకృతశోభనాభ్యాం
అశేషబృందారవందితాభ్యాం । నమోనమోరామపదాంబుజాభ్యాం
ధ్వజాంబుచ్ఛత్రరథాంగశంఖం । దంభోళిపాశాంకుశ మత్స్యచిహ్నం
బ్రహ్మేంద్రదేవాదికిరీటకోటి । సంకర్షణపాదాంబుజ యుగ్మమీశే.

చ. అనుపమనూత్నరత్ననిచయప్రచయోజ్జ్వలనవ్యపాదుకా
వసములువారిజప్రభవవాసవచంద్రదినేంద్రముఖ్యపా
వనమకుటాగ్రశోభితవర్ణమణి సమలంకృతంబులున్
వనజరథధ్వజాంబుశరపాశహలాంకుశపుండరీకలాం
ఛనములు రామచంద్రపదసారసముల్ మదినిల్పిగొల్చెదన్. ౯

తా॥ విలువగల మాణిక్యములచే కాంతిల్లుచుండినవియు బ్రహ్మాదులచే నుతింపబడునవియు శంకచక్రపద్మాదులచేతను ధ్వజాంకుశంబుల చేతను నొప్పుచు విరాజమానంబగు రాముని పాదపద్మంబుల నాశ్రయింతును. 9

మూ. లలాటదేశోజ్జ్వలబాలభూషణం।సతాండవంవ్యాఘ్రనఖాంకకంఠ
దిగంబరంశోభితబర్బరాలకం।శ్రీబాలరామంశిరసానమామ్యహం

ఉ. ఫాలమునన్ లలామమును భాసిలతాండవమాచరింపుచున్
లీలదిగంబరత్వమును లేనగవున్ గళంబ మాన శా
ర్దూలనఖంబుముంగురులరోచులుబర్వ నఖర్వవైఖరిన్
బాలకుడై నటించుముని పాలనశీలుని రాముగొల్చెదన్. ౧౦

తా॥ లలాటప్రదేశమున బాలభూషగలవాడును కంఠమున పులిగోరును ధరించి నృత్యముచేయువాడును దిగంబరుండును కాంతించుముంగురులు కలవాడును నగురాముని స్మరించుచున్నాను. 10

శ్లో॥ శతాష్టదివ్యస్థమూర్తివందితం। శతక్రతుబ్రహ్మమరుద్గణార్చితం
శశాంకవైశ్వానరభానుమండలం। స్థితంభజేహం రఘువంశవర్ధనం.

చ. అమలశతాష్టదివ్య నిలయస్థితు వారిజసంభవాంబుభృ
ద్గమనముఖామరార్చితు సుధాకరవహ్నిపతంగమండల
స్థిమితురఘూద్వహాంగనకచేలుగృపాలుని నీలుదైత్య సం
లిమసదినేశురామజననాదుభజించెద నిష్టసిద్ధికిన్. ౧౧

తా॥ నూటయెనిమిది దివ్యస్థలంబులందుండి బ్రహ్మేంద్రాదులచే పూజింపబడుచు సూర్యచంద్రాగ్నిమండలస్థుండైన శ్రీరాముని నేసేవింతును. 11

మూ. కర్ణాంతవిశ్రాంతధనురుణాంకం । కదంబలక్ష్మీశ్రితరాక్షసేశ్వరం
వృద్ధశ్రవస్స్యందనమధ్యసంస్థం । రూపేక్షణంరామమహంనమామి

శా. పాకారాతిశతాంగమెక్కి రణభూభాగంబుగంపింపగా
నాకర్ణాంతధనుర్విముక్తదృఢ బ్రహ్మాస్త్రంబునన్ రావణున్
లోకంబుల్వినుతింపద్రుంచిన బుధశ్లోకున్ సరోషాంబకు
గాకుత్స్థాన్వయదుగ్ధవారినిధి రాకాచంద్రుగీర్తించెదన్. ౧౨

తా॥ ఇంద్రుని రథమెక్కి యుద్ధభూమి వడకునట్లు ధనస్సునాకర్ణాంతముగాలాగి బ్రహ్మాస్త్రమేసి రావణునిచంపి జగంబున ప్రసిద్ధినొందిన రామునికీర్తిని కొనియాడుదును. 12

శ్లో॥ సుత్రామనీలోత్పలనీలమేఘ । శ్రీనిర్జితాంగంసుతయాధరస్యాః
యుక్తంసురేంద్రాననమానసంతం। రామంభజేరాక్షసవంశనాశనం.

మ. హరినీలోత్పలమేఘసంపదపహారాంగున్ ధరాభామినీ
వరపుత్రీరహితున్ సమస్తముఖ భృగ్వర్యాపనాంతర్యునిన్
ధరణీనాథసురారివంశవని నిర్దగ్ధాగ్నిహోత్రుం బరా
త్పరుదీనార్తిహరున్ రఘూద్వహుమదిం భావించిసేవించెదన్. ౧౩

తా॥ యింద్రనీలమాణిక్యమువంటి శరీరకాంతికలిగి సీతతోకూడి యింద్రాదులచే గౌరవింపబడుచు రాక్షసులనాశన మొనర్చిన రాముని సేవింతును. 13

శ్లో॥ రాకాచంద్రనిభాననంరతిపతి ద్వేషిప్రియంరాక్షసా
ధీశగ్రీశవిభేదనస్ఫుటపటు ప్రఖ్యాతబాణోజ్జ్వలం
రత్నాలంకృతనాదుకాంచితపదాంభోజం రమావల్లభం
రాగద్వేషవిహీనచిత్తసులభం రామంభజేతారకం ౧౪

శా. రాగద్వేషవిహీనచిత్తసులభుఁ రాకేందుబింబాననుఁ
భోగీంద్రాభరణప్రియుఁ దనుజరాణ్మూర్ధచ్ఛిదాస్త్రోజ్జ్వలున్
వాంగీంద్రార్చితపాదుకాంచితుల సత్పాదాంబుజాతద్వయుఁ
శ్రీగోవిందురమాధినాథువరదున్ శ్రీరాముసేవించెదన్. ౧౪

తా॥ పౌర్ణమినాటి చంద్రుని రీతినుండు మొగంబుకలిగి శివున
కు ప్రియుఁడై రావణుని శిరంబుల నరకుటచే కీర్తివంతుఁడై రాగద్వే
షవిహీనుల చిత్తంబులకు సులభుఁడై యుండురాముని సదాస్మరింతును.

శ్లో॥ ఆలోలస్ఫుటరత్నకుండలధరం ధీరస్మితాలంకృతం
ఆధారాదికచక్రమండలగతం ఆనందకందాంకురం
ఆవిర్భూతకృపాంతరంగజలధిం అక్షాంతవర్ణాశ్రయం
ఆపన్నార్తనిదాఘమేఘసమయం రామంభజే తారకం. ౧౫

మ. అకలంకోజ్జ్వలరత్నకుండలు సమస్తానందకందున్మహా
ధికషట్చక్రనివాసురామ విభునాధిక్షాంత వర్ణాత్మ తా
రకుసంభూతకృపాంతరంగజలధిన్ భ్రాజిస్మితాస్యేందు సే
వకపున్ నిదాఘమేఘునుత గీర్వాణుఁ భజింతున్ మదిన్. ౧౫

తా॥ చలించుకుండలములు కలచెవులును చిఱునవ్వునువినయం
బును సూచించు మొగంబును సమస్తజనుల కానందమిచ్చు చిత్తం
బును దయను దెలుపు చూపులునుకలిగి శరణనివచ్చినవారల రక్షిం
చురాముని నేను సేవించితరింతును.

15

మూ. సాకేతాంతరతారమంటప మహామాణిక్యసింహాసనే
తన్మధ్యేష్టదళాంబుజేస్ఫుటతరే చిత్కర్ణికేసంస్థితం
సౌమిత్ర్యాంబుజమిత్రసూనుభరత శ్రీవాయుపుత్రైర్వృతం
ముద్రాలంకృత పాణిసారసమజం రామంభజే తారకం. ౧౬

శా. సాకేతాంతరరత్నమంటపవిరాజత్సింహపీఠంబునం
దేకాష్టచ్ఛదపద్మకర్ణికను దానిఁపొందిశాఖామృగా

నీకంబుల్ నిజసోదరు గొలువ పాణింబోధముద్రాంకుఁడవు
కాకుత్స్థున్ రఘురాముతారకమొగిన్ గాంక్షించిసేవించెదన్. ౧౬

తా॥ అయోధ్యలో రత్నమయమండపమున బంగారుపీఠంబునసష్ట దలపద్మంబులమధ్య చుట్టునుభరతలక్ష్మణ శత్రుఘ్నులునుహనుమదాది వానరులునునుండి సేవచేయుచుండ వెలుంగురాముని సదాస్మరింతును.

మూ. విదాజమనోజ్జ్వలపీతవాసం । విశాలవక్షస్థ్సలగౌస్తుభశ్రియం
భజేకిరీటాంగదరత్నకుండలం । నమస్తులస్యామలమాలయాంకితం

ఉ. చారుసువర్ణచేలుని విశాలభుజాంతరగౌస్తుభోజ్జ్వలున్
శ్రీరమణీయకుండల కిరీటశుభాంగద తారహార మం
జీరవిభూషణాంగు తులసీదలరాము గుణాభిరాము సీ
తారమణీహృదుత్పల సుధామునిరాముని సన్నుతించెదన్. ౧౭

తా॥ పీతాంబరధరుండును విశాలవక్షుండును గౌస్తుభరత్నాలంకృతుండును కిరీటరత్నకుండల భూషణుండును సద్గుణాభిరాముండునునగు రామునికి నమస్కరింతును. 17

మూ. మూలాదిషట్సరసిజాంతసహస్రపద్మ
పత్రాంతరాళనిలయం భవబంధనాశం
నాదాంత చంద్రగళితామృత సిక్తరూపం
నాదాంతనాద మహిమాస్పద రామమీళే. ౧౮

మ. అరయన్ షట్కమలోపరిస్థిత సహస్రారాంతరాళస్థితున్
వరనాదాంత శశాంకనిర్గళిత దేవాహారధారా ప్రవి
స్తరసంసిక్తశరీరుభావహరుసచ్చారిత్రునాదాంత నా
దురమేశున్ బరమేశు రాము భజియింతున్నాస్వాంతమందెంతయున్.

తా॥ మూలముమొదలగు నారువేల పద్మంబులందుండి సంసారబంధ వినాశహేతుడై నాదాంతచంద్ర గళితంబగు రూపంబుననుండుమహిమాన్వితు నారామునినుతించెదను. 18

మూ. వందేవరప్రద మహావరదానగర్వ
లంకాధినాధకులపర్వత నాశవజ్రం
తంరావణానుజ మరుత్సుతభానుసూను
దిక్పాలసోదరగణైః పరిసేవ్యమానం. ౧౯

మ. కమలభవప్రదత్తవరగర్విత పూర్వసుపర్వనాయకో
త్తముని వధించి ముఖ్యులగు తారవిభీషణనీలజాంబవ
త్కుముదమరుత్సుతార్కజులు గొల్వదిగీశులుసోదరుల్ప్రతో
షమున భజింప నింపలరు సద్గుణధాముని రాము నెన్నెదన్. ౧౯

తా॥ బ్రహ్మయిచ్చిన వరంబులవలన గర్వించిన రావణునిచంపి ముఖ్యభక్తులగు విభీషణనీల జాంబవంత హనుమత్సుగ్రీవాంగదులు కొలువ సప్తదిక్పాలురును తమ్ములును సేవింపుచుండ నుండు రాముని నా మనంబున తలంతును. 19

మూ. అజ్ఞానగాఢతిమిరాపహ భానుమూర్తి
మారక్తచారునయనాంబుజ మాదిబీజం
అంభోధిమధ్యవటపత్రశయాన మాది
మధ్యాంతశూన్య మఖిలాస్పద రామచంద్రం. ౨౦

మ. అరుణాబ్జాక్షుసముద్రమధ్యవటపత్రాత్యంతరస్థాయిశుక్
స్ఫురదజ్ఞానతమిస్రభాస్కరు జగత్పూర్ణాత్మునాద్యంతశూ
న్యు రమాధీశ్వరు నాదిబీజునసమానున్మానితో దారు సుం
దరమందస్మితు రామచంద్రుని మదిధ్యానింతునశ్రాంతమున్. ౨౦

తా॥ అజ్ఞానమను చీకటిని బోగొట్టుటకు సూర్యునివంటి వాడును ఎఱ్ఱతామరలవంటి నేత్రంబులు కలవాడును మూలకారణుండును సముద్రమధ్యమున వటపత్రమున శయనించి మొదలు, మధ్య, తుది, లేక నన్నిచోటులనుండు రామచంద్రునకివే వందనములు. 20

శ్లో॥ సురాసముద్రాంతవిరాజమాన। ద్వీపేసితేచందనపారిజాతే
మహాసనే పన్నగతల్పమధ్యే। నిషణ్ణమీశాళెరఘువంశరత్నం. ౨౧

శా. క్షీరాబ్ధింతపితాంతరీపవిలసచ్ఛ్రీ చందనాగాంతిక
స్వారాసిఘర్భ్యావినూత్నరత్ననిచయ ప్రద్యోతపీఠంబునం
దారూఢంబగు కాద్రవేయవరపర్యంకాంతరాసీనుఁడౌ
శ్రీరాముఁ రఘువంశలరత్నముమదిన్ జింతింతునశ్రాంతమున్.

తా॥ క్షీరసముద్రమధనమున ప్రకాశించు తెల్లని ద్వీపంబున పారిజాతంబులతోను చందనముతోను నిండిన శేషశాయిపై మహాసనంబు వై చికొనియుండు రఘువంశమణియగు రామునిస్తుతింతును. 21

శ్లో॥ స్మితాననంపద్మదళాయతేక్షణం। వినీలమాణిక్యజితాంగశోభితం
జటాకిరీటంశరచాపలాంఛనం। నమామ్యహంభానుకులాబ్ధికౌస్తుభం

ఉ. సుందరమందహాసు పరిశుద్ధసరోరుహపత్రనేత్రుఁబౌ
రందరనీలగాత్రుని విరాజిత భవ్యజటాకిరీట సా
నందనకార్ముకాస్త్ర జననాయకు భానుకులాబ్ధిగౌస్తుభుం
జందనచర్చితాంగురఘుసత్తముని న్మదిలో భజించెదన్. ౨౨

తా॥ చిఱునవ్వు మొగంబునవెలయ వికసించి నేత్రంబులుచూపరుల కానందమీయ నింద్రనీల మాణిక్యములపోల్కి శరీరముదీపింప కిరీటకుండలాదుల ధరించిన సూర్యకులోద్ధారకుడగు రామునకు నమస్కారమర్పించు చున్నాను. 22

మూ. ప్రసూనబాణాంకితమిక్షుచాపం। చక్రాబ్జపాశాంకుశపంచనాళం
ధరంకరై రష్టభిరర్క వర్ణ। శ్రీకృష్ణరూపంప్రణమామిరామం.

చ. కరములనెన్మిదింట సుమకాండము వేణువు నిక్షుచాపమున్
దరముఖశాంకుశంబులు సుదర్శనపాశములుంధరించి భా
స్కరనిభవర్ణుడై మహిత సత్కరుణాకర కృష్ణమూర్తియై
బరఁగినరామచంద్రునకుఁ బావనకీర్తికి భక్తిమ్రొక్కెదన్. 23

తా॥ ఎనిమిది చేతులందును పూలనుపిల్లనగ్రోవిని ధనువును చక్రమును పాశమును అంకుశమును ధరించి సూర్యునిరీతి వెలుంగుచు

కరుణాఢ్యుండై రామచంద్రునకు భక్తితో వందనములిచ్చుచున్నాను. 23

శ్లో॥ బాహూరుపాదోదరవక్త్రలోచనం । దీప్తప్రచండానలదుర్నిరీక్ష్యం
అశేషబృందారకనాగగోచరం । భజామిడేరాఘవవిశ్వరూపం. ౨౪

మ. కరపాదోదరలోచనోరు ముఖసంక్రాంతోచ్ఛటా
స్ఫురితంబై కడుదుర్నిరీక్ష్యమయి । దిక్పుంజంబులున్నింటి ని
జరవాజ్ఞానసదుర్లభంబైన రాజనేభుంరామావనీ
శ్వరువిశ్వాకృతికేనొనర్చెద నమస్కారంబులశ్రాంతముల్. ౨౪

తా॥ కరచరణాద్య వయవంబుల భక్తులకు స్వరద్రూపుడై య
న్నికిగూడ చూడనశక్తుడై విశ్వరూపాత్మకుండగు రాముని కి నమస్క
రించుచున్నాను. 24

శ్లో॥ సహస్రనేత్రాననపాదబాహుం । మనంతవీర్యంరవకోటితుల్యం
స్రక్చందనాలంకృతదివ్యదేహం । భజామ్యహం తేహరివిశ్వరూపం

మ. కరనేత్రాననశీర్షపాదములువిఖ్యాతిన్ సహస్రాంకమై
సరసీజాప్తసహస్రకోటినిభమై స్రక్చందనాలంకృతా
స్ఫురితంబయ్యు ననంతవీర్యమయి సంపూర్ణప్రభావాఢ్యమై
పరగున్ రాఘువువిశ్వరూపముమదిన్ భావించిసేవించెదన్. ౨౫

తా॥ నేత్రంబులు మొగంబులు బాహువులు పాదంబులువేయి
వేయి కలిగి యనంతవిక్రముండై కోటిసూర్య ప్రభావిలసితుండగుచు
చందనము పూగుత్తులు కస్తూరి మొదలగు వానిచే నిండిన శరీరంబు
కలిగిన రామచంద్రునే సేవింతును. 25

శ్లో॥ కదంబకోదండపదాబ్జసం యుతం
దంష్ట్రాకరాళాంక ధనంజయాననం
పీతాంశుకస్వర్ణ కిరీటకుండలం
భజామితే రాఘువవిశ్వరూపం.

౨౬

మ. ధరికోదండగదాకదంబయుతమున్ దంష్ట్రాకరాళాగ్ని వి
స్ఫురదాస్యంబుసువర్ణచేలధృతమున్ భూరిప్రభారత్నక
ర్బురమంజీరకిరీటకుండలమహాభూషోజ్జ్వలంబున్ శుభ
స్ఫురమహారాఘువవిశ్వమూర్తికి నమస్కారంబులర్పించెదన్. ౨౬

తా॥ ధనువును గదను ధరించి దంతకాంతిచే వెలుంగు మొగం
బుకలిగి సువర్ణచేలంబుకట్టి కిరీటకుండలంబుల బెట్టుకొని యుండు రా
ముని భజించెదను. 26

శ్లో॥ కోదండమిక్షుజనిత స్మరపించబాణం
శంఖంరథాఙ్గమథ మంకుశ పాశవేణుం
అష్టైకరైర్దధత మంబుజ దుత్పలాంగం
ప్రద్యుమ్నకృష్ణమనిశం భజరామచంద్రం. ౨౭

చ. చెరుకువిల్లైదుబాణములచే ధరియించిరదాంగవేణు పా
శరుచిరశార్ఙముఖ్య ఘనసాధనయుక్తి మహాష్టబాహు సుం
దరహరినీలగాత్రు బరుదర్పకుకృష్ణు సువర్ణచేలుదా
శరథిబలాధిపున్ శరధి సన్నుతునచ్యుతు రాముగొల్చెదన్. ౨౭

తా॥ చెరుకువిల్లైదు బాణంబులచే ధరించి వేణువును శంఖపాశం
బులును గలిగి యెనిమిదిచేతులతో ప్రకాశింపుచు నుండు రామచం
ద్రుని నుతింతును. 27

శ్లో॥ సీతాలోకనతత్పరంమణినిభం వ్యాఖ్యానచిద్రాంచితం
వామేజానునితంబహస్తమనిశం వీరాసనేసంస్థితం
మూలేకల్పతరోరనాదిమునిభిః బ్రహ్మాదిభిస్సేవితం
ముక్తాహారకిరీటకుండలధరం మూర్ధ్నాభిషిక్తంభజే. ౨౮

మ. విమలున్ గల్పక మూలసంస్థితుమహా వీరాసనున్ జానకీ
రమణీదర్శనతత్పరున్మణినిభున్ రత్నోజ్జ్వలద్భూషణుం

బ్రమదంబా సువిలంబహస్తువరదున్ వ్యాఖ్యానముద్రాంచితున్
సుమనఃపూర్వభవాదినిర్జర మునిస్తోత్రున్ విభున్ గొల్చెదన్. ౨౮

తా॥ సీతను చూచుట యందాసక్తికలిగి వ్యాఖ్యాన ముద్రాంకితుడై రత్నభూషణంబులు ధరించి మోకాలివఱకు వ్రేలాడు చేతులతో నొప్పి వీరాసనంబు వైచికొని కల్పతరుమూలమున బ్రహ్మాదులు నుతి సేయ విరాజిల్లు నాముని దర్శించి ధన్యుడనైతిని. 28

మూ. యద్రూప మానందకరం మునీనాం
యద్బాణమాఖండల శత్రునాశనం
యద్దైవతం సర్వజనాంతరస్థం
తత్సర్వరూపం రఘునాథమీశే. ౨౯

ఉ. ఎవ్వనిమూర్తి యోగితతి కెప్పుడు సంతసమొందఁ దా
నెవ్వని కాండ మాసురమహేంద్ర విరోధివినాశకారణం
బెవ్వఁడు విశ్వవిశ్వగతుఁ డెవ్వఁడు భక్తజనావనప్రియుం
డెవ్విభుఁడైనరామున కహర్నిశము న్నతులాచరించెదన్. ౨౯

తా॥ ఎవని రూపముచూడ మునులానందపడుదురో యెవనిబాణము రాక్షసనాశనకరంబో యెవనినామము సర్వజనుల హృదయంబునందు నుండదగినదో యారామునికొనియాడెదను. 29

మూ. ఖశ్యామంఖగవాహనంఖరరిపుం ఖాద్యాదిభూతాత్మకం
ఖాతీతంఖగమంత్రతత్పరసదం ఖద్యోతకోట్యుజ్జ్వలం
ఖావాచ్యంఖగకేతనం ఖగతునం ఖర్వాటశృంగాలయం
ఖారార్యంచకరంధ్రవీరనిలయం రామంభజేతారకం. ౩౦

మ. ఖరవైరిన్ ఖగవాహనున్ రవినిభున్ ఖర్వాటశృంగాలయున్
పరమార్థాంచితమంత్రతత్పరు వియద్భ్రాజిష్ణుఖారార్యు ను
స్థిరవేదాంతమయున్ విచిత్రగమనున్ శ్రీపంచభూతాత్మకున్
వరసద్యోతకు సుషుమ్నమధ్యగతు శ్రీనాథున్ బ్రశంసించెదన్. ౩౦

తా॥ ఖరుడను రాక్షసునకు శత్రుండు పక్షివాహనముగా గల వాడును సూర్యునివలె ప్రకాశించువాడును మేఘముపోలిక నల్లనైన వాడును పంచభూతాత్మకుండును వేదాంతమయుండునునగు రాముని నుతించెదను. 30

మూ. వేద్యంవేదగురుంవిరించిజనకం వేదాంతమూర్తిస్ఫుర
ద్వేదంవేదకలాపమూలమహిమా ధారాంతకందాంకురం
వేదశ్శృంగసమాన శేషనయం వేదాంతవేదాత్మకం
వేదారాధితపాదపంకజమహం రామభజే తారకం. 3౧

శా. వేదాదారుసమస్తవేదగురునిన్ వేదాంతవేద్యుఁ లస
ద్వేదారాధితపాదపంకజయుగుఁ వేదాంతమూర్తిమహా
వేదభ్రాజితవేద్యు బ్రహ్మజనకుఁ వేదాంతభావోల్లస
ద్వేదాగ్రేసరతల్పురాము మహిమాధారున్ బ్రశంసించెదన్. 3౧

తా॥ వేదాధారుఁడై వేదగురుఁడై బ్రహ్మకుతండ్రియై వేదాంత వేద్యుండై వేదాంతమూర్తియగుచు వేదంబు లారాధింపఁదగినపాదంబులతో నొప్పి వేదమహిముం డగుచు శేషశాయియగు రాముని సేవింతును. 31

మూ. మూలాధారధనంజయన్స్ఫుటపటు జ్వాలాసమాలింగితం
మూర్ధన్యాంతశశాంకమండలగతం క్షీరాభిషేకప్రియం
ముక్తాశోభితమాళిభిమున్ వివర్రై రారాధితంభావయే
ప్రఖ్యాతైస్త్రిగుణైర్జనాధి పగణైశ్శాఖా మృగైర్దైఁవతం.

మ. ప్రకటాధారమునన్ ధనంజయశిఖా భాసప్రచాయుక్తమ
స్తకపూర్ణద్విజరాజమండల సుధాస్రావాభిషేకప్రియున్
సుకళాశోభితమానివానరమహా క్షోణీశ్వరప్రావృతున్
సకలామ్నుద్రిగణార్చితున్ గొలుతు భూజాతావిభున్ రాఘవున్. 3౨

తా॥ మూలాధారుండును శివున కిష్టుండును సమస్త వానర

గణంబులచే, మునులచే, త్రిగుణంబులచే కొనియాడబడువాడును నగు రాముని స్మరింతును. 32

శ్లో॥ తారాకారవిమానమధ్యనిలయం తత్త్వత్రయారాధితం
తత్త్వాధీశ్వరయోగనిర్గుణమహాసిద్ధైస్సమారాధితం
తత్సంగంతరుణేందరం శేఖరసఖం తారాంప్రయాంతర్గతం
తత్స్వర్ణకిరీటకుండలయుగం రామంభజేతారకం. 33

శా. తారాకారవిమానమధ్యనిలయుఁ దత్త్వంతయారాధితున్
సారాచారవశిష్టసిద్ధముని సంస్తవ్యాంప్రితత్సంజ్ఞికున్
దారాద్రీశ్వరసంతతాప్తుబరమున్ దారాంత్రయాంతర్గతున్
శ్రీరామున్ మకుటాంగదాభరణు సంసేవింతునిష్టాప్తికిన్. 33

తా॥ తారాకారమగు విమానమధ్యమున నిలిచి తత్త్వత్రయంబుచే నారాధింపఁబడుచు యోగులచే, సిద్ధులచే పూజింపఁబడుచు శివునకు స్నేహితుఁడై యుండు రాముని భజింతును. 33

శ్లో॥ తారంతారకమండలోపరిల సజ్జ్యోతిస్ఫురత్తారకా
తీతంతత్త్వమసీతివాక్య మహిమాధారంతటిత్సన్నిభం
తత్త్వజ్ఞానపవిత్రితత్రిభువనం తారాసనాంతర్గతం
తారాంతధ్రువ మండలాబ్జరుచిరం రామంభజేతారకం. 3౪

శా. తారున్ దారకమండలోపరి ప్రసిద్ధజ్యోతివిద్యున్నిభున్
తారాంతధ్రువమండలాబ్జరుచిరుఁ దారాసనాంతర్గతున్
దారాతీతుసుధీపవిత్రితుని సీతానాధుసత్కీర్ణు వి
స్తార్ణుతత్త్వమసీతివాక్యమహిమా ధారుఁ భజింతుఁ మదిన్. 3౪

తా॥ తారకాతీతుండును, నక్షత్రమండలాతీతంబగు జ్యోతియు తారాసనాంతర్గతుండును త్రిభువనంబులను తత్త్వజ్ఞానంబున పవిత్రమొనర్చినవాడును తత్త్వాధారుండు నగుచు వెలుంగు రామచంద్రుని సేవ చేయుదును.
34

శ్లో॥ కస్తూరీఘనసారకుంకుమల సచ్ఛ్రీచందనాలంకృతం
కందర్పాధికసుందరంఘుననిభం కాకుత్థ్సవంశధ్వజం
కల్యాణాంబరవేష్టితంకలయా యుక్తంకళావల్లుభం
కల్యాణాచలకాముకప్రియసఖం కల్యాణరామంభజే. 3౫

మ. శితికంఠాప్తుగిమదానుమిళ్ళిభృత శ్రీచందనాలంకృతుఁ
క్షితిపుత్రీసహితుఁ ఘనాఘననిభుఁ శ్రీరాముఁబీతాంబరుఁ
దతిసౌందర్యజితస్మరుఁ బ్రవిలసత్కాకుత్థ్సవంశధ్వజుఁ
హితవిద్యాధితురామభద్రు మదినేనెంతున్ గృపాకాంక్షినై. 3౫

తా॥ కస్తూరి, మంచిగంధము, కర్పూరము వీనిని శరీరమున నలదికొని మన్మథుని తిరస్కరించు రూపంబున సీతతో కూడి పీతాంబరధరుండై శివునకు సఖుండగు యొప్పు రామభద్రుని నుతింతును. 35

శ్లో॥ మజ్జీవంమదనుగ్రహం మదధిపం మద్భావనంతత్సుఖం
మత్రాంతంమమసద్గురుంమమవరం మోహాంధవిచ్ఛేదనం
మత్పుణ్యంమదనేకబాంధవజనం మజ్జీవనంమన్నిధిం
మత్సిద్ధిం మమసర్వకంమమృతం రామంభజేతారకం. 3౬

ఉ. మాకుగురుండనుగ్రహుఁడు మజ్జనకుండువిభుండుజీవముఁ
మాకువిమోహవర్జితును మత్సుకృతంబు సుఖంబుభావముఁ
మాకుసమస్తబాంధవనంబు ధనంబుసుకర్మసిద్ధియుఁ
మాకుసమస్తతారకము మారఘురాము నటంచునెంచెదఁ. 3౬

తా॥ నాకు ప్రాణంబును నాకు ప్రభువును తండ్రియు గురుండును నాహృత్పద్మవాసియు నాపుణ్యరాశియు నాసుఖహేతువును బంధుండును ధనంబును కర్మసిద్ధియునగు రాముని గొలతును. 36

శ్లో॥ నిత్యంనీరదలోచనం నిరుపమం నీవారశూకోపమం
నిర్భేదానుభవంనిరంతరగుణం నీలాంగగోనోజ్జ్వలం
నిష్పాపంనిగమార్చితంగుణపదం నిత్యాత్మకం నిర్మలం
నిష్పుణ్యం నిఖలం నిరంజనపదం రామంభజేతారకం.

శా. నిత్యున్నిద్ధరితుఁ సరోజనయనున్ నీలాంగరాగోజ్జ్వలు
న్నిత్యాత్మున్ విమలు న్నితరంతరగుణు న్నిర్భేదు న్నిష్ప్రపంచ్యునిన్
సత్యు న్మూనత్ముని నిరంజనున్నిరుపము న్సర్వాత్ము యోగీంద్రు సం
స్తుత్యున్నిర్గుణు రాముదారకు భజింతుఁ సత్కృపాకాంక్షినై. 3౬

తా॥ నీరజలోచనంబులతో న్నిత్యుడై సాటిలేని వాడగుచు నిత్యాత్ముడగుచు నిరంతరగుణుండై నిర్భేద్యుఁడై నిష్ప్రపత్వమున వేదాదులచే పూజింపఁదగినవాఁడగు రాముని సేవింతును. 37

శ్లో॥ ధ్యాయేత్వాంహృదయాంబుజే రఘుపతిం విజ్ఞానదీపాంకురం
హంసోహంసపరంపరాదిమహి మాధారంజగన్మోహనం
హస్తాంభోజగదాబ్జచక్రసుతులం పీతాంబరం కౌస్తుభం
శ్రీవత్సంపురుషోత్తమం మణినిభం రామంభజే తారకం 3౮

మ. హృదయాబ్జంబున గొల్చెదఁ రఘుపతి న్మోమాంబరున్నిస్సమా
నుదయాళుం ధృత కౌస్తుభుఁ హరిజగన్మోహనుఁ గదాద్యాయుధుం
త్రిదశేంద్రాంశనిభుఁ మహామహిమునిఁ శ్రీవత్సవక్షస్థలుఁ
విదితాత్మున్ పరహంసరూపుబురుషున్ విజ్ఞానదీపాంకురున్. 3౮

తా॥ ఓరామా! నిన్నే హృదయంబున ధ్యానించుచున్నాను. పరమహంసలకు పరముండవు. జగంబులను పుట్టించుచు రక్షించుచు నశింపుచేయుచు నాధారుండవగుచు క్రీడించుచుందువు. నీవు పురుషోత్తముడవు. నిర్గుణుండవు.

శ్లో. సత్యజ్ఞానమనంతమచ్యుతమజం అవ్యాకృతంతత్పరం
కూటస్థాదిసమస్తసాక్షిమనఘం సాక్ష్యాదిరాత్తత్వదం
వేద్యంవిశ్వమయంస్వలీనభువనం స్వారాజ్య సౌఖ్యప్రదం
పూర్ణంపూర్ణతరం పురాణపురుషం రామంభజే తారకం. 3౯

మ. ఆరఘుంబూర్ణు ననంతు నచ్యుతుని సత్యజ్ఞానమూర్తి విరా
ట్తనువిశ్వాత్ము జగన్మయున్ వరదు కూటస్థాయిసాక్షి స్సనా

తనునవ్యాకృతు జీవనతత్పరు సుత్రామాదిభోగ వ్రతున్
ఘనునిన్ వేద్యుబురాణపూరుషున్ గాకుత్థ్ససేవించెదన్. ౩౮

తా॥ సత్యజ్ఞానంబున ననంతుండగుచు విశ్వాత్మతతో జగన్మ యుండై వరంబులను భక్తుల కొసంగుచు స్వారాజ్యసుఖంబుల వీడి పితృవాక్యపరిపాలకుఁడగుచు పురాణపురుషుండగు రామచంద్రుని నుతింతును. 39

మూ. రామంరాక్షసవంశనాశనకరం రక్తాధరంరాఘవం
రక్షోరింరఘువంశవర్ధనకరం రక్తాధరంరాఘవం
రాధాయాత్మనివాసినం రవినిభుం రమ్యంరమానాయకం
రంధ్రాంతర్గతశేషశాయినమహం రామంభజేతారకం ౪౦

మ. అమరద్వేషికులాటవిధహను రంధ్రాంగన్ తాహీంద్రత
ల్పుమహాత్మున్ బఱిపూర్ణచందముఖురామున్ శ్రీరామానాయకున్
గమలాస్త్రోజ్జ్వలు బల్లవాధరు జగత్కల్యాణుశ్రీరాఘవున్
రమణీయున్ రఘువంశదీప్తుగొలుతున్ రాధాత్మసంస్థాయినిన్ ౪౦

తా॥ రాక్షస వంశనాశ కరత్వమున జగంబున కుపకరించుచు రఘువంశమువృద్ధికి కారకుఁడై రాధాంతర్గతత్వమున విలాసభూతుఁడగుచు శేషశాయియై సీతాపతియగు రాముని సేవించెదను. 40

మూ. తారాకారంనిఖిలనిలయం తత్వమస్యాద్యలక్ష్యం
శబ్దావాచ్యం త్రిగుణరహితం వ్యోమమంగుష్టమాత్రం
నిర్వాణాఖ్యం నగుణమగుణం వ్యోమరంధ్రాంతరా సం
క్షౌషుమ్నాంతః ప్రణవరహితం రామచంద్రంభజేహం. ౪౧

మ. ప్రకటవ్యోమబలాంతరస్థసగుణుం రామాధిపున్ లోకనా
యకుధారాకృతి ముక్తిసంజ్ఞకు సుషుమ్నాంక స్థితోంకార ప
ణన్ కరాహిత్యునశబ్దునిత్యుబుధులెన్నం దత్వమస్యాది ల
క్ష్యుకులాస్థానుభజింతునిగుంణనిసం గుష్ఠప్రమాణున్ హరిన్. ౪౧

తా॥ త్రిగుణరహితుండును, నిఖిలనిలయుండును, తారాకా
రుండును శబ్దముల కవాచ్యుండును, సగుణనిర్గుణస్వరూపుండును ఓం
కారము లేనివాడును సంగుష్టప్రమాణుండునగు రామప్రభువే నాకు
దిక్కు. 41

శ్లో॥ ముక్తిర్మూలం మునివరహృదానంద కందంముకుందం
కూటస్థాఖ్యం సకలవరదం సర్వచైతన్యరూపం
నాదాతీతం ప్రకృతిరహితం రామచంద్రంభజేహం. ౪౨

మ. మునిహృత్తోషకరుం బ్రధానరహితున్సోమ్మ తూధినాధుం
తనుగూటస్థుని సర్వవిశ్వమయుం జేతనున్న మిాకృత్సవం
దనసర్వాత్మముకుందులోకవరదున్నా దాంతతత్వాత్మన
త్వసఘున్ రాముధరాసంతాధిపతినాదాతీతు భావించెదన్. ౪౨

తా॥ ముక్తిమూలమై మునుల హృదయంబులనుండి రక్షిం
చుచు భక్తులకు వరంబుల నిచ్చుచు సర్వచైతన్యరూపుడైన రామ
భద్రుండే నా ప్రభువు. 42

శ్లో॥ నిజానందాకారంనిగమతురగారాధితవదనం
పరబ్రహ్మరమ్యం పరమపదయుగం పాపహరణం
కృపాపారావారంపరమపురుషం పద్మనిలయం
భజేరామంశ్యామం ప్రకృతిరహితం నిర్గుణమహం. ౪౩

మ. పరమామ్నాయతురంగసేవిత లసత్పాదాంబుజద్వంద్వ్యుం బం
కరుహాస్థాను గృపాబ్ధినిర్గుణసమాఘ ధ్వంసరముంబరా
త్పరమంబుం బురుషోత్తరం బరుఁబరబ్రహ్మన్నిజానందు శ్రీ
హరి శ్రీరాముఁ బ్రధానవిర్జితు ఘనశ్యామాంగు భావించెదన్. ౪౩

తా॥ పరబ్రహ్మరమ్యుండును పాపంబుల హరించువాడును
వేదంబులచే స్తుతిచేయబడువాడును దయాసముద్రుండును పద్మనిల
యుండును పరమ పురుషుండును నిర్గుణుండునగు రాముని గొలుతును.

శ్లో॥ శ్రీమద్వైకుంఠనాథంసురముని మకుటజ్యోతిత స్వర్ణపీఠం
నీలాంగంచంద్రవక్త్రంమణిమయ మకుటంబాణ కోదండహస్తం
పద్మాక్షంపాపనాశం ప్రణవమయమహారత్నసింహాసనస్థం
శ్రీసీతావామభాగంశ్రితజనవరదంరామచంద్రంభజేహం. ౪౪

మ. తనవయికుంఠవిభున్మణీమకుటఁగోదండాస్త్రహస్తున్సమా
గతగీర్వాణకిరీటరత్నరుచిరా క్రాంతాంఘ్రియుగ్మున్నత
క్రతునీలాంగుశశాంకవక్త్రులసదోంకారాసనుం జానకీ
యుతుంగంజేక్షణు రాముఁబాపకుహరున్నాద్యున్నారకుంగొల్చెదన్.

తా॥ దేవమునికోటులచే పూజింపబడుచు వైకుంఠముననుండి సీతాదేవి పాదంబు లొత్తుచుండ శేషశయ్యపై పరుండి భక్తుల పాపంబుల నశింపజేయుచు వరంబుల నొసంగుచు రత్నసింహాసనమునగూరుచుండు రామునే సదా వేడెదను. 44

శ్లో॥ సాకేతేమణిమంటపేసురతరు ప్రాంతేవిమానాంతరే
పద్మేచాష్టదళోజ్వలేనుత మహాసౌధే సుధామాన్వితే
సఖ్యంసూర్యజరావణానుజమరుత్పుత్రానుజై స్సేవితం
మధ్యేవాసవనీలకోమలనిభం రామంభజేతారకం. ౪౫

మ. ప్రకటాయోధ్యను కల్పమూలమున హర్మ్యంబందువిభ్రాజపు
ష్పకమధ్యాష్టదళాబ్జమధ్యమున భాస్వద్దేహమందున్సుర
ప్రకరంబుల్ రవిపుత్రముఖ్యులనుజుల్ భావింపఁదన్మధ్యమం
దకలంకుండగునీలరత్నవిభు రామాధీశుఁబ్రార్థించెదన్. ౪౫

తా॥ అయోధ్యలో మణివికారమండపమున నొకమేడలో దేవతలును సుగ్రీవాది వానరులును చుట్టును గొలిచియుండ నామధ్య రత్నకుండలాదుల ధరించియుండు రాముని శరణు వేడెదను. 45

శ్లో॥ హృదయకుహరమధ్యేజ్యోతితన్మంత్రసారం
నిగమమయమగమ్యంవేదశాస్త్రైరచింత్యం

హరిహరి విధివంద్యంతంసమంత్రాంతరస్థం
దశరథసుతమిళే దయివతందేవతానాం. ౪౬

మ. హరిభర్గాబ్జభవాదివంద్యు హృదయాబ్జాభ్యంతరజ్యోతి సు
స్థిరమంత్రప్రకటార్థసారతరు రాజీత్సుశాస్త్రాగమ
స్ఫురదాకారుయచింత్యు వేదమయు సంపూర్ణుస్వచోగమ్యువే
మరురామప్రభుదేవదేవుగొలుతున్మ మంత్రాంతరాంతర్గతున్. ౪౬

తా॥ వేదశాస్త్రంబులకు లొంగక హరిహరబ్రహ్మాదులచే నుతింపబడుచు మునుల హృదయపద్మంబుల దాగియుండి దేవతలకు దేవుడై సత్యరూపుడైన రామచంద్రునే యాశ్రయింతును. 46

శ్లో॥ దేవేంద్రనీలనవమేఘ వినిర్జితాంగం
పూర్ణేందు బింబవదనంశరచాప హస్తం
సీతాసమేతమనిశం శరణంశరణ్యాం
చేతోమదీయమభివాంఛతి రామచంద్రం. ౪౭

మ. హరినీలోత్పల మేఘసంపద మహారాంగుంధరాపుత్రికా
పరుగోదండశరోజ్జ్వలోత్కరపరుం భద్రాసనాసీనుదా
శరధిం బూర్ణశశాంకబింబవద నస్సర్వాత్ము శ్రీరాము శ్రీ
కరధక్త్రాంగణ కల్పకంబుమనమాకాంక్షించిసేవింపుమా. ౪౭

తా॥ ఇంద్రనీలమాణిక్యములవంటి శరీరము, పూర్ణచంద్రుని వంటి మొగంబును కలిగి చేత ధనువునుంచుకొని శరణన్న శత్రువుల గూడ రక్షించుచు నుండు రామచంద్రుని నుతింతును. 47

శ్లో॥ ఓతప్రోతసమస్తవస్తునిచయం ఓంకారబీజాక్షరం
ఓంకారప్రకృతీమడక్షరహితం ఓకారకందాంకురం
ఓంకారస్ఫుర భూర్భువస్సుపరిధిం ఓఘత్రయారాధితం
ఓంకారోజ్జ్వలసింహపీఠనిలయం రామంభజేతారకం. ౪౮

తా. ఓంకారప్రకృతీ షడక్షరహితున్నొకారకందాంకు
రోంకారస్ఫుటభూర్భువస్సుపరిధు న్నోఘత్రయారాధితుం

న్నోంకారజ్జ్వలసింహపీఠనిలయు న్నోంకారబీజాంకురున్
లంకేశాంతకుసర్వగున్ రఘువరున్ లక్ష్మీశుభావించెదన్. ౪౮

తా॥ ఓరామా! నీవు ప్రణవాకారుండవు. షడక్షరహితుండవు. ఓఘత్రయారాధితుండవు. రావణాంతకుఁడవు. సర్వగురుండవు. రఘువరుండవు. నిన్నే భావింతును. 48

శ్లో॥ సాకేతేధవళే సురద్రుమతలే సౌధేవిమానాంతరే
ఆదిక్షాంతసమస్తవర్ణ కమలే దివ్యేమృగేంద్రాసనే
ఓంకారోజ్జ్వలకర్ణికే సురసరిన్మధ్యే సదేవాంతరే
వ్యాసాద్యాదిమునీశ్వరాద్యభినుతం రామంభజే తారకం ౪౯

మ. స్థిరమైనిర్మలమౌ మనస్సరసినా దిక్షాంతవర్ణాబ్జవి
స్ఫురితోంకారవిశుద్ధకర్ణికజడీశుల్ గొల్వసాకేతమ
న్పురిమధ్యంబునఁ గల్పమూలముసభానుస్ఫూర్తి సౌధంబుం
జిరమౌపుష్పజ మధ్యపీఠలసితు శ్రీరాముఁగీర్తించెదన్. ౪౯

తా॥ అయోధ్యలో మందార వృక్షమూలమున నొకమహాసౌధంబున విమానాంతరమున గంగానదిమధ్య వ్యాసాదులచే నుతింపబడు రాముని సేవింతును. 49

మా. కోదండదీక్షాగురుమాదిమూలం
గుణాశ్రయం చందనకుంకుమాంకం
సలక్ష్మణం సర్వజనాంతరస్థం
పరాత్పరంరామమహం నమామి. ౫౦

చ. ధరణీజారుచచర్చచందన లసత్కాశ్మీరజన్మాంకిత
స్ఫురదత్యున్నతవక్షుసర్వగు జగన్మాలానుకూలుంబరా
త్పరుపుసమిత్రియుం గుణాశ్రయుహరిం భక్తార్తిసంహారకుం
గురుకారుణ్య పయోధిరాముఁగొలుతుం గోదండదీక్షాగురున్. ౫౦

తా॥ ధనుర్విద్యాగురుండును, గుణాశ్రయుండును చందనకుం

కుమధారియు సర్వజనాంతర్యామియు లక్షణసహితుండును పరాత్ప
రుండునునగు రామభజనమే చేసెదను. 50

శ్లో॥ మూలాధారసరోరుహేహుతవహస్థానే త్రికోణాంతరే
కంజేకుండలికానుషుప్తిపటలీవాసాంతవర్ణాశ్రయే
బాలార్కప్రతిమావరాభయకరం పాశాంకుశాలంకృతం
భూతత్వాశ్రయమాదిపూరుషమజం రామంభజేతారకం. ౫౧

మ. అరయన్‌గుంద సుషుప్తికాలలితవాసాంతక్షవ్యాస్తభా
సురవాకంజత్రికోణమధ్యమమున న్శుక్రస్థలింబాలభా
స్కరసందీపితుభూలసంశయువిరాజత్పాశ ముఖ్యాస్త్రసు
స్థిరువిద్వేషి హరుం బరాత్పరునజున్శ్రీరామునేనిం చెదన్. ౫౧

తా॥ పద్మ త్రికోణమధ్యమున శుక్రస్థలమందు బాలభాస్కరుని
రీతి విరాజిల్లుచు పాశాంకుశాలంకృతుండై పరాత్పరుండగు రామ
ప్రభునే నమ్మితిని. 51

శ్లో॥ స్వాధిష్ఠానసరోరుహే ప్రవిలసద్బాలాంత వర్ణాశ్రయం
బ్రహ్మగ్రంధిముహోన్నతేకరతలే శ్రీకుండికామాలికాం
పీఠేరత్ననిభం వరాభయకరం వాణీయుతంబిభ్రతం
సాధమనన్యమంగళకరం రామంభజేతారకం. ౫౨

మ. స్థిరమైనట్టిబలాంతవర్ణ దళస్వాధిష్ఠానకగ్రంధికా
కరుసత్కుండికమాలికున్నజనతా కల్యాణము ద్రోజ్జ్వలు
న్వరతామ్రాకృతివైరిసాధ్వసకరున్వాణీయుతుందారకుం
బరుశ్రీరాముగుణాభిరామునుమది సంభావించిసేవించెదన్. ౫౨

తా॥ స్థిరమయిన స్వాధిష్ఠానసరోరుహామున బ్రహ్మగ్రంధిచే
మహోన్నతంబగు కరతలంబున రత్నపీఠమున నుండు పరాత్పరుని
నారాముని భజింతును.
52

శ్లో॥ డాపాంత్యక్షరపంకజేదళదళె మాణిక్యసంపూరితే
విష్ణుగ్రంథిమయేవరాభయకరం ఆశంఖచక్రాన్వితం
మార్తాండద్యుతిమంజునాభమతులం పీతాంబరంగౌస్తుభం
సర్వంసర్వగమిందిరాసహచరం రామంభజేతారకం. ౫౩

మ. ఘనమైనట్టిడఫావర్ణదళ యుక్తంబై హరిగ్రంథితం
బనజెర్వామణిపూరచక్రమున కంజాతోజ్జ్వలు రాముఁగాం
చనచేలు రిపుజైత్రుదారకుబరున్సర్వాత్మజక్రాబ్జహా
స్తునిలక్ష్మీయుతుబద్మనాభుభజియింతు గౌస్తుభోద్భాసితుఁ. ౫౩

తా॥ ఘనమా మణిపూరచక్రంబున కాంతించుచు బంగారు చేలంబు కట్టి శత్రునాశనకరుండగుచు గౌస్తుభంబును ధరియించి మిం చిన రఘురాముని స్మరింతును. 53

శా. హృత్పద్మేనిలయార్కకోటిసదృశం కంఠాంతవర్ణోజ్జ్వలే
ప్రాణాంతప్రణవాంతరే ప్రవిలసదోర్బాణపీఠాంతరే
సూర్యేహంసమయేసదాశివపతం కోదండదీక్షాగురుం
వాసామోక్షరమాసమేతమనిశం రామంభజేతారకం. ౫౪

మ. సరగన్ భవ్యకరాంతవర్ణసహితుం బ్రాణానిలోంకారసు
స్థిరుచాయాధిపహంసరూపునిలయాదిత్యాయతోద్భాసి వి
స్ఫురితోద్బాణవసత్సదాశివసురూపు నోక్షలక్ష్మీయుతుఁ
గురుభక్తింభజియింతుగాతమహా కోదండదీక్షాగురుఁ. ౫౪

తా॥ ధనుర్విద్యాగురుండును ప్రళయార్కకోటిసమానుండును ప్రాణాంతస్థాకారసహితుండును హంసరూపుండును సదాశివరూపుం డును మోహాలక్ష్మీయుతుండునగు రాముని శరణువేడెదను. 54

శా. సాక్షాత్షోడశదివ్యపత్రకమలే జీవాత్మసంస్థాపితే
రుద్రగ్రంథిమయేమనోన్మనిపథే జాలాంధ్రపీఠాంతరే

శుభ్రజ్యోతిమయంశరీరసహితం సంస్థం సుధాశీతలం
శబ్దబ్రహ్మనివాసభూతవదనం రామంభజేతారకం. ౫౪

మ. తనరన్ షోడశపద్మపత్త్రమున రుద్రగ్రంథితంబై మనో
న్మనిమార్గంబునజీవనస్థలిని మాన్యంబై నజాలాంద్రపీ
ఠినిశబ్దాహ్వయబ్రహ్మకూటమున మేఘజ్యోతిరూపంబునం
ఘనతంజెన్నగు రాముదారనుసమగ్రానుగ్రహునుం గొల్చెదన్.

తా॥ షోడశపద్మపత్త్రంబున రుద్రగ్రంథితంబయి జీవాత్మస్థాపితంబయి పరిశుభ్రజ్యోతిమయంబును సుధాశీతలంబును శబ్దబ్రహ్మనివాసభూతంబును నగు రామచంద్రునే సేవింతును. 55

మా. భ్రూమధ్యేనిగమాగమోజ్జ్వలపదే చంద్రేత్రిమార్గాంతరే
నిర్ద్వంద్వేనిఖిలార్థ తత్త్వవిలసత్సూక్ష్మేసుషుమ్నాన్ముఖే
ఆసీనం ప్రళయార్క భాసురవరం జ్యోతిస్స్వరూపాత్మకం
కర్ణానాంచితమోక్షలక్ష్మిసహితం రామంభజేతారకం. ౫౬

మ. శ్రుతిమార్గంబునదైవపదాంతరమునం భ్రూమధ్యమందున్ సము
న్నతభాస్వత్సకలార్థతత్త్వగ సుషుమ్నస్థానసంస్థానుశో
భితకల్యాగుణతేజమోక్షకమలా ప్రేమాన్వితుందారకుం
ద్యుతిమంతుం భయవర్జితున్ హరిపరంజ్యోతిం భజింతున్ మదిన్.

తా॥ వేదశాస్త్రోజ్జ్వలప్రదంబయిన భ్రూమధ్యంబున ప్రళయార్కుని పగిది భాసిల్లుచు జ్యోతిస్స్వరూపంబుననుండు హరి పరంజ్యోతియై వెలుగు రాముని భజింతును. 56

మా. శీర్షాంభోరుహకర్ణికేనిరుపమే శ్రీషోడశాంతేశశి
ప్రఖ్యాతామృతవార్ధివీచిలహరీ నిర్వాణపీఠాంతరే
శబ్దబ్రహ్మపరం చరాచరగురుం తేజఃపరంశాశ్వతం
సత్యాసత్యమగోచరంహృదిసదా సీతాసమేతంభజే. ౫౭

మ. అలశీర్ణాంబుజకర్ణికస్థబరిపూర్ణాబ్జామృతాంభోధివీ
చిలసన్మౌక్తికమహాసనాంతరమునం జెల్వొందుసీతాసము
జ్జ్వలుతేజఃపరునింజరాచరగురున్సత్యామృతున్నాతుం
బలభిన్నీలునగోచరుందలంతు శబ్దబ్రహ్మవాచాధికున్ ౫౬

తా॥ నిరుపమానంబును, శీర్ణాంబుజకర్ణికంబును శశిప్రఖ్యాతం
బగునమృతవీచికల నిర్వాణపీఠాంతరంబున చరాచరస్వరూపంబునను
శాశ్వతుండును నగోచరుండును నగురాముని దలంతును. 57

శ్లో॥ సాకేతేరవికోటిసన్నిభమహా హర్మ్యేసుసింహాసనే
నానారత్నవినిర్మితేమునిజనా కీర్ణేసదానందనే
దేవాధీశ్వరపంకజేనవసితం వామాంకసీతోజ్జ్వలం
దేవేంద్రోపలనీలకోమలనిభం రామంభజేతారకం. ౫౭

మ. తనప్రోలం గమలాప్తకోటి విలసత్సౌధాంతరానందదా
నవనీనోజ్జ్వలరత్నపీఠమున నామ్నాయేశ్వతా భ్యాంతరం
బునజెల్వొందిన శక్రనీలనిభు రామున్జానకీయుక్తుగాం
చనమంజీరకిరీటకుండలవిరాట భూషణుం గొల్చెదన్. ౫౭

తా॥ అయోధ్యలో కోటిసూర్యప్రభావిలసితసౌధంబునసింహా
సనంబున నానారత్ననిర్మితంబై మునిజనాకీర్ణంబైన నంతరంబున వసిం
చుచు జానకీయుక్తుండగు రాముని గొల్చెదను. 58

శ్లో॥ సాకేతేనగరేసమస్తసుఖదే హర్మ్యేందుకోటిద్యుతే
నక్షత్రగ్రహపంక్తిలగ్నశిఖరే చాంతర్యపంకేరుహే
వాల్మీకాత్రిపరాశరానుమునిభి స్సంసేవ్యమానంస్థితం
సీతాలంకృతవామభాగమనిశం రామంభజేతారకం. ౫౯

మ. తనయూరంశరదిందుకోటినిభమై తారాగ్రహాక్రాంతశృం
గనితాంతోన్నతమైన సౌధమున సౌఖ్యంబాతదంతస్థన

ద్వనజంబందుబరాశరాతిప భృగుదూర్వాసాదులుంగొల్వభూ
తనయాసంయుతుఁడై నరామవిభునిం దానుండనై కొల్చెదన్. ౫౮

తా॥ సాకేతనగరంబున శరదిందుకోటినిభంబయి నక్షత్రపంక్తి నంటు శిఖరములుకల గృహంబులో సుఖం బగుశయ్యపై వాల్మీకాది మహామునులచే సేవింపబడుచు సీతాదేవితో నుండు రాముని నుతింతును. 59

శ్లో॥ వందేరామమనాదిపూరుషమజం వందేరమానాయకం
వందేహారకిరీటకుండలధరం వందేంద్రనీలద్యుతిం
వందేచాపకదంబకోజ్జ్వలకరం వందేజగన్మంగళం
వందేపంక్తిరథాత్మజంమమగురుం వందేసదారాఘవం. ౬౦

మ. కమలానాథుననాదిపూరుషు జగత్కల్యాణుగోదండ ది
వ్యమహాస్త్రోజ్జ్వలుహారకుండలకిరీటాలంకృతు న్నిర్జరేం
ద్రమణిశోభితగాత్రు మద్గురునజున్ రాముందశస్యందనో
త్తమపుత్రుంసుచరిత్రమద్హృదయ మధ్యంబందుభావించెదన్. ౬౦

తా॥ ఆదిపురుషుండును రమాపతియును హారకిరీటకుండలధరుండును నజుండును యింద్రనీల ద్యుతికలవాడును హస్తమున ధనువుండినవాడును జగంబులకు శుభంబులనిచ్చువాడును దశరథపుత్రుండును అగు రామునకు నమస్కరించెదను. 60

శ్లో॥ వందేశౌనకగౌతమాద్యభినుతం వందేఘనశ్యామలం
వందేతారకవీతగాధ్యనిలయం వందేజగన్నాయకం
వందేభక్తజనౌఘదేవవిటపం వందేధనుర్వల్లభం
వందేత్వమసీతివాక్యజనకం వందేసదారాఘవం. ౬౧

పరునిందత్వమసీతివాక్యజనకుం భర్తామనోరాకహుం
మురుచిందారకవీతపద్మనిలయం యుత్రామనీలోజ్జ్వలుం

సరసురగౌతమశౌవకాద్యభిమతుం సర్వేశ్వరుంజానకీ
వరుగోదండగురు న్సురారివారు భావంబందు సేవించెదన్. ౬౧

తా॥ శౌనకగౌతమాదిమునులచే కీర్తింపబడువాడును తారక పీఠమధ్య నిలిచియుండు జగన్నాయకుండును భక్తులకు కల్పకంబును ధనుర్విద్యాతిశయుండును నగు రామచంద్రునికి నమస్కారములు. 61

శ్లో॥ వందేసూర్యశశాంకలోచనయుగం వందేజగత్పావనం
వందేప్రసహస్రపద్మనిలయం వందేపురారిప్రియం
వందేరాక్షసవంశనాశనకరం వందేసుధాశీతలం
వందేదేవకపీంద్రకోటివినుతం వందేసదారాఘవం. ౬౨

మ. హరమిత్రున్ రవిచంద్రనేత్రుదితి పుత్రారణ్యదావాగ్నినిర్జ
రశాఖామృగసేవితాంప్రియగు శ్రీరాముంసుధాశీతలుం
ధరణీనాధుసహస్రపత్రకమలస్థానుం జగత్పావనుం
బరమాత్ముం రఘురామచంద్రుమది సంభావించిసేవించెదన్. ౬౨

తా॥ సూర్యచంద్రనేత్రుండును జగత్పావనుండును శివునకు స్నేహితుండును రాక్షసవంశనాశంకరుండును నమృతమువలె చల్లనివాడును దేవవానరకోటిచే వినుతుండునునగు రఘురాముని సేవింతును. 62

శ్లో॥ వందేసాగర గర్వభంగవిశిఖం వందేజగజ్జీవనం
వందేకౌశికయాగరక్షణకరం వందేగురూణాంగురుం
వందేబాణశరాసనోజ్జ్వలకరం వందేజటావల్కలం
వందేలక్ష్మణభూమిజాన్వితకరం వందేసదారాఘవం. ౬3

మ. శరచాపోజ్జ్వలహస్తులక్ష్మణధరా సత్పుత్రికాయుక్తు సా
గరగర్వాపహశౌర్యధుర్యునసఘుం గాధేయయజ్ఞావనుం
న్వరదుం దేశిక దేశికుం ధృతజటావల్కుం జగజ్జీవను
గరుణాంభోనిధి రామచంద్రునియతిం గాంక్షించి సేవించెదన్. ౬3

తా॥ బాణంబుచే సముద్రము గర్వమడంచినవాఁడును జగదాధారుండును విశ్వామిత్రయాగరక్షకుండును గురులకు గురుండును జటావల్కలధారియు సీతాలక్ష్మణసహితుండునగు రామునికి సదా మ్రొక్కుదును. 63

శ్లో॥ వందేపాండురపుండరీకనయనం వందేందుబింబాననం
వందేకంబుగళంకరాబ్జయుగళం వందేలలామోజ్జ్వలం
వందేపీతదుకూలమంబుదనిభం వందేజగన్మోహనం
వందేకారణమానుషోజ్జ్వలతనుం వందేసదారాఘవం ౬౪

మ. సితకంజేక్షణుహస్తిహస్తకరు రాజీవారిబింబాస్యుభా
సితప్రావృడ్ఘనవర్ణుగాంచనలసచ్చేలు న్సుశీలుంబుధా
ర్చితునిం గారణదేహుగంబు గళుధాత్రీవుం జగన్మోహనుం
ధృతమాణిక్యలలాము రామవిభునెంతుం దత్కృపాకాంక్షినై. ౬౪

తా॥ తెల్లతామరలవంటి కన్నులును చంద్రబింబమువంటి మొగంబును శంఖమురీతినుండు కంఠంబును పద్మములపోల్కినుండు చేతులును పీతాంబరధరుండును జగన్మోహనకరుండును కారణాంతరంబుల మనుష్యరూపమును ధరించినవాఁడైన రామునకిదే వందనము. 68

శ్లో॥ వందేనీలసరోజకోమలరుచిం వందేజగద్వందితం
వందేసూర్యకులాబ్ధికౌస్తుభమణిం వందేసురారాధితం
వందేపాతకపంచకప్రహరణం వందేజగత్కారణం
వందేవింశతిపంచతత్త్వరహితం వందేసదారాఘవం ౬౫

మ. వరనీలోత్పలకోమలాంగుద్విజగ ద్వంద్యుజగత్కారణు
న్సరసీజాప్తకులాబ్ధికౌస్తుభమణి న్సర్వాత్మదేవార్చితు
న్వరదుం బంచమహాఘనాశకుగృపా వార్ధింబరుందైత్య సం
హారమడ్వింశతితత్త్వభాసితుని రామాధీశుసేవించెదన్. ౬౫

తా॥ నల్లకలువవంటి కాంతియు జగంబులచే నమస్కరింప దగిన ప్రతిభయు సూర్యకులంబున కలంకారంబును దేవపూజితదేహం బును కలిగి దయాసముద్రుండయిన రామప్రభునకు మ్రొక్కుచున్నాను.

శ్లో॥ వందేసాధకవర్గకల్పక తరుం వందే త్రిమూర్త్యాత్మకం
వందేనాదలయాంతకస్థలగతం వందే త్రివర్గ్యాత్మకం
వందేరాగవిహీనచిత్తసులభం వందేసభానాయకం
వందేపూర్ణదయామృతార్ణవమహం వందేసదారాఘవం. ౬౬

మ. వరదుఁ సాధకవర్గకల్పకతరుఁ భవ్యుం ద్రిమూర్త్యాత్మకుఁ
సరసుఁ నాదలయాంతకస్థలగతున్ శాంతుఁ ద్రివర్గ్యాత్మకున్
గురుసంపూర్ణదయామృతాబ్ధిరహితాంగుఁ సత్సభానాథు సు
స్థితునిఁ రాగవిహీనచిత్తసులభుఁ శ్రీరామునేవించెదఁ. ౬౬

తా॥ సాధులకు కల్పవృక్షంబును, త్రిమూర్త్యాత్మకంబును, సరసంబును శాంతంబును కలిగి రాగహీనులకు సులభముగా గోచ రించుచు సత్యభామానాథుండయిన శ్రీరామునికి నమస్కారము. 66

మూ. వందేసాత్త్వికతత్త్వముద్రితతనుం వందేసుధాదాయకం
వందేచారు చతుర్భుజామణినిభం వందేషడంబస్థితం
వందే బ్రహ్మపిపీలికాదినిలయం వందేవిరాడ్విగ్రహం
వందేపన్నగతల్పశాయినమహం వందేసదారాఘవం. ౬౭

మ. వరునీలాంగుషడంబరస్థితు జతుర్బాహుఁ సుధాదాయకుఁ
సరసున్ సాత్త్వికతత్త్వముద్రితతనుం సర్వున్విరాడ్విగ్రహుఁ
బరమేష్ట్యాదిపిపీలికాంతనిలయుఁ నాగేంద్రపర్యంక ని
ర్జరబృందారక శీలురాఘవ పరబ్రహ్మంబు సేవించెదఁ. ౬౭

తా॥ సాత్త్వికతత్వంబుచే ముద్రింపఁబడిన తనువు కలిగి షడం బరస్థితుండును విరాడ్విగ్రహుండును సర్వజీవులందుండు వాడును నగు రామునికి వందనము. 67

మూ. అయోధ్యాపురమంటపే స్ఫురితసింహపీఠస్థితం
వశిష్ఠమునిగౌతమై భృగుశుకాదిసంసేవితం
దినేశసుతరావణానుజసహోదరాద్యావృతం
భజామిరఘునందనం ప్రణవబీజసారాత్మకం. ౬౮

మ. ప్రకటాయోధ్యసురత్నమంటపమునన్ భద్రాసనాసీనుఁడై
యకలంకుల్ శుకగౌతమభృగువసిష్ఠాదుల్ దినేశాత్మవు
త్రకముఖ్యుల్ దశకంఠసోదరుఁడు భ్రాతల్ గొల్వనోంకారబీ
జకసారాత్మకుఁడైన శ్రీజనకజాజానిం బ్రశంసించెదన్. ౬౮

తా॥ వశిష్టగౌతమాదులచే వినుతింపఁబడుచు నయోధ్యాపురంబున సువర్ణమంటపమున భద్రసింహాసనంబున తమ్ములు గొల్వనుండు రాముని భజింతును. 68

మూ. విలోలమణికుండలం విమలచంద్రబింబాననం
విఖండితదశాననంవితతచాపబాణోజ్జ్వలం
విమోహితజగత్త్రయం వికచపద్మపత్రేక్షణం
విభీషణసురక్షితం విజయరామమీడేహరిం. ౬౯

మ. అనుపమరత్నకుండల దశాననకంఠవిలుంఠనున్ శరా
సనశరధారణున్ వికచ సారసపత్రవిశాలనేత్రున
న్మనినుతుపూర్ణచంద్రముఖు మోహితసద్భువనత్రయున్ జనా
ర్దనునివిభీషణావనుని రాఘవునెంతు హృదంతరంబునన్. ౬౯

తా॥ చలించు మణిభూషణములును వికసించిన పద్మంబులవంటి కన్నులును కలిగి చంద్రబింబము వంటిమొగంబుతో నొప్పి రావణుని నాశన మొనర్చిన ధనువు హస్తమున మెరయ విభీషణుని రక్షించిన రాముని నామది నెంతును. 69

మూ. చలత్కనక కుండలోల్లసిత దివ్యగండస్థలం
చరాచరజగన్మయంచరణ పద్మగంగాశ్రయం

చతుర్విధఫలప్రదం చరమపీఠమధ్యస్థితం
చిదంశమఖిలాస్పదం దశరథాత్మజంచింతయే ౭౦

చ. ఘనతరకుండలోల్లసిత గండయుగున్ నిజపాదపద్మ సం
జనితసురాపగుంజరమసాజ్ఞ కపీఠనివాసితుంబరా
త్మునిసచరాచరాత్మకు జతుర్విధసిత్ఫలదున్ జిదంశురా
మునినఖిలాస్పదుఁ భువన మోహనుదాశరథిన్ భజించెదన్. ౭౦

తా॥ బంగారుకుండలము చలింప తేజరిల్లు గండస్థలంబులు కలిగి చరాచరమయుండై గంగ తాండవమాడు పాదంబులతో ననేక విధంబులగు ఫలంబుల భక్తుల కొసంగుచుండు రామభద్రుడే నాకు దిక్కు. 70

మూ. సనందనమునిప్రియం సకలవర్ణ వేదాత్మకం
సమస్తనిగమాగమాస్ఫురిత తత్త్వసింహాసనం
సహస్రనయనాంబుజా ద్యమరబృందసంసేవితం
సమష్టిపురవల్లభం దశరథాత్మజం చింతయే. ౭౧

చ. సనకసనందనాదిముని సత్తమసత్ప్రియురాఘవున్ సనా
తననిగమాగమస్ఫురిత తత్త్వమృగేంద్రమహాసనస్థ స
న్మునిమఖవాదినిర్జరసమూహ సమర్చితునాగమాత్ము పా
వనచరితున్ సమష్టిపురవల్లభు దాశరథిన్ భజించెదన్. ౭౧

తా॥ సనకసనందనాది మునుల కిష్టుండును సమస్తశాస్త్రంబులచే నుతింపదగిన తత్త్వసింహాసనంబుకలవాడును నింద్రాదిదేవతలచే కొలువబడువాడును నగు దశరథపుత్త్రుని నామది గొలిచెదను. 71

మూ. అనర్ఘ్యమణిపూరకోల్లసిత దివ్యతేజఃపరం
అనాహతసరోరుహం స్ఫురితహంసనాదాన్వితం
అనంతదళపంకజం స్ఫుటమృగాంకబింబామృతం
ప్లుతాంగమఖిలాస్పదం దశరథాత్మజంచింతయే. ౭౨

చ. అనుపమనూత్నతరత్నలస దద్భుతతేజుననాహతాంబర
జ్జనవరహంసనాదయుతుశౌరి ననంతదళాబ్జచంద్ర బిం
ధాబనవసుప్లుతాంగుఁపరమం బఖిలాస్పదునాజియగ్ర నం
దనురఘురామచంద్రు వనతారకనామముమదిన్ భజించెదన్. ౭౨

తా॥ విలువగల రత్నములచే కాంతించు దివ్యదేహుండును
ననాహితసరోరుహుండును హంసనాదాన్వితుండును నఖిలాస్పదుం
డునునగు రామునాశ్రయించెద. 72

శ్లో॥ జాగ్రత్స్వప్నసుషుప్తికాలవిలసత్తత్త్వాత్మచిన్మాత్రకం
చైతన్యాత్మక మాదిపాపరహితం భూమ్యాదితన్మాత్రకం
శాంభవ్యాదిసమస్తయోగకుశలం సాంఖ్యాదితత్త్వాత్పరం
శబ్దావాచ్యమహంనమామిసతతం వ్యుత్పత్తినాశాత్పరం. 23

శా. గరిమన్ శాంభవిముఖ్యయోగయుతు జాగ్రత్స్వప్నసుప్తంబులం
దురుతత్త్వాత్ముఁజితాత్ముఁబాపహరు నాదున్ పంచభూతాత్మకున్
బరునుత్పత్తివినాశవర్జితుని శంభుత్సేవనాత్ముంబరా
త్పరుసాంఖ్యాదిసమస్తతత్త్వపరునిన్ ధ్యానింతుశ్రీరామునిన్. 23

తా॥ చైతన్యస్వరూపుండును జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలందు
తత్వస్వరూపుండును పాపహరుండును పంచభూతాత్మకరూపుండును
నుత్పత్తినాశంబులులేనివాడును సాంఖ్యాదియోగబలుండును నగురాము
నాశ్రయింతును. 73

శ్లో॥ ధ్యాయేత్వాంనవవిద్రుమస్ఫుటతనుం బర్హాలసన్మేచకం
నానాసారంజితమౌక్తికం పరిలసత్పీతాంబరంకౌస్తుభం
వేణ్వాకంబురథాంగపాశసరిఘా ప్రాప్తేక్షుచాపాశుగం
శ్రీరామం నవమన్మథాధిపమహం షట్కోణచక్రస్థితం. 24

మ. ప్రణుతింతుఁ నవవిద్రుమస్ఫుటతనున్ బర్హోల్లసన్మేచకున్
గణిపాశేక్షుధనుర్రథాబ్జ శరవేణుప్రాసముఖ్యాస్త్రని

ర్గుణుమటోర్కీణసరోజనానుబరిపూర్ణున్ నాసికామౌక్తికున్
మణిభూషున్ నవమన్మథాధిపతి రామస్వామి పీతాంబరున్. ౭౪

తా॥ కొత్తపగడమువంటి తనువును బాహువులచే విరాజిల్లు దేహుండును ముక్కున మాణిక్యముకలవాడును పీతాంబరధరుండును నిర్గుణుండును మణిభూషణుండునునగు రామప్రభుని నుతింతును. 74

శ్లో॥ సాకేతేనగరేసమస్తమహిమాధారేజగన్మోహనం
రత్నస్తంభసహస్రమంటప మహాసింహాసనేసాంబుజే
విశ్వామిత్ర వసిష్ఠ గౌతమ శుక వ్యాసాదిభిర్మౌనిభిః
ర్ధ్యేయంలక్ష్మణలోకపాలసహితం సీతాసమేతంభజే. ౭౫

మ. తతసాకేపురీవరంబునను రత్నస్తంభ సాహస్రభా
సితసౌధంబున భద్రపీఠమున రాజీవాసనాసీను సు
పత్రగాధేయ వసిష్ఠ గౌతమ శుకవ్యాసాదిభావ్యున్ సతీ
యుతుదిక్పాలక లక్ష్మణాన్వితు సముద్యోగున్ జగన్మోహనుఁ
వితతోద్యన్మహిమున్ రమూద్వహుని సేవింతు గృపాంక్షినై. ౭౫

తా॥ సాకేతనగరంబున వేయిరత్నస్తంభంబులతో నొప్పు మేడపై భద్రపీఠమున రాజీవాసనంబున గౌతమాదులు పూజింప దిగ్పాలకులతోను లక్ష్మణుతోను భార్యతోనునున్న రాముని సేవింతును.

శ్లో॥ ఏకాంతేకమలేజలేవికసితే చంద్రీకృతస్థాపితే
స్థానేతారకమంటపేతనుబిల వ్యాప్తేసుధామంటపే
అబ్జార్కానలమండలోపరిమహా శ్రీపీఠశాంతేసదా
నాదాంతేజనకాత్మజా న్వితమహం రామంభజేతారకం. ౭౬

ఉ. తారకమంటపంబున సుధాగృహమందు రహస్యలీల నిం
పారఁగృశానుభాస్కరనిశాధిప మండలి పైని సత్కళా
పూర్ణశశాంకనిర్గళిత భూరిసుధాప్లుతనాద పీఠసీ
తారమణీసమేతుఁడగు దాశరథిన్ రఘువీరునెన్నెదన్. ౭౬

తా॥ రహస్యప్రదేశంబున సుధాగృహంబునందు తారకమండపమున సూర్యచంద్రాగ్నిమండలములపై సీతాసమేతంబుగనుండు రామభద్రుని నిరంతర మేను స్మరింతును. 76

మూ. నాకేతేమణిమంటపేసురతరు ప్రాంతేష్టవర్ణోల్లస
త్పత్రే తారకకర్ణికే ప్రవిలసత్కల్పసూనాంచితే
పద్మేవేదచతుష్కమండలసితే నాదాంతరయ్యాతలే
తంసేవే ధ్రువమండలేందునిగళే పియ్యూషధారాప్లుతం. ౭౭

మ. తనప్రోలన్ మణికుట్టిమస్థలలసత్సంతానభూజాంతికం
బునసప్తాక్షరపత్రవేదలలితాంభోజంబునం దారకం
బనుతత్కర్ణిక కల్పబుప్పయుతునాదాంతోరుపర్యంకుమే
ధనుగొల్తుఁ ధ్రువమండలోద్భవసుధా ధారాప్లుతున్ తారకున్. ౭౭

తా॥ తనపట్టణంబున కల్పవృక్షంబు మొదట మణిమండపమున సప్తాక్షరపద్మపత్రంబులచే లలితంబగు స్థానంబున నాదాంతమగు శయ్యపై ధృవమండలమందు పుట్టిన సుధాధారచే ప్లుతంబగు చోటనుండు రాముని సదా నేను గొలిచెదను. 77

మూ. ధ్యాయేశాంరవిమండలేందుదవళే పద్మేనిషణ్ణంహరిం
స్వర్ణాభంకరశంఖచక్రలలితం పీతాంబరం గౌస్తుభం
స్వర్ణశ్మశ్రునఖాలకంలలనయాయుక్తంకిరీటాంగదం
హారాలంకృతవక్షసంపదయుగం శ్రీపాదుకాలంకృతం. ౭౮

మ. రవిబింబాంతర చంద్రపాండురలసద్రాజీవసంస్థానుమా
ధవుసావర్ణవిభాలకాంఘ్రినఖరుఁ దాంతుఁ మణిభూషణుఁ
గవివంద్యున్ధరచక్రగౌస్తుభధరుఁ గాశేయవాసోజ్జ్వలున్
భవబంధాపహురాముగొల్తుమణి శుంభత్పాదుకాలంకృతుఁ. ౭౮

తా॥ రవిబింబాంతరమున చంద్రునివలె తెల్లనగు పద్మంబున నున్నవాడును కరములందు చక్రశంఖాదులను ధరించి మణిభూషల

నుంచుకొని పీతాంబరంబుల ధరించి కవులచే మ్రొక్కబడుచుండు వాడునగు రాముని నేను వేడుదును. 78

మూ॥ వసంతాక్షరాఖ్యే చతుఃపత్రపద్మే
త్రికోణాంతకంఠేధరాతత్వయుక్తే
వరాభీతిపాశాంకుశంవిద్రుమాభం
గజాస్యేనిషణ్ణంభజేరామచంద్రం. ౭౯

మ. అరయఙ్ భవ్యసహాంతవర్ణయుత పత్రాబ్జత్రికోణోపను
స్థిరభూతత్వతసమేతుఁడై రిపుభయోత్సేకప్రపాశాంకుశ
స్ఫురితుండై వరవిద్రుమప్రతిభుఁడై భూతేశపుత్రాకృతిన్
పరగంజెన్నగు రామచంద్రవిభు సద్భక్తిం బ్రశంసించెదన్. ౭౯

తా॥ వసంతాక్షరమను చతుఃపద్మమధ్యంబున త్రికోణాంతకంఠంబునందు ధరాదేవితో కూడి వరవిద్రుమప్రతిమదేహుండయినరాముని సేవింతును. 79

మూ॥ ద్విపత్రాబ్జమధ్యేమనోతత్వగమ్యే
జగత్కారణంజ్యోతిరానందరూపం
లసద్భావవిష్టంమనోభావదీపం
పరాత్మస్వరూపం భజేరామచంద్రం ౮౦

మ. తతహృత్పద్మమునన్ ద్విపత్రకమలస్థానంబునందున్ మనో
గవిదీపంబుఁబరాత్మరరూపము జగత్కల్యాణబీజంబునయి
యతులజ్యోతియునై పరాత్పరమునయిసానిందమై కేశవ
ప్రతిభంజెందిన రామచంద్రవిభు సంభావించిసేవించెదన్. ౮౦

తా॥ హృదయపద్మంబున కగమ్యమానమగు ద్విపత్రకమల స్థానంబున జగత్కారణుండయి యానందరూపుండయి పరాత్పరుండయి మనోభావదీపంబుచే విష్ణుప్రతిభతో వెలుంగు రామచంద్రుని నుతించెదను. 80

మూ. సదానందదేవే సహస్రారపద్మే
గళచ్చంద్ర పియ్యూష ధారామృతాందే
స్థితంరామమూర్తిన్నిషే వేనిషేవే
నందయివంవసేవే నసేవేనసేవేనసేవే. ౮౧

మ. తపసాహస్రదళాప్తనిర్గళమధాధాభి షేకంబునన్
సతతానందమున్ జెలంగినరఘుస్వామిం బరంధామునా
శ్రితచింతామణి రామచంద్రుమది నేసేవింతు నిష్టాప్తికై
నితరాదిత్యుల నెంతకాలమునకున్ నేనెంచజిత్తమ్మునన్. ౮౧

తా॥ సహస్రదళాప్తంబయినిర్గళమదాధారాభిషేకంబున నిత్యానందంబునొందుచుండు రఘురాముని పరంధాముని నాశ్రితచింతామణినినే కొలుతును. ఇతరదైవములను నేతలపను. ఇది నిశ్చయము.

మూ. సుధాబ్ధాసితద్వీపమధ్యేవిమానే
మపర్వాణివృక్షోజ్జ్వలే శేషకల్పే
నిషణ్ణంరమాంకంనిషేవేనిషేవె
న్యదయివంనసేవేనవేనసేవే. ౮౨

మ. తతదుగ్ధాబ్ధిని తాతనీపమున మందారోప కంఠోర్వినం
స్థితసత్పుష్పక మధ్యసోమవిలస చ్ఛేషాహితల్పంబునన్
సతతంబుఙ్కమలాయతుండగురఘుస్వామిన్ పరంధామునా
శ్రితమందారము రాముఁదప్పనొరులఙ్ జింతింపభావంబునం. ౮౨

తా॥ క్షీరసముద్రమున తెల్లని ద్వీపమధ్యమందు మందారవృక్షము మొదట పుష్పకమధ్య ప్రకాశించు శేషశయ్యపై లక్ష్మి తోడ పైనుండ పరుండియుండు రాముని సేవింతును. ఇతరదైవముల పూజింపను.

82

మూ. చిరంశంసమానంద మానందకందం
సుషుమ్నాఖ్యరంధ్రాంత రాగంచహంసం

నచక్రంసఖంఖం సపీతాంజగాంకం
పరంచాన్యదైవంసజానేనజానే. ౮౩

మ. సరసానంబుసుషుమ్న మధ్యగత హంసస్తున్ జిదంశుంకర
స్ఫురిదబ్జారిద దాదిసాధను జగత్పూర్ణాత్ము బీతాంబరున్
వరయోగీశ్వరభావభావితు జిదానందున్ ముకుందున్ బరా
త్పరు శ్రీరాముభజింతునన్యులను సంభావింపభావంబునన్. ౮౩

తా॥ చిరకాలమునుండి ప్రశస్తినొంది జనంబుల కానంద మి
చ్చుచు తానానందించుచు సుషుమ్నమధ్యగతహంసస్థుడై శంఖచక్రా
దుల తోనుండు రామదేవునే భజింతును. అన్యదైవమును నే
చూడను. 83

శ్లో॥ సుపర్ణాణవృక్షోజ్జ్వలస్వర్ణపీఠే
వనౌకాదిభిర్మానిభిస్సేవ్యమానం
స్థితంపుష్ప వృష్ట్యావృతం రామమూర్తిం
సదాభూమిజాయుక్త మీళేవృదంతే. ౮౪

మ. చందనవృక్షమూలవిలసత్తపనీయమృగేంద్రపీఠినా
నందమునిూఱఁజెన్నలరి నవ్యసుమోత్కర వర్షితాంగుడౌ
సుందరవామభాగపరిశోభితజానకియై మునీంద్రస
ద్బృందసవానరుల్ గొలువ బెంపువహించినరాముగొల్చెదన్. ౮౪

తా॥ కల్పవృక్షమూలమున స్వర్ణపీఠమునందు మునులచే సే
వ్యమానుండగుచు పుష్పవర్షంబు గురియుచుండ సీతతోగూడియుండు
రాముని నాహృదయంబున సేవింతును. 84

మూ. కరేదివ్యచక్రం పరేచారుశంఖశ
గళేతారహారం లలాటేలలామం
భుజంగేనిషణ్ణం పరానందరూపం
సదాభూమిజాయుక్తమీళేహృదందే. ౮౫

చ. కరముల శంఖచక్రములు కంధరమందున దారహారమున్
బరగలలాటభాగమున భవ్యలలామము తేజరిల్లువి
స్ఫురితచిదాత్మరూపకుని భూరిభుజంగ మతల్పకస్థితుఁ
ధరణితనూభవాసభికు దాశరథిఁ శరణంబు వేడెదన్. ౮౫

తా॥ ఒకహస్తంబున చక్రంబును రెండవహస్తంబున శంఖంబును కంఠమున ముత్యాలహారంబును లలాటమున రావిరేకయు కలిగి శేషశాయియై పరాత్పరరూపంబున సీతతోనుండు రాముని తలంతును. 85

స్రూ. చతుర్వేద కూటోల్లసత్కారణాఖ్యన్
స్ఫురద్దివ్యవైమానికే భోగితల్పే
పరంధామమూర్తిం నిషణ్ణంనిషేవే
న్యదైవంనసేవేనసేవేనసేవే. ౮౬

చ. సతతము వేదకూటవిల సద్ఘనకారణనామధేయుడై
యతులితదివ్యపుష్పకము నందహితల్ప శయానుడై జగ
ద్ధితపరధామమూర్తియగునూహించిన రాము నెంతుగా
కితరములయినదయివముల నేనుభజింపణజింప నెమ్మదిన్. ౮౬

తా॥ నాలుగువేదంబుల ప్రకాశతకు కారణుండై దివ్యపుష్పకమున శేషశయ్యపై పరుండి జగంబులకు హితకరంబుగ నుండెడి రామమూర్తిని సదాసేవింతును. ఇతరులనే నెప్పుడును తలంపను. 86

శ్లో॥ లసద్దివ్య శేషాచలే యోగపీఠే
సదానంద మయిమానికేమాసహాయం
మునీనాం హృదానంద మోంకారగమ్యం
సదాభూమిజాయుక్తమీశైహృదంతే. ౮౭

మ. వర శేషాద్రిల సద్విమానమునిభా స్వద్యోగపీఠంబునం
దురమాయుక్తము గావసించిమునిసంతోషాకృతిన్ గల్గిని

స్ఫురదోంకారమునన్ భజింపదగురామున్ మేఘసుశ్యామునుం
దరకాముంౙ రవిధామనామయుపరంధామమున్ భజింతున్మదిన్. ౮౭

తా॥ దివ్యమగు శేషాచలంబున యోగపీఠంబున దానందలి మానమున మునులకు సంతసముగల్గ నోంకారగమ్యుండగుచు సీతతో నుండు రాముని హృదయంబున తలంతును. 87

మూ. మనస్సింతం మనోంతస్థ మాద్యంతరూపం
మహాచింతవర్జంచమధ్య సమీాళం
మనోమధ్యహంకారచిత్తాదిసాక్షిం
పరస్వప్రకాశంభజేరామచంద్రం. ౮౮

మ. అతిచింతారహితుంౙ బరేషుబరునాద్యంతున్మనాంతస్థితున్
శతపత్రేక్షణు నంతరింద్రియులసత్సాక్షిం మనోవాసిన
చ్యుతసర్వాత్మునచింత్యునవ్యయంజరం జ్యోతింౙ హరిన్ ప్రకా
శతుమంద స్థితు రామచంద్రుమదినేసేవింతునశ్రాంతముంౙ. ౮౮

తా॥ చింతారహితుండును పరాత్పరుండును హృదంతరాళుండును ఆద్యంతరూపుండును సర్వాత్ముండును నవ్యయుండును నగు రామభూవిభుని నే సేవింతును. 88

శ్లో॥ పరానందవస్తు స్వరూపాదిసాక్షిం
పరబ్రహ్మగమ్యం పరంజ్యోతి మూర్తిం
పరాశక్తిమిత్రాప్రియురాధితాంఘ్రిం
పరంధామరూపంభజేరామచంద్రం. ౮౯

మ. పరమానందసమస్తసాక్షియు పరబ్రహ్మంబగమ్యంబు
భాసురవేదాంతునకుంౙ సనాతనుబరంజ్యోతింౙ బరాశక్తిమి
త్రరిపువ్రాతసమార్చితాంఘ్రికమలున్ రామున్ బరంధాము నుం
దరకామున్ గుణధాముراఘవునసీతాకాంతునెంతున్మదింౙ. ౮౯

తా॥ పరబ్రహ్మాగమ్యుండును పరమానందరూపుండును సనాతనుండును పరంజ్యోతియుశత్రుమిత్రులు సేవింపదగిన పదపద్మంబులు కలవాడును పరంధాముండును నగు రఘురాము నాశ్రయింతును. 89

శ్లో॥ పరంపవిత్రంపరవాసుదేవం
పరాత్పరంతంపరమేశ్వరాఖ్యం
గుణత్రయారాధిత మూలకంద
మాదిత్యవర్ణంతమసఃపరస్తాత్. ౯౦

చ. హరి పరవాసుదేవుఁ ద్రిగుణార్చితభాస్కర వర్ణురాఘవుఁ
బరమపవిత్రుసద్భువన పాలనశీలుఁబరాత్పరుఁ బరే
శ్వరుఁబరు మూలకారణు బ్రశస్తుశ్రుతిస్మృతికీర్తితాంఘ్రిపం
కరుహతమఃపరస్తు జనకప్రభుజాన్వితురాముఁగొల్చెదన్. ౯౦

తా॥ వాసుదేవుండును పరాత్పరుండును పరమేశ్వరుండును గుణత్రయంబుచే నారాధింపబడువాడును నాదిత్యవర్ణుండును నగు రామచంద్రుని సదాభజింతును. 90

శ్లో॥ క్షీరాబ్ధౌశశిశంకమౌక్తికలసద్ద్వీపేసుధర్మాంతరే
బిందౌసార్ధకళాన్వితేపరిలసన్నాగాంతరేసంస్థితం
కోటీరాంగదహారకుండలమణిగ్రైవేయహారోజ్జ్వలం
శ్రీవత్సాంచితయింద్రనీలసదృశం రామంభజేతారకం. ౯౧

శా. క్షీరాబ్ధిన్ శశిశంఖమౌక్తికలసచ్ఛ్వేతాంతరీపస్థశృం
గారాదాన్నత్యసుధర్మమధ్యమున వేడ్కఁబిందువన్వ్యాధిఁదే
జోరాజత్కళగల్గినాదమునఁదా శోభిల్లి శ్రీవత్సమం
జీరాంచత్పరికల్పయుక్తుఁడగునా శ్రీరామునిభావించెదన్. ౯౧

తా॥ పాలసముద్రంబున చంద్రుడు మొదలగువానిచే ప్రకాశించు శిఖరంబులు కలద్వీపంబున సింహాసనంబున కళాన్వితంబగు బిం

దువన వీధిని శేషశాయిపై పరుండి శ్రీవత్సాంకితుఁడౌచు నుండు రామునిసేవింతును. 91

శ్లో॥ అర్ధంరక్తపదార్ధంనీలరుచిరం అర్ధేందుచూడార్చితం
అర్ధంరత్నకిరీటకుండలధరం తాటంకమర్ధంధను
శ్శంఖంచక్రగదాబ్జసంయుతికరం శ్రేయోమయంవైష్ణవం
పాశంచాంకుశబాణవిధృతకరం రామంభజేతారకం. ౯౨

చ. ఇరుదెసఁద్రామనీలరుచి నింపగుకర్ణకకుండలంబునన్
బరఁగిగదాదిచక్రధర పాశశరాంకుశచాపపాణియై
సురుచిరవైష్ణవాకృతిని శోభిలిశంకరసేవ్యమానమై
నిరుపమమైనతారకము నిర్మలభక్తిభజింతునెంతయున్. ౯౨

తా॥ రెండువైపులందును నల్లనికాంతికల కర్ణకుండలంబులను శంఖచక్రగదాదులను చేతులందుంచుకొని వైష్ణవాకృతితో విరాజిల్లుచు శంకరునిచే సేవ్యమానుడగు రఘురాముని దలంతును. 92

మా. సహస్రపత్రాంబుజకర్ణికాంత
జ్యోతిః ప్రకాశం పరమాదిమూలం
తేజోమయంజన్మజరావిహీనం
శ్రీరాఘవంనిత్యమహంనమామి. 93

మ. అమలాత్మల్ మదిఁగాంచనెంచినసహస్రాబ్జంబునన్ గర్ణిక
స్థిమితజ్యోతివిభాసితుండునిజ వార్ధిక్యాదిహీనుండుకాం
తిమరయుందున్ బరమాదిమూలము శ్రితార్తిఘ్నుండు శ్రీజానకీ
రమణీయాననపద్మపద్మసఖుఁడవు రాముండునన్ బ్రోవుతన్. ౯3

తా॥ వేయిరేకులుకల పద్మంబునందలి కర్ణికయందు భాసిల్లు తేజంబుకలిగి వార్ధక్యాది హీనుండై యాశ్రితుల పీడలను సంహరించువాడైన శ్రీరామునిభక్తితో గొలిచెదను.

శ్లో॥ సకలభువనరత్నం సచ్చిదానందరత్నం
సకలహృదయరత్నం సూర్యబింబాంతరత్నం

విమలసుకృతరత్నం వేదవేదాంతరత్నం
పురహరజపరత్నం పాతుమాంరామరత్నం
ఇక్ష్వాకువంశార్ణవజాతరత్నం
సీతాంగనాయవ్వనభాగ్యరత్నం
వైకుంఠరత్నంమమభాగ్యరత్నం
శ్రీరామరత్నం శిరసానమామి. ౯౪

మ. భువనపవిత్రరత్నమును భూసుతయావనభాగ్యరత్నమున్
రవిఘనబింబమధ్యగత రత్నము సర్వహృదిస్థ రత్నమున్
భవనుతరత్నముం నిగమభాసితరత్నమమేయరత్నముం
బ్రవిమలపుణ్యరత్నమినవంశజరత్నమునన్ను బ్రోవుతన్. ౯౪

తా॥ లోకంబులకు రత్నంబును సీతాదేవి మొగంబునకు చంద్రునివాడును సకలహృదయరత్నంబును సూర్యబింబముమధ్యకురత్నంబును పుణ్యరత్నంబును వేదముచే భాసిల్లురత్నంబును నీశ్వరుని తపోభాగ్యరత్నంబును యిక్ష్వాకువంశరత్నంబును సీతయావనభాగ్యమునకు రత్నంబును వైకుంఠలోకంబునకు రత్నంబును నాకుభాగ్యరత్నంబును నగు శ్రీరామరత్నంబును స్మరింతును. 94

శ్లో॥ నిగమశిశిరరత్నం నిర్మలానందరత్నం
నిరుపమగుణరత్నం నాదనాదాంతరత్నం
దశరథకులరత్నం ద్వాదశాంతస్థరత్నం
పశుపతిజపరత్నం పాతుమాంరామరత్నం
శతముఖనుతరత్నం షోడశాంతస్థరత్నం
మునిజనవరరత్నం ముఖ్యవైకుంఠరత్నం
నిరుపమగుణరత్నం నీరజాంతస్థరత్నం
పరమపదవిరత్నం పాతుమాంరామరత్నం. ౯౫

మ. విమలానందమునిస్సమానగుణమున్ వేదాంతవాసంబు స
త్కమలాంతస్థముమోక్షదంబు మునివర్గస్థానుజప్యంబు న
త్యమునాదాంతముషోడశాంతగతముఁ ద్వాదశాంతస్థ ర
త్నముజిష్ణుస్తుతరామరత్నమునితాంత ప్రేమనఁ బ్రోవుతఁ. ౯౫

తా॥ నిర్మలమగు నానందరత్నంబును నిరుపమగుణరత్నంబును వేదాంతవేద్యరత్నంబును మోక్షదంబును సత్యస్వరూపంబును పరమపదరత్నంబును యింద్రాదులచే కొనియాడబడు రత్నంబును నగు రామరత్నంబు నన్ను రక్షించుగాక. 95

శ్లో॥ సకలసుతరత్నం సత్యవాక్యార్థరత్నం
శమదమగుణరత్నం శాశ్వతానందరత్నం
ప్రణయనిలయరత్నం ప్రస్ఫుటజ్యోతిరత్నం
పరమపదవిరత్నం పాతుమాంరామరత్నం. ౯౬

మ. సుకృతస్థానము సత్యముఁ బరముజ్యోతిస్వరూపంబు తా
రకనామంబపవర్గదంబు పరమబ్రహ్మంబునోంకారనా
మకసుస్థానముసద్గుణాకరము శుంభచ్ఛాశ్వతానందమ
త్యకలంకంబగు రామరత్నము నితాంతప్రేమనఁ బ్రోవుతన్. ౯౬

తా॥ పుణ్యంబునకును సత్యంబునకును తేజంబునకును స్థానమైనదె జ్యోతి స్వరూపంబై యపవర్గప్రదంబై యోంకారంబునకు చోటై సద్గుణంబుల కాకరంబై శాశ్వతానందంబు నిచ్చు రామ రత్నంబు నన్ను రక్షించుగాక. 96

శ్లో॥ నిఖిలనిలయమమంత్రం సత్యతత్వాఖ్యమంత్రం
భవకులహారమంత్రం భూమిజాప్రాణమంత్రం
పవనజనితమంత్రం పార్వతీమోక్షమంత్రం
పశుపతినిజమంత్రం పాతుమాంరామమంత్రం

చ. సకలనివాసమున్ దురిత సంఘవినాశము పార్వతీసతీ
ప్రకటితమోక్షదాయకము పావవిభావితమున్ విదేహభూ
పకతనయానుమంత్రముఁ గపర్దిభాస్పదమున్ మునీంద్రతా
రకమగురామమంత్రము నిరంతరమున్ మముఁ బ్రోచుగావుతన్. ౯౭

తా॥ నిఖిలనిలయమంత్రంబును సత్యతత్వంబులను వానికి మంత్రంబును సరసారహారమంత్రంబును సీతకు ప్రాణమంత్రంబును హనుమంతునకు కొనియాడు మంత్రంబును పార్వతికి మోక్షమంత్రంబును నీశ్వరుని పవిత్రమొనర్చిన మంత్రంబును నగు రామమంత్రమే నన్ను రక్షించుగాక. 97

శ్లో॥ ప్రణవనిలయమంత్రం ప్రాణనిర్యాణమంత్రం
ప్రకృతిపురుషమంత్రం బ్రహ్మరుద్రేంద్రమంత్రం
ప్రకటదురితరాగద్వేషనిర్నాశమంత్రం
బ్రహ్మరుద్రేంద్రమంత్రం రామరామేతిమంత్రం
దశరథసుతమంత్రం దైత్యసంహారమంత్రం
మునిగణనుతమంత్రం ముక్తిమార్గైకమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రం. ౯౮

మ. ప్రకటోంకారనివాసమున్ ద్రుహిణజంభద్వేషిజప్యంబు తా
రకమున్ మౌనినుతంబు వాజికులమంత్రం బాసురధ్వంసమున్
సకలారాధ్యావనమున్ జగత్ప్రకటమున్ సన్ముక్తిమార్గంబు మా
మకషడ్వర్గహరంబు రామవిలసన్మంత్రంబునన్ బ్రోవుతన్. 98

తా॥ ఓంకారమును ప్రకటించునదియును యింద్రునిచే పూజింపబడునదియు జగంబును పవిత్రంబు చేయునదియు మునులచే కొనియాడబడునదియు రాక్షసనాశనకరమైనదియు మోక్షమార్గప్రదంబును నగురామమంత్రమే నన్ను కాపాడుగాత:— 98

శ్లో॥ సంసారసాగరభయాపహవిశ్వమంత్రం
సాక్షాన్ముముక్షుజనసేవితసిద్ధమంత్రం

సారంగహస్తముఖహస్తవానమంత్రం
కైవల్యమంత్రమనిశం భజరామమంత్రం
జయతుజయతుమంత్రం జన్మసాఫల్యమంత్రం
జననమరణభేదక్లేశవిచ్ఛేదమంత్రం
సకలనిగమమంత్రం సర్వశాస్త్రైకమంత్రం
రఘుపతినిజమంత్రం రామరామేతిమంత్రం ౯౮

మ. తతసంసారసముద్భవప్రబలసంతాపాపహారంబు సం
తతసారంగధరాస్యహస్తవిలసద్ధామంబు వేదాంత స
న్నుతమున్ జన్మజరాంకదుఃఖహరమున్ మోక్షప్రదంబున్ సమా
శ్రితశాఫల్యమురామమంత్రముమదిన్ జింతింతునశ్రాంతమున్. ౯౮

తా॥ సంసారంబునందలి భయంబును పోగొట్టునదియును వేదాంతసన్నుతంబును పుట్టుకముసలితనంబుల వలని పాపంబులను హరించునదియు మోక్షంబిచ్చునదియు నాశ్రయులకు శరణ్యమైనదియు నగు రామమంత్రమునే సదానాహృదయంబున తలంతును. 99

శ్లో॥ అజ్ఞానసంభవభవాంబుధిబాడబాగ్నిం
అవ్యక్తతత్త్వనికరప్రణవాధిరూఢం
సీతాసమేతమనుజేశహృదంతరాళే
ప్రాణప్రయాణసమయేమమసన్నిధత్తే. ౧౦౦

మ. ప్రకటాజ్ఞానభవాంబురాశిబడబప్రాయంబభివ్యక్తమ
త్యకలంకంబుసలక్షణంబవనిజాతాయుక్తమవ్యక్తమున్
సకలవ్యాపకమున్ మహాప్రణవసుస్థానంబురామాఖ్యతా
రకమున్ మానుక దృష్టిగోచరమగుఁ బ్రాణప్రయాణంబునన్. ౧౦౦

తా॥ అజ్ఞానంబువలన పుట్టినసంసారసముద్రంబునకు బడబాగ్నియు నభివ్యక్తంబును కళంకరహితంబును సలక్షణంబును సీతాదేవితోకూడినదియు నస్ఫుటమైనదియు సకలవ్యాపకంబును మహా

ప్రణవస్థానంబును రామతారకమని ప్రసిద్ధినొందినదియు దృష్టిగోచరం
బును నగు రామమంత్రంబును స్మరింతును. 100

మ. శివసాయుజ్యంబగు నాదిశంకరులుమున్ శ్రీరామకర్ణామృతం
బవనిన్ సంస్కృతమేర్పరించెనది మోక్షపేక్షచేకూరువం
శివరాడ్బిందుప్రసిద్ధసిద్ధకవిచే శ్రద్ధం దెనుంగించిరా
ఘవపూదండగనిచ్చినాడగొనుమా కలంబుగాసత్కృపన్.

మాలినీ. హరిపదయుగధారీయార్యచిత్తానుసారీ
పరమపదవిహారీభక్తలోకోపకారీ
శరధిసరధిమిత్రాశత్రుసంఘా
సరసిజదళనేత్రాసన్మునిస్తోత్రపాత్రా.

గద్యరూపమగు మత్తేభవృత్తము.

ఇది శ్రీరామపదారవిందమకరందేచ్ఛాతునన్మత్తష । ట్పద
విజ్ఞానసదాబ్జరేణుపటప్రాపోత్తమాంగోల్లస । న్మదితాం
తఃకరణుండుసిద్ధకవిమాన్యుండైనరామావనీ । శదయాంభోజ
నఁజెప్పెరెండవదగునాశ్వాసంబభీష్టాప్తికిన్.

ద్వితీయాశ్వాసము-సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీరామకర్ణామృతము.

తృతీయాశ్వాసము.

శ్లో॥ శ్రీరామంశివచాపభంగనిపుణం సీతాంగనావల్లభం
సుత్రామార్చిత పాదపద్మయుగళం సూర్యేందునేత్రోజ్జ్వలం
కర్పూరాంగవిలేపనంఘనరుచింకారుణ్యపాథోనిధిం
వందేకల్పతరుప్రవేశతలసత్సింహాసనాధిష్ఠితం. ౧

శా. శ్రీమందారమహీరుహాస్తికలసత్సింహాసనాసీనునిన్
శ్రీమద్భర్గధనుర్విభగ్ననిపుణున్ సీతాధినాథున్ ఘన
శ్యామున్ జందనచర్చితాంగు రవిచంద్రాక్షున్ గృపాబ్ధిన్ బరం
ధామున్ రాముఁ బురందరార్చితు మదిన్ ధ్యానింతు నశ్రాంతమున్. ౧

తా॥ ఈశ్వరుని ధనువును నేర్పుగా విరచినవాఁడును సీతకుభర్త
యు నింద్రుడు మ్రొక్కు పాదపద్మంబులు కలవాఁడును చంద్రసూ
ర్యులు నేత్రంబులుగా కలవాఁడును కర్పూరమిళితదేహుండును దయాస 1
ముద్రుండును నగురామునకు నమస్కారము.

శ్లో॥ శ్రీరామంక్షితికంధరస్యధనుషీసంభేదనాప్రాపితాం
సీతాంకాంచనసన్నిభాంపరిణతామాకల్పరత్నోజ్జ్వలాం
వామాంకోపరిలజ్జయానతముఖీమాలోక్యదివ్యాసనే
శ్రీమద్భానుశశాంకకోటిసదృశంపాయాత్సహోరాఘవః. ౨

మ. రవిచంద్రాయుతకోటికోటినిభుఁడై రమ్యాసనాసీనుఁడై
భవకోదండవిఖండలబ్ధవిలసత్పాణిగ్రహున్ మైథిలీ
నవరత్నాభరణప్రభాన్వితసువర్ణానుజవామాంకమం
దవలోకించురఘూద్వహుండుదయనన్నశ్రాంతముం బ్రోవుతన్. ౨

తా॥ కోటిసూర్యచంద్రులకాంతిని మించినకాంతి కలవాఁడై ధనువును విఱచి సీతనుబెండ్లాడి యామె యెడమువైపున తలవంచుకొని యుండ దివ్యరత్నసింహాసనంబున రత్నాభరణుండై యుండురాముడు నన్ను రక్షించుగాక. 2

శ్లో॥ శ్రీరామంభువనయికసుందరతనుంధారాధరశ్యామలం
రాజీవాయతలోచనంరఘువరం రాకేందుబింబాననం
కోదండాదినిజాయుధాశ్రితభుజైఃభ్రాంతంవిదేహాత్మజా
ధీశంభక్తజనావనంరఘువరం శ్రీరామచంద్రంభజే. 3

మ. సరసిజాయతపత్రనేత్రువిలసత్సౌందర్యపాత్రున్ సుధా
కరబింబాననునీలతోయధరసద్గాత్రున్ ధరాపుత్రికా
వరుఁగోదండముఖాయుధాశ్రితభుజున్ చందారుమందారుశ్రీ
కరురామునిరాఘవున్ రఘువరున్ కాంక్షించిసేవించెదన్. 3

తా॥ లోకములలోకెల్ల నందమైన శరీరంబుకలవాడును మేఘ ముకీతి నల్లనైనవాడును పద్మలోచనుండును చంద్రబింబాననుండును స్వకీయధనువును ధరించి కాంతించు భుజములుకలవాడునగు రామచంద్రునిసదా స్మరింతును. 3

శ్లో॥ ఆరామంవైభవానామభినవనుపథంహారకేయూరకాంతం
హాసోల్లాసాభిరామం మణిమయమకుటాం మంగళానాంనివాసం
మందారారామసీమాంతరమణిభవనాధిష్ఠితంశిష్టసేవ్యం
సల్లాపానందసింధుప్రణవమభినిశం రామచంద్రంభజేహం. ౪

చ. తతవిభవాభిరాముసుపథప్రవిహారుదరస్మితాననాం
చితుమకుటాంగదాభరణుసేవకసేవధిమంగళాకరు
న్నతతముకల్పభూరుహవనస్థలసన్మణిగేహమధ్యరం
జితుసరసోక్తిసంతుష్టితసింధుప్రరామవిభుఁ భజించెదఁ. ౪

తా॥ విభవంబులకు చోటైనవాడును నాకాశంబున విహరించువాడును హారంబులను కుండలంబులను ధరించి చిరునవ్వుతో వెలయు మొగంబుకలిగి కల్పవృక్షపుపీడను భవ్యసింహాసనమున గూరుచుండియున్న శ్రీరామప్రభుని స్మరింతును. 4

శ్లో॥ రామంరాజశిఖామణింరఘువరంరాకేందుబింబాననం
రాజీవాయతలోచనం రణహతానేకాసురం రాఘవం
సీతాచారుపయోధరాంచితలసత్కాశ్మీరగంధాంచితం
రాజత్కుండలమండితంశుభకరం రామాభిరామంభజే. ౫

మ. ధరణీనాధశిరోమణుఁ శుభతరున్ దైత్యాభ్రజంజానిలుఁ
ధరణీచారుపయోధరాంకితలసత్కాశ్మీరగంధాంచితం
సరసీజేక్షణుగండమండలవిరాజత్కుండలుఁ రామునుం
దరపూర్ణేందునిభాననుఁ గొలిచెదఁ రామాభిరాముఁ మదిఁ. ౫

తా॥ రాజశిఖామణియు పద్మంబువలె విశాలనేత్రంబును యుద్ధమున లెక్కలేనంతమంది రాక్షసులజంపిన వాడును సీతస్తనంబులందలికర్పూరకుంకుమాదులచే నలంకరింపబడిన రొమ్ముకలవాడును రత్నకుండలముల ధరించినవాడును నగు రామునేసేవింతును. 5

శ్లో॥ రామంకోమలసీలమేఘవిలసద్గాత్రంపయోజానన
కాకుత్స్థందశకంఠబాహువిలసత్కోదండబాణాన్వితం
పాపఘ్నంవిశదాయతాక్షియుగళం సౌమిత్రిసంసేవితం
భక్తానాంపరమౌషధంమునివరంసంస్తూయమానంభజే. 6

చ. కలుషవిపాశకారిదశకంధరకంధరబాహుఖండనో
జ్జ్వలశరధారిపంకరుహ వక్త్రుబరాపరు సర్వమానిమం

డలనుతుంగంజనేత్రుగరుడధ్వజునాశ్రితలోకని
ర్మలపరమవృషభంబగునరాములక్ష్మణునాశ్రయించెదన్. ౬

తా॥ నల్లనిమేఘమువంటి శరీరంబుతో రావణునిచంపిన యస్త్రం బుల రాపిడిచే కాంతించుధనువు చేతియందుండి విశాలమైన నేత్రం బులతో విరాజిల్లుచు లక్ష్మణుడు సేవచేయుచుండ భక్తులకు పరమవృ షభము వంటివాడయి మునివరులచే నుతింపబడు రాముని కొని యాడుదును. 6

శ్లో॥ రామంశ్యామలమేఘకోమలరుచింరాకేందుబింబాననం
రక్షోఘ్నంరవిజార్చితంరఘువరం రత్నోజ్జ్వలత్కుండలం
రాజీనాక్షమమానుషంరణబలోదగ్రంరమానుగ్రహం
రాజేంద్రరమణీయరూపమసకృద్ధ్యాయేజగన్మోహనం. ౭

శా. రాముఁ విశ్వవిమోహనుఁ రఘువరుఁ రాజేంద్రుఁగంజాక్షు
త్రామారాతవిమర్దనున్ రణబలోదగ్రున్ రమానుగ్రహున్
శ్యామాంగున్ రవిజార్చితున్ గనకరత్నాకల్పదీప్తాంబర
ధాముఁ గారణమూర్తిరమ్యునిసుధాధామాననున్ గొల్చెదన్. ౭

తా॥ రమణీయగుణంబులుకలవాడును విష్ణుసమానుండును ర మ్యరూపుండును స్త్రీలకు మనోహరుండును రాజులారాధించుపాదం బులు కలవాడును సీతాదేవిస్తనములందు హస్తములవైచికొనినవా డును నగురాముని సేవింతును. 7

శ్లో॥ రామంరమ్యగుణం రమాపతిసమం రాకాశశాంకాననం
రాజన్యంరమణీతారూపమమలంరామాభిరామంహరిం
రాజారాధితపాదపద్మమనిశం రాజన్యవిద్భాసితం
రాకేందుప్రతిమందరాకుచయుగేవిన్యస్తరామంభజే. 8

శా. రామున్ రమ్యగుణుఁ రమాధిపసమున్ రామాభిరాముఁ బరఁ
ధామున్ రాజలలాము రాఘవుసుధాధామాననుఁ భార్గవీ
రామారత్నపయోధరోజ్జ్వలకరుఁ రాకేందుసంకాశునా
సామిన్ ధాజవరార్చితాంఘ్రియుగళున్ సద్భక్తిసేవించెదన్.

శ్లో॥ రామంకౌశికభాతమప్రియకరం సీతాపతింసానుజం
రక్షోఘ్నంవనవాసినంగుణనిధింవిఘ్నువిఘ్నమాప్తార్కజం
సేతోర్బంధనధీనవానరబలం ధిక్కుంభకర్ణేంద్రజి
త్పక్తిగ్రీవయువద్విషణమజం శ్రీరామచంద్రంభజే. ౯

మ. సరసుఁ గౌశికగౌతమప్రియకరుఁ క్ష్మాజేశువిఘ్నఘ్నును
స్థిరసౌమిత్రిసమేతు రాము వనవాసిన్ భానుపుత్రాప్తును
స్తరవారాశినిబంధనప్లవగసంతానుఁ దశాస్యాదిము
ష్కరదైత్యారివిభీషణావనురఘుస్వామిఁ బ్రశంసించెదఁ. ౯

తా॥ విశ్వామిత్రుని యాగంబును రక్షించినవాడును సీతను
వివాహమాడినవాడును రాక్షసులజంపినవాడును వనంబునచాలకాల
మున్నవాడును గుణనిధియు సుగ్రీవునకు మిత్రుండును విభీషణునిరక్షిం
చినవాడును నగురాముని స్మరింతును. 9

మా. రామంకోమలనీలనీరదనిభం నీలాలకాలంకృతం
కట్యాంశోభితకింకిణీ ఝుణఝుణ ధ్వానైరుపేతంశిశుం
కంఠాలంబితరక్షునిర్మలనఖంకజాక్షుమజ్జచ్ఛవిం
ధాస్వంతంమకుటాంగదాదివివిధాకల్పంసరామంభజే. ౧౦

మ. హరినీలాలకునీలనీరదవిరాజాంగగిరీటాదినుం
దరసద్భూషణుగింకిణీఝుణఝుణధ్వానస్ఫురన్మేఖలుఁ
వరశార్దూలనఖప్రకాశితగళుఁ బాలున్ రఘుస్వామిను
స్థిరురాకేందునిభాననున్ గుణనిధిన్ శ్రీరాముఁ గీర్తించెదన్. ౧౦

తా॥ నల్లనిముంగురులును దేహంబును కలిగి కిరీటాదులధరించి
ఝుణఝుణధ్వనిజేయు ఘంటలచే నొప్పుమొల నూలునుంచుకొని మెడ
యందు పులిగోరు ప్రకాశింపుచుండ చాలరూపంబున నొప్పురాముని 10
సదానుతింతును.

మూ. రామంసీతాసమేతం విమలరవి శతాభాసమానం రసార్ద్రం
శ్యామదేదీప్యమానంస్మితరుచిరముఖంకుండలోద్భాసిగండం
శ్రీవత్సలశ్రీనివాసం సురతరువిలద్రత్నసింహాసనస్థం
దివ్యాకల్పోజ్జ్వలాంగం దినిజపతినుతతంభజేహం. ౧౧

మ. సురభూజాంతికరత్నపీఠివిలసత్క్షోణిసుతాయుక్తభా
స్కరకోటిద్యుతు శ్రీనివాసుకుముదశ్యాముబరంధాముసుం
దరమందస్మితవక్త్రు జిష్ణుమతునానారత్నవిభ్రాజితా
భరణున్ రామురసార్ద్రుశ్రీవాజిమతు శ్రీమత్సాంకు సేవించెదన్. ౧౧

తా॥ స్వచ్ఛమగు నూర్గురుసూర్యులకాంతిని మించినకాంతి కల
వాఁడును రసార్ద్రుండును చామనచాయ శరీరముకలవాఁడును చిఱునవ్వు
మొగంబున వెలయుచు కుండలములచే భాసిల్లుగండస్థలంబులతో
శ్రీరత్నలాంఛనముతో కల్పవృక్షమూలంబున రత్నసింహాసనమున రా
జిల్లురాముని దలంతును. 11

మూ. జలనిధికృతసేతుం దేవతానందతానందహేతుం
దశముఖముఖరక్షోదారవైధవ్యహేతుం
మునిజననివహానాం ముక్తిసౌఖ్యాదిహేతుం
రఘువరకులకేతుం కీర్తయేధర్మహేతుం. ౧౨

మ. తతపౌలస్త్యముఖాసురేంద్రసతివైధవ్యప్రహేతుండునం
తతమానీశ్వరమోక్షసౌఖ్యదుఁడు మార్తాండాన్వయాంభోదిభా
సితచంద్రుండు సురప్రమోదితుఁడు రాజీవాయతాక్షుండు బం
ధితసింధుండగురామభూవిభుఁడుమన్నించున్ ననున్ సత్కృపన్. ౧౨

తా॥ సముద్రమునకు సేతువుగట్టి దేవతలకానందముచేసి రావ
ణునిభార్యలను విధవలగా జేసి మునిజనులకు ముక్తిసౌఖ్యంబునిచ్చి
రఘుకులమున కలంకారమై యుండురాముని కీర్తింతును. 12

మూ. సకలగుణవిధానం యోగిభిస్తూయమానం
భుజతుసురవిమానారక్షితేంద్రాదిమానం
మహితవృషభయానం. సీతయాశోభమానం
స్మరతుహృదయభాను బ్రహ్మరామాభిరామం. ౧౩

మ. వరయోగీంద్రనుతున్ సురేంద్రముఖ గీర్వాణేశమానావనుల్
హారమిత్రున్ సుతపుష్పకున్ జనకకన్యాయుక్తహృత్పంకజాం
తరసందీపితభానుసద్గుణనిధిన్ రామాభిరామున్ బరా
త్పరుశ్రీరామునమేయు రాఘవపరబ్రహ్మాంబుజింతించెదన్. ౧౩

తా॥ సమస్తసద్గుణంబులకు స్థానమై యోగులచే నుతింపబడుచు మునులహృత్పద్మంబుల భాసిల్లుచు యింద్రాదులచే సేవింపబడుచు వృషభంబుపై ప్రయాణించు శివుని పూజలందుచు నుండు రామ 13
నామము స్మరించెద.

మూ. వరగుణమణిసింధూరైర్మైథిలీ ప్రాణబంధుః
కనకసిఖస్థార్ణ్యోభూతలోద్భానుసూర్యః
దశరథనృపరత్నో దేవతాగ్రైకగణ్యో
భజితభువనభద్రో పాతుమాంరామభద్రః ౧౪

మ. సరసున్ సద్గుణరత్నసింధువసుధాజాప్రాణసద్బంధువున్
ధరణీసమ్యగురుప్రభాకరుజగద్భద్రానుసంధానుప
జ్ఞేరథిక్షోస్థపరత్నముల్ రఘువరుల్ దేవాగ్రగణ్యున్ బరా
త్పరుశ్రీరామునుసుమేరుధీరుమదిసంభావింతునిష్టాప్తికిన్. ౧౪

తా॥ సరసుండై సుగుణసముద్రమై సీతకుప్రాణమై లోకంబులకు శుభమునుకల్పించునదై దేవతలలో మొదటస్థానము వహించిన 14
రామనామమును నేకొనియాడెదను.

మూ. రామంరక్తసరోరుహాక్షమమలం లంకాధినాథాంతకం
కౌసల్యానయనోత్సుకం రఘువరం నాగేంద్రకల్పస్థితం

వైదేహీకుచకుంభకుంకుమరజోలంకారిహారిం హరిం
మాయామానుషవిగ్రహం రఘుపతిం సీతాసమేతం భజే. ౧౫

శా. కౌసల్యానయనోత్సుకుఁ విమలు లంకానాథవిధ్వంసు సు
తాసాధ్వీకుచకుంకుమాంకితలసద్వక్షుఁ సరోజేక్షణుఁ
దాసస్తోత్రు భుజంగతల్పు నరనాథస్వామి శ్రీరామునిన్
నాసామిన్ రఘునాయకుఁ దలచెద న్మాయామనుష్యాకృతిన్. ౧౫

తా॥ ఎఱ్ఱతామరలవంటి నేత్రంబులు కలిగి శేషశయ్యపై ప
రుండి కౌసల్యనేత్రంబులకుత్సవంబులందలికుంకుమ మేయలంకారముగా
గలిగి మాయామానుష విగ్రహుండైన రఘురాముని తలంతును. 15

మూ. రామం హేమతటిత్ప్రభాంశుకధరం వీరాసనే సంస్థితం
బాలం నీలమణిప్రభం మధురిపుం దైత్యేంద్రగర్వాపహం
విశ్వామిత్రవసిష్ఠవానరవరైః సంసేవ్యమానం సదా
నిత్యం భాస్కరచంద్రకోటిసదృశం సీతాసమేతం భజే. ౧౬

మ. వరవీరాసనసంస్థితున్ మధురిపుఁ వైదేహీసంయుక్తు సుం
దరవిద్యుత్ప్రభుః కాంచనాంబరధరున్ దైత్యేంద్రగర్వాపహుఁ
వరమున్ భాస్కరచంద్రకోటినిభు విశ్వామిత్రవైరించివా
నరసంసేవితు బాలునీలసదృశున్ రామప్రభుఁ గొల్చెదన్. ౧౬

తా॥ బంగారుమెఱుపువలె ప్రకాశించు పీతాంబరమునుధరించి
వీరాసనంబున గూరుచుండి విశ్వామిత్రాది మహర్షులచే సేవింపబడుచు
రావణుని గర్వంబుపసంహరించిన రాముని స్మరింతును. 16

మూ. శత్రుఘ్నోధ్వజనాంకితోపిభరతః పార్శ్వద్వయోఃపశ్చిమే
ఛత్రంచామరసంయుతంకలితవాన్ సంసేవితేలక్ష్మణః
మూలేకల్పతరోర్విమానవిలసన్మాణిక్యసింహాసనే
పద్మాస్యంమునిసేవితంరఘుపతిం సీతాసమేతంభజే. ౧౭

మ. మందారాంతికపుష్యకాంతివిలసన్మాణిక్యసింహాసనం
బందున్ జామరపుండరీకధరుడై సానందుడై భ్రాతలిం

పొందగ్ గొల్వమునుల్ భజింప జెలువింపొందగ్ బ్రకాశించునా
నందబ్రహ్మము రామచంద్రుగొలుతున్ నాళీకవక్త్రున్ హరిన్. ౧౭

తా॥ మందారవృక్షమూలంబున కాంతితో ప్రకాశించు మాణిక్యసింహాసనంబున తెల్లతామర పద్మమువంటి వింజామరను ధరించి నానందుడై భరతాది సోదరులు గొల్వ ప్రకాశించు రామచంద్రుని నేగొలుతును. 17

మూ. వామాంకోపగతప్రకాంచననిభం సీతాసమాలోకితం
హస్తాభ్యాం ధృతఛత్రచామరమహా సౌమిత్రిణాసేవితం
నిత్యంపూజితపాదపద్మయుగళం దేవైస్సురేంద్రాదిభిః
సేవ్యంమానుషరాక్షసైశ్చకపివరైః శ్రీరామచంద్రంభజే. ౧౮

శా. సతతంబున్ వ్యజనాతపత్రధరుడై సౌమిత్రి గొల్వంగ సం
తతమింద్రాదిసుపర్వులంఘ్రికమల ద్వంద్వంబుపూజింపనా
శ్రితదైతేయకపీంద్రమర్త్యతతి సంసేవింపవామాంక సం
స్థితశృంగారధరాకుమారిగనునా శ్రీరామునేవించెదన్. ౧౮

తా॥ సతతంబును వ్యజనాతపత్రంబును ధరించి లక్ష్మణుడు సేవచేయుచుండ యింద్రాదిదేవతలు జోహారులొనర్చుచుండ మునీంద్రులును మనుష్యులును సేవించుచుండ వామాంకమున సీతనిలచియుండ ప్రకాశించురాముని దలంతును. 18

మూ. కస్తూరీతిలకంఠపీంద్రహరణం కారుణ్యవారాన్నిధిం
క్షీరాంబోధిసుతాముఖాబ్జమధుపం కళ్యాణరామంనిధిం
కౌసల్యానయనోత్సుకం కపిమంత్రాణం మహాపౌరుషం
కామారిప్రియమర్కకోటిసదృశం సీతాసమేతంభజే. ౧౯

శా. కౌసల్యానయనోత్సుకున్ సరసిజాగారాననాబ్జాళికై
లాసాధీశ్వరమిత్రునిన్ మృగమదాలంకారఫాలస్థలున్
రాసూర్యుదరవికోటితుల్యు గపివర్యత్రాణుభవ్యాత్ముసీ
తాసాధ్వీయుతువాలభేదిగొలుతున్ దాంతున్ మహాపౌరుషున్. ౧౯

తా॥ కౌసల్యానేత్రంబుల కుత్సవము చేయువాఁడును యీశ్వరునకు మిత్రుండును కస్తూరిఫాలభాగమునధరించినవాఁడును కోటిసూర్యప్రభాభాసమానుండును మహాపౌరుషుండునునగు రామునిసదాస్మరింతును. 19

మూ. విద్యుత్కోటిదివాకరంద్యుతినిభం శ్రీకౌస్తుభాలంకృతం
యోగీంద్రైస్సనకాదిభిఃపరివృతం కైలాసనాథప్రియం
ముక్తారత్నకిరీటకుండలధరం గ్రైవేయహారాన్వితం
వైదేహీకుచసన్నివాసమనిశం సీతాసమేతంభజే. ౨౦

మ. ఇనసౌదామినికోటికోటినిభుఁ గౌరీశప్రియున్ రత్నకాం
చనగ్రైవేయకిరీటకుండలవిరాజత్కౌస్తుభాలంకృతున్
సనకాదిప్రకటప్రభావయుతి సన్మాన్యున్ ధరాపుత్రికా
స్తనకుంభాంచితకుంకుమాంకితుని సీతారాము బ్రార్థించెదన్. ౨౦

తా॥ కౌస్తుభాలంకృతుండును సనకాదులచే స్తోత్రముచేయఁ బడువాఁడును కైలాసనాథప్రియుండును ముత్యపుహారములు కంఠముల ధరించినవాఁడును సీతస్తనంబులందు వక్షమునుంచుకొనిన వాఁడునగు రామునిసేవింతును. 20

శ్లో॥ వైదేహీవర్ణనంరణజితం రత్నాకరాగారిణం
పంక్తిగ్రీవమదాపహంపటుభుజం పద్మాప్తకోటిప్రభం
విష్ణుంజిష్ణుమవార్యశౌర్యనిలయం నీలాంబుదశ్యామలం
రత్నాలంకరణాన్వితంరఘుపతిం శ్రీరామచంద్రంభజే. ౨౧

మ. అవనిజావశవర్తి జిష్ణు రఘురామాధీశు దోస్సారునిన్
రవికోటిద్యుతనీలనీరదనిభున్ రత్నాకరాగారు రా
ఘవు సర్వాత్మునవార్యశౌర్యగనకాక జలోద్యజ్జ్వలున్ పంక్తికం
ఠవినిర్భేదవిష్ణునిన్ హృదయపీఠంబందు భావించెదన్. ౨౧

తా॥ సీతకువశుఁడైనవాఁడును పరశురామునియుద్ధమున జయించినవాఁడును కోటిసూర్యప్రభాకలితుండును రావణుసంహరించినవాఁడును

మహాశౌర్యుడునురత్నాలంకారముల ధరించినవాడును నగు రాముని సే
వింతును. 21

శ్లో॥ దేవానాంహితకారిణస్థభువనే కృత్వావతారంధ్రువం
రామంకౌశికయజ్ఞవిఘ్నదనుజఘ్నం తాటకీసంహార
నిత్యంగౌతమపత్నిశాపగళనం శ్రీపాదరేణుంశుభం
శంభోర్మత్కటచాపఖండనమహా సత్యంభజేరాఘవం. ౨౨

చ. అమరహితార్థమైధరణియం దవతారముదాల్చితాటకన్
సమయగఁజేసిగాధిసుత శత్రునిఘాతులసంహరించి స
త్కమలపరాగరాజి మునికాంతకుశాపముబాపిశంభు చా
పమునవలీల ద్రుంచి నశుభస్కురరాఘవునాశ్రయించెదన్. ౨౨

తా॥ దేవతలకొఱకై లోకంబుల కుపకారమొనర్చియవతారంబులను ధరించివిశ్వామిత్రుని యాగంబుకాచితాటకను సంహరించియహల్యకుశాపమోక్షంబుచేసి శివునిధనువునువిరచి సీతనుపెండ్లాడినరామునిదలంతును. 22

శ్లో॥ రాజీవనేత్రరఘుపుంగవరామభద్రం
రాకేందుబింబ సదృశానన నీలగాత్రం
రామాభిరామరఘువంశ సముద్భవత్వాం
శ్రీరామచంద్ర మమదేహికరావలంబం. ౨౩

ఉ. సారసపత్రనేత్ర రఘుసత్తమనీరదనీలగాత్ర శృం
గారనిధీశచ్ఛశివికాసితవక్త్ర మహాత్మరాఘవా
శ్రీరఘువంశవార్థిమణి శ్రీరమణీముఖ పద్మభాస్కరా
దీనజనావనారఘువ నీయభయం బొసంగవే. ౨౩

తా॥ ఓరామా? రఘువంశోద్ధారకుడా, సీతమొగంబను పద్మమునకు సూర్యుడా? దీరులరక్షించువాడా! నాకుసాయమైనన్నివిధంబుల కాపాడుము. 23

శ్లో॥ ముకురరుచిరగండం పుండరీకాభితుండం
కరికరభుజదండం రౌద్రతేజోగ్నితుండం
సమితభువనషండం భిందతోగ్రారిమండం
గుణనికరకరండం నౌమిరామప్రచండం. ౨౪

మ. గగనాద్రజ్జ్వలదగ్నికుండనిభు రక్షవ్యూహవిధ్వంసకున్
ఘనసద్భూషణుతుంశితుండ సముదోర్దండప్రచండున్ సరో
జనినాభున్ ముకురాభగండయుగళున్ సర్వాత్ము సర్వప్రపం
చనతాంఘ్రిద్వయుసద్గుణాకరురఘుస్వామిన్ మదిన్ గొల్చెదన్. ౨౪

తా॥ అద్దమువంటి గండస్థలంబులును యేనుగుతొండమువంటి భుజంబులును రుద్రతేజంబువంటి తేజంబును కలిగి శత్రుభీకరుండైన రాముని స్తుతింతును. 24

మూ. కోదండకాండవినివేశితబాహుదండ మాఖండలాద్యమర
వర్షితపుష్పవర్షం అయోధ్యవస్థితిరజఃపరిధూసరాంగ
మవ్యాతితంరగునరేంద్రమరిప్రభేదం. ౨౫

మ. దనుజాధీశవిరోధియై ప్రకటయుద్ధశ్రాంతరాగోల్లస
త్తనుఁడై వాసవముఖ్యదేవతలు మందారప్రసూన వృ
ష్టినివర్షింపశరాసనాగ్రకరుఁడై చెల్వొందసూర్యాన్వవా
యనదీశోత్పలమిత్రురామవిభుసీతాధీశు ప్రార్థించెదన్. ౨౫

తా॥ యింద్రాదులు పుష్పవర్షంబుగురిపింప ప్రకాశించు చేతులు కలిగి రాక్షసవిరోధియై సూర్యవంశమునకు మణియైన రాముని తలంతును. 25

శ్లో॥ సేవ్యంశ్రీరామమంత్రం శ్రవణశుభకరం శ్రేష్ఠసుజ్ఞానిమంత్రం
స్తవ్యంశ్రీరామమంత్రం నరకదురితదుర్వారనిర్ఘాతమంత్రం
భవ్యంశ్రీరామమంత్రం భజతుభజతుసంసారనిస్తారమంత్రం
దివ్యంశ్రీరామమంత్రం దివిభువివిలసన్మోక్షరక్షైకమంత్రం. ౨౬

చ. శ్రవణశుభస్వరంబు పటుసంస్మృతితాప నివారకంబురా
రవముని హేతుదుష్కృతనిబర్హముభవ్యరిపుప్రతాపముర్
భువిదివిను ప్రకాశితము మోక్షదముర్ నువివేకకారణం
బపురఘురామనామక మహంమనుజప్య మొనర్తునిత్యముర్. ౨౬

తా॥ చెవులకింపయినదియు విపష్ణజ్ఞానకరంబైనదియు సమస్తపాపంబుల పోగొట్టునదియు సంసారమును తరింపచేయునదియు భూమియందలి నరులకు దేవతలకుగూడ మోక్షంబునిచ్చునదియగు రామమంత్రమున సదాస్మరింతును. 26

శ్లో॥ ఆజానుబాహుమరవిందదృశంశుభాంగం
రాజాధిరాజమఘురాజితమఃపతంగం
శ్రీజానకీముఖసరోరుహమత్తభృంగం
శ్రీజానితంహృదిభజామికృపాంతరంగం. ౨౭

మ. అరవిందాయతపత్రనేత్రువరకల్యాణాంగు శ్రీజానకీ.
తరుణీవక్త్రసరోజనీరధుజండై దైత్యారినాజానుబా
హురమేశుంగఘౌఘాంధకారవి నాదుర్ సత్కృపాంబోధి మం
దరునిర్ రాజలలాముంగామవిభునానందంబునంగొల్చెదన్. ౨౭

తా॥ ఆజానుబాహుండును పద్మనేత్రుండును శుభకరాంగుండును రాజాధిరాజులచే పూజింపబడు పాదంబులుకలవాడును పాపంబుల సంహరించువాడును దయాంతరంగుండును నగురామునిస్మరింతును. 27

ఉపా. ఏకేనబాణ మపరేణ కరేణచాపం
హార్ణంవహంతమ సమానజటాశిరస్కం
సీతాసహాయమనుజేన సహాయచరంతం
శ్రీరామచంద్రమనిశం కలయామిచిత్తే. ౨౮

చ. కరయుగళప్రదీప్త శరగార్ముకుడై రిపునాశకారియై
స్ఫురిజటాశిరస్కుడయి భూమినుతాయుతుడై శ్రీతార్తినం

హారుఁడయితారహీరధరుఁడై సహలక్ష్మణుఁడై చరించు సు
స్థిరరఘురాము సంస్మరణజేసియభీష్టను జెందుచిత్తమా. 2

తా॥ ఒకచేతియందు ధనువును రెండవచేతియందు బాణంబులను ధరించి సంతసించుచు జటావల్కలంబులను ధరించి సీతతోను లక్ష్మణునితోను వనంబుల దిరుగుచుండు రాముని రాత్రింబవళ్లు నా హృదయంబున తలంతును. 28

మా. ఆమీాలయందశశిరో వదనాంబుజాత
మున్మీలయన్ జనకజా నయనోత్పలానాం
ఆనందయన్ సకలజీవ చకోరరాశిం
శ్రీరామచంద్రమనిశం కలయామిచిత్తే: ౨౯

చ. ఘనబలబాహుశౌర్యదశకం ఠముఖాంబుజముల్ మొగుడ్పభూ
తనయవిశాలనేత్ర కుముదద్వయముల్ వికసింపసర్వ స
జ్జనవరచాతకావళిని సంభ్రమమొప్ప సముత్సహింపజే
సినరఘురామచంద్రనుతిచేసఫలత్వము నొందుచిత్తమా. ౨౯

తా॥ రావణుని నేత్రంబులకు కఠినముగను సీతనేత్రంబులకు శుభకరుడుగను గానుపించుచు సీతతోగూడినవాడై యాశ్రితులకే గాక సమస్తజీవకోటులకును నాధారభూతుండగు రాముని నాచిత్తంబునసదా తలంతును. 29

శ్లో॥ రామ పురాణపురుషం రమణీయవేషం
రాజాధిరాజమకుటార్చిత పాదపీఠం
సీతాపతింసునయనం జగదేకవీరం.
శ్రీరామచంద్రమనిశం కలయామిచిత్తే:. 30

ఉ. రాముఁబురాణపూరుషుని రాజలలామకిరీటలసన్మణి
స్తోమవిరాజమానపరితో యురుహద్వయురమ్యవేషునిన్
దామరసాక్షుభూసతిసు తారమణున్జగదేకవీరు శ్రీ
రాము గుణాభిరామునినిరంతరముల్ స్మరియింపుచిత్తమా. 30

తా॥ పురాణపురుషుండును రమణీయవేషుండును రాజులకిరీట ములందలి మణులచే కాంతించు పాదంబులుకలవాడును జగదేకవీరుం డును సీతావల్లభుండును నగురాముని సదా స్మరింతును. 30

శ్లో॥ వైదేహ్యాసహగమ్యరాజ్యమనిశం సౌవర్ణసింహాసనే
మందారద్రుమవాటికాంతరమహా శ్రీచంద్రకాంతాలయే
కైకేయీవిజమాంజనేయమనిశం సౌమిత్రిణాసేవితం
మేఘశ్యామముదారహాసవదనం శ్రీరామచంద్రంభజే. 3౧

మ. స్థిరకల్పస్థలచంద్రకాంతవసతిన్ సింహాసనాసీనుఁడై
నిరతంబుంధరణిసుతాసహితుఁడై నీలోత్పలశ్యాముడై
ధరహాసాననుఁడై మరుత్సుత సుమిత్రాపుత్ర కైకేయి స
ద్వరపుత్రార్చితుఁడైనరామజననాధస్వామి బ్రార్థించెదన్. 3౧

తా॥ స్థిరకల్పస్థలంబగు చంద్రకాంత వేదికపై నిరంతరము సీతతో కూడ సింహాసనమున గూర్చుండువాడును నల్లకలువరీతి చామన చాయవాడును చిఱునవ్వు మొగంబున వెలయు భరతలక్ష్మణులచే సేవిం పబడువాడును నగు రామచంద్రుని భజింతును. 31

శ్లో॥ వైదేహ్యాపులకాంకురార్చిత తనుర్వ్యాలంబహస్తాంబుజః
హాస్తే మోదితరత్నకంకణవరః కల్పద్రుమాణాంవనే
పాదాభ్యాంమణి పాదుకాద్యుతికరం ప్రేంఖన్నఖాభ్యాంచర
శ్శిష్టాలాపసుధారసోదితతుమే శ్రీరామచంద్రోహరి. 3౨

మ. తతమందారవనాంతరంబునల సద్రత్నావళీపాదుకా
ద్యుతిజెన్నొందునఖోజ్జ్వలాంఘ్రియుతుఁడై మోహానమాశ్లేషరం
జితరోమాంచితగాత్రుఁడై యలరునా శ్రీరామచంద్రుండుమా
కతికారుణ్యమునిచ్చుసత్సరిన సల్లాపామృతం బెప్పుడున్. 3౨

తా॥ మందారవనాంతరమున రత్నంబులకాంతివలె భాసిల్లు గోళ్లచే భావమానంబగు పాదంబులతో సీతను గౌగలించుకొనుటచే

పులకరించిన రోమంబులతోఁడి శరీరముకలవాఁడై యలరు రామచం
ద్రుఁడు సర్వదా నన్నురక్షించుఁగాక. 32

శ్లో॥ వామాంకస్థితజానకీకుచయుగే విప్రస్తాంబుజం
ఉజ్జృంభాననిపంకజంపరిల సద్విస్ఫృష్టబింబాధరం
సత్తారేణవశిష్టకంకణరవే ఓంకారశబ్దాధరం
భాంతంశారదచంద్రహాసమనిశం వందేసదారాఘవం. 33

ఉ. దాపలిపార్శ్వమందలరు ధాత్రిసుతాకుచకుంభయుగ్మసం
దీపితహస్తపంకజువినిర్మలశారదచంద్రహాసునిన్
శ్రీపతివిద్రుమాధరుహాదిం బ్రణవోజ్జ్వల కంకణస్వనున్
క్ష్మాపతివిస్ఫుటాబ్జముఖు జానకిరాముభజింతునెప్పుడున్. 33

తా॥ ఎడమవైపుననున్న సీతకుచయుగంబున చేతులనుంచినవాడును నిర్మలమగు శరత్కాలచంద్రునినవ్వు చిఱునవ్వుకలవాడును పగడవంటి క్రిందుపెదవియు ప్రణవరవంబుద్దీపించు ధ్వనియు గలిగియుండు రాముని సదాభజింతును. 33

మా. వైదేహీసహితం సలక్ష్మణయుతం కైకాసుతంసానుజం
సుగ్రీవశ్చవిభీషణానిలసుతౌ నీలంపలంచాంగదం
విశ్వామిత్రవసిష్టగౌతమ భరద్వాజానుసంసేవితం
రామంమారుతిసేవితంస్మరతుమాం సామ్రాజ్యసింహాసనే. 34

మ. జనకాత్మోద్భవ లక్ష్మణాఖ్యయుతుడై సామ్రాజపీఠస్థుఁడై
దనుజేశార్కజశాయుజాంగద భరద్వాజాత్రి బ్రహ్మాత్మనం
దనదాధేయవిరోధిఘాతిభరతుల్ నానాప్రకారంబులన్
దినమున్ గొల్వఁజెలంగురామ విభునర్థింగొల్తునిష్టాప్తికిన్. 34

తా॥ సీతాలక్ష్మణసమేతుండై సామ్రాజ్యసింహాసనమున గూరుచుండి విభీషణ సుగ్రీవాంగద హనుమదాదులు సేవింప విశ్వామిత్రవశిష్టగౌతమభరద్వాజాదులు చుట్టును గొల్వనుండు రామవిభుని గొలిచెదను.
34

మూ. రామః ప్రాంజలిరగ్రతోనిలసుతస్సౌభ్రాత్రమాదర్శయన్
ఛత్రచామరయుగ్మభాసితకరాన్పశ్చాత్ స్థలేపార్శ్వయోః
వామాంకేచనిజాన్ విభీషణముఖాన్ సంభావయన్ బోధయన్
ధీముద్రాకర తత్వరూపమవతాత సామ్రాజ్యసింహాసనే. ౩౫

మ. వరబ్రదానను(డై సతీసహితుం(డై భ్రాతల్ సితచ్ఛత్రచా
మరలన్ బట్టుచు పార్శ్వభాగమునం బ్రేమన్ దాల్పసామీరి ముం
దరకేల్మోడ్చవిభీషణాదులకుబోధన్ దెల్పుచున్ భవ్యసు
స్థిరముద్రాకరతత్వరూపియగునా శ్రీరామునేవించెదన్. ౩౫

తా॥ సీతాదేవితోఁగూడ భద్రసింహాసనమున గూరుచుండి తె
ల్లగొడుగును లక్ష్మణుండు పట్ట భరతుండు చామరమువైవ హనుమం
తుడు ముందరచేతులను ముకుళించి కొల్చియుండగా విభీషణాదులకు
తత్వబోధ దెలుపురాముని సేవింతును. 35

మూ. పౌగండేహితబాలకాఃపరివృతః పూర్ణేందుకాంతాననః
ప్రీత్యాబద్ధవిచిత్రహేమవసనే సంసక్తకాంచీగుణః
ఆజానుప్రవిలంబబాహుయుగళః శ్యామాంబుభృద్విగ్రహం
భ్రాతృవ్యానుచరశ్చరాచరగురుః పాయాత్సదారాఘవః. ౩౬

మ. వటుపౌగండవయస్కు(డర్భక నిజభ్రాతృవ్యయుక్తుండు న
త్కటిబద్ధాంచితహేమవస్త్ర విలసత్కాంచీగుణోల్లాసి వి
స్ఫుటనీలాంబుదవర్ణవిగ్రహుడు సంపూర్ణేందువక్త్రుండు దు
ర్ఘటగార్యుండువిలంబబాహు(డగు శ్రీరాముండునన్ బ్రోవుతన్ ౩౬

తా॥ విలంబబాహుండును కటియందు బంగారు పుట్టము
గట్టికొని రత్నస్థాపితమయిన మొలనూలును ధరించి నల్లనిమేఘమో
యన నొప్పుచు నిజసోదరులచే సేవింపబడుచుండు రాముడు నన్ను
రక్షించును. 36

మూ. వైదేహీరమణీయవక్త్రవనజప్రద్యోతఖద్యోత నం
కేళిసద్మనిరత్నదీపకళికాకాంతేవసంతంహరిం

సౌరభ్యైః ప్రసవ ప్రయుక్త విలసచ్ఛయ్యాంతరే శాయినం
శ్రీమంతం రఘువంశదీపకమణిం శ్రీరామచంద్రం భజే. ౩౭

మ. స్థిరకేళీభవనాంతరవిత ర్దీప్రావృతంబై నభా
సురసౌరభ్య ప్రసూనతల్పమున నాక్షోణీసుతావక్త్ర తా
మరసాహస్కరుఁడై రహించుహరి శ్రీమంతున్ గా కుత్స్థాన్వ్వతా
స్ఫురరత్నంబగు రామచంద్రుదలతున్ బూర్ణానుకంపానిధిన్. ౩౭

తా॥ సీతాదేవియొక్క రమణీయమగు ముఖపద్మంబునకు సూర్యునివంటివాడగు కేళీగృహమునందలి రత్నవికారమయిన పూలపాన్పున నుండువాడును కాకుత్థ్సవంశరత్నంబును నగు రామచంద్రుని భజింతును. 37

మూ. రామోబద్ధపయోధి నిర్గుణదధిర్గత్వాచచారైరలం
లంకాం ప్రాప్యసకుంభకర్ణదనుజం హత్వారణే రావణం
తత్ర స్థాప్య విభీషణం పునరగాత్సీతాపతిః పుష్పకం
బారూఢః పునరాగతస్సభృతవాన్ ధాత్రీకుజః కౌతుకః. ౩౮

మ. బలముల్గొల్వఁగ వార్ధి గట్టిరి పుప్రోల్ బ్రాపించి పౌలస్త్యము
లమర్దించి కృపన్ విభీషణునకా యూరేలగా విచ్చి జె
న్నలరన్ మైథిలితోడ బుష్పకవిమానారూఢుఁడై వచ్చిని
ర్మలసాకేతపురాభిషిక్తుఁడగు రామస్వామినన్ బ్రోవుతన్. ౩౮

తా॥ చతురంగబలంబులును గొల్వ సముద్రమునకు సేతువును గట్టి శత్రుపురంబగు లంకను జేరి రావణుని జంపి దయతో విభీషణునకు పట్టమును గట్టి సీతతో గూడ విమానంబున గూరుచుండి వచ్చి సాకేతపురంబునకు వచ్చి పట్టాభిషిక్తుడగు రాముని దలంతును. 38

మూ. రత్నోల్లసజ్జ్వలితకుండలగండభాగం ।
కస్తూరికాతిలకశోభితఫాలభాగం ।

కర్ణాంతదీర్ఘనయనం కరుణాకటాక్షం ।
శ్రీరామచంద్రముఖమాశ్రనిసన్నిదత్తా. ౩౯

మ. కస్తూరితిలకాననుండుసుహితా కర్ణాంతనేత్రుండు దే
వస్తోత్రాంఘ్రిసరోరుహుండు కరుణావాంగేక్షణుండంచిత
భస్తోదస్తకళాకలాపుడు మశిప్రస్ఫీతసత్కుండలుం
డస్తోకోజ్జ్వలకీర్తిరాముఁడు మదీయాత్మం బ్రసన్నుండగుఁ. ౩౯

తా॥ రత్నములను స్థాపించిన కుండలంబులను ధరించినగండస్థలంబులుకలవాడును కస్తూరినినుదుటనుంచుకొనినవాడునునగు రామచంద్రుని సేవింతును. 39

మూ. హేలాభగ్నశశాంకశేఖరదనుర్భామండలాఖండల
కణిమాళిలసద్వినుత్నమణి భీర్ద్రిప్తాంఘ్రిపంకేరుహః
కల్యాణాంజనయత్యఖదవిభవః కల్యాణలీలోత్సవే
మార్తాండాన్వయమందునశ్చభవతాం రామస్సరామస్సదాం.

మ. ధరణీపాలకిరీటరత్న విలసత్పాదాంబుజాతుండు శం
కరకాండాసనఖండమండుధరణీ కన్యాసమేతుండు భా
స్కరవంశోద్భవమండనుండు నిజసత్కల్యాణలోత్సవా
కరుడవ్రురాముడొసంగుమాకుసదయన్ కల్యాణమెల్లప్పుడుఁ. ౪౦

తా॥ రాజుల కిరీటంబు లందలి రత్నంబులచే కాంతించు పాదంబులును శివధనువును ఖండించి సీతను బరిణయంబయిన వాడును సూర్యకులాలంకారుండును నగు రాముడు సదా నాకు కల్యాణంబుచేయును. 40

శ్లో॥ విద్యుత్స్ఫురన్మకరకుండలదీప్తచారు
గండస్థలంమణికిరీటవిరాజమానం
పీతాంబరంజలదనీలముదారకాంతిం
శ్రీరామచంద్రమనిశం కలయామిచిత్తే. ౪౧

మ. పరవిద్యుద్ద్యుతిరత్నకుండల విభాస్వద్గండభాగుఁ బయో
ధరనీలాభ్రమణిదగద్ధగిత సత్కల్యాణకోటీరు భా
స్కరచామీకరవిస్తృతాంబరు మునిస్తోత్రుఁ ధరాపుత్రికా
వరు శ్రీరామునిరంతరంబు మనసావాంఛన్విలోకింపుమా. ౪౧

తా॥ మెరుపులవలె మెరయు మకరకుండలములచే విరాజిల్లు గండస్థలంబులుకలిగి రత్నకిరీటమును గట్టినిండుమేఘమురీతినుండు రామచంద్రుని నా యెడదలంతును. 41

శ్లో॥ కరతలధృతచాపంకాలమేఘస్వరూపం।
సరసిజదళనేత్రంచారుహాసంసుగాత్రం।
విధినుతవనవాసం విక్రమోదగ్రవేషం।
ప్రణుతరఘునాథం జానకీప్రాణనాధం. ౪౨

మ. ఘనకాలాంబుదసన్నిభాంగునకు భూకన్యామణీప్రాణనా
ధునకున్ సారసపత్రనేత్రునకు సద్దోస్సారికిఁ జారుహా
సునకున్ కాముకపాణికిఁ బ్రకటతేజోరాజికిన్ శౌర్యధు
ర్యునకుఁ రామునకున్ వనీచరునకే నుత్కంఠతో మ్రొక్కెదన్. ౪౨

తా॥ కాలమేఘరూపుండును కరతలంబున చాపమును ధరించిన వాడును సరసిజదళనేత్రుండును చారుహాసుండును బ్రహ్మచేవనవాసంబు విధింపబడినవాడును మహాశూరుండును నగు రామునకువందనమిడెదను. 42

శ్లో॥ యఃపృథ్వీభరహారణాయదివిజైస్సం ప్రార్థితశ్చిన్మయః
సంజాతపృథివీతలేరవికులే మాయామనుష్యోవ్యయః
నిశ్చక్రంహతరాక్షసఃపునరగాద్బ్రహ్మత్వమాద్యాస్థిరాం
కీర్తింపాపహరాంవిధాయజగతాం తంజానకీశంభజే. ౪౩

మ. అవనీధారనివారణార్థమున మర్త్యశ్రేణిప్రార్థింపఁగా
రవివంశంబున మర్త్యరూపతనుఁడై రక్షస్సులన్ ద్రుంచి త్రై

భువనవ్యాప్తయశస్కుఁడై నిజపదంబుంజేరియవ్యక్తమై
శివమైయక్షరమైయచింత్యమగునా సీతేశుఁబ్రార్థించెదన్. ౪౩

తా॥ దేవతలు ప్రార్థింపగా భూభారంబును దీర్పసూర్యవంశమున మనుష్యుడై పుట్టి రాక్షసుల ననేకులనుజంపి మూడులోకంబులందు వ్యాపించిన కీర్తిగలవాడై వైకుంఠమును చేరిస్థిరుడై యుండురాఘువుని ప్రార్థింతును. 43

శ్లో॥ విశ్వోద్భవస్థితిలయాదిషు హేతుమేకంమాయాశ్రయం।
విగతమాయమచింత్యమూర్తిం। ఆనందసాంద్రమమలం
నిజబోధరూపం। సీతాపతిం విదిత తత్వమహం నమామి. ౪౪

మ. భువనోత్పత్తిసమృద్ధినాశనకరుఁ బోధస్వరూపున్ ప్రధా
నవిహీర్నువిమలుఁ బ్రధానయుతు నానందున్ధరాపుత్రికా
ధవుసిద్వంద్వుఁడచింత్యుతత్వవిదుభక్తత్రాణపారీణుమా
నవనాథాగ్రిమ రామచంద్రుని జగన్నాథున్ బ్రశంసించెదన్. ౪౪

తా॥ లోకంబులపుట్టుకకు రక్షణకుచావునకు కారకుండును బోధస్వరూపుండును ప్రధానయుతుండును భువనానందుండును సీతాపతియును నచింత్యుండును జగన్నాధుడునునగురామభద్రునిస్మరింతును.

మూ. శ్రీరామం నవరత్న కుండలధరం శ్రీరామరక్షామణిం
శ్రీరామంచ సహస్రభానుసదృశం శ్రీరామ చంద్రోదయం
శ్రీరామం శ్రుతకీర్తి సూకరమహం శ్రీరామముక్తిప్రదం
శ్రీరామం రఘునందనం భయహరం శ్రీరామచంద్రంభజే.

శా. శ్రీరాముఁ నవరత్నకుండలధరుఁ శ్రీరామురక్షామణిన్
శ్రీరాముఁ శతకోటిభానుసదృశున్ శ్రీరామచంద్రాననుఁ
శ్రీరాముఁ శ్రుతకీర్తి నాకరుపరున్ శ్రీరాముముక్తిప్రదుఁ
శ్రీరాముఁ రఘునందనున్ భయహరున్ శ్రీరామునే వించెదన్.

తా॥ నవరత్నకుండలముల ధరించి కోటిసూర్యప్రభాభాసమా

నుండై ముక్తిప్రదుండై యాదివరాహమూర్తియయి సంసారసాగరంబు తీర్ణింప సాధకుండయి శరణులకభయమిచ్చుటలో నగ్రగణ్యుడయిన రామప్రభునిసదాస్మరింతును. 45

మూ. రామచంద్ర చరణారవిందయో
రంతరంగచరభృంగలీలయా
తత్రసరితిచరసాశ్చతుర్చితుర్వి
ధామాకరందరసపవపంకజే. ౪౬

ఉ. శ్రీరఘురామపాదసరసీజములందళిమాడ్కిఁగాక్షబెం
పారగభక్తివనయంబుఁ జరింపుచునుండుచిత్తమా
యాయరగాఁ జతుర్విధఫలాప్తికమా నిరతంబులయినపం
కేరుహపాలియందుఁ బరికింపరసంబొకలై ప్రవర్తిలుఁ. ౪౬

తా॥ ఓమనసా! రామచంద్రుని పాదారవిందములకు తుమ్మెద రీతిగాభక్తియుక్తులతో సదాచరింపుచు చతుర్ధిదఫప్రాప్తిసాధకభూతం బగుశ్రీరామరసంబును సేవింపుము. 46

మూ. రామఃపాతుసదైవమామరిభయాద్రామంసదాభావయే
రామేనైనహృదం మహత్తరతయో రామాయనిత్యం నమః
రారామాన్నాస్తి పరంపదంసులలితా రామస్యపాదాభజే
దామేప్రీతిరచంచలాస్తు మమహే శ్రీరామమాంపాలయ. ౪౭

ఉ. రాముడుబ్రోచుశత్రుని కరంబులచేభయమందుకుండ
శ్రీరామునిసన్నుతింతురఘురాముని చేలయమందుచాపముల్
రామునకేనుమొక్కెదను రామునకంటె బరంబులేదుశ్రీ
రామునకేనుదాసుడను రామునపై గురినిల్పియుండెదఁ. ౪౭

మూ. రామమిందీవరశ్యామం వారిజాయతలోచనం
జ్యాఘోషనిర్జితారాతిం జానకీరమణంభజే. ౪౮

తా॥ రాముడునన్ను శత్రుభయములేకుండకాపాడును. ఆరాముని నేను హృదయంబున భావింతును. రామునిచేతనే నేనుపవిత్రముచే

యబడితిమి. రామునికొఱకు నిత్యమునమస్కారము. రామునికంటెనా
కన్యదైవంబులేదు. రామునియొక్కపాదంబులనే సేవింతును. రాముని
యందునామనముచంచలముగాక నుండుగాక :— 47

మ. ఘననీలోత్పలపత్త్రగాత్త్రు విలసత్కంజాత నేత్త్రుంధరా
తనయాముఖ్యకళత్త్రు కార్ముకమహా ధ్యానాపహృద్వైరికాం
చనజేలుఁ గరుణాలవాలువినుతక్ష్మాపాలుసద్భక్తిపా
వనసంశీలుయశోవిశాలునిరఘుస్వామిన్ ప్రశంసించెదన్. ౪౮

తా॥ ఇందీవరశ్యాముండును వారిజాయతలోచనుండును ధను
ర్ఘోషచే శత్త్రువులను భయపెట్టినవాడును నగురామునిసేవింతును. 48

మూ. నానాదివ్యాస్త్రతేజస్స్ఫురదమితభుజశ్శత్త్రుసంహారధీరః
కౌటిల్యోద్యోత మాన భ్రుకుటియుత ముఖందారయన్మంబుదా
తూణీరద్వ్యుత్సవేగోల్లసితశరవరం తాడయిత్వాదశాస్యం (భ?)ః
వీర శ్రీబంధురాంగస్త్రిదశపతినుతః పాతుమాంవీరరామః. ౪౯

మ. కుటిలభ్రూకుటితాస్యుఁడై కరలసత్కోదండదివ్యాస్త్రుడై
చటులారిందముఁడై జడవు జతుడై శ్యామాంగుడై ధీరుడై
పటుతూణీరవిముక్తకాండపవినిర్భగ్నా సురేంద్రాదియై
కటువృత్తింజయలక్ష్మిగొన్నధరణీకాంతుండునన్ బ్రోవుతన్. ౪౯

తా॥ నానాదివ్యాస్త్రింబులచే ప్రకాశించు భుజబలుండును
శత్త్రుసంహారధీరుండును శ్యామాంగుండును కుటిలభ్రూకుటీతాస్యుడై
జయలక్ష్మినిగొన్న రామచంద్రుండు నన్నురక్షించుగాత. 49

మూ. హత్వాయుద్ధేదశాస్యం త్రిభువనవిషమంవామహస్తేనచాపం
భూమావష్టభ్యతిష్ఠన్ విరతకరధృతంభ్రామయంబాణమేకం
ఆరక్తోపాంతనేత్రోశరదళితవపుఃకోటిసూర్యప్రకాశః
వీర శ్రీబంధురాంగ స్త్రిదశ పతినుతః పాతుమాం వీరరామః

మ. అరుణాంభోరుహనేత్రుఁడై శతసహస్రాదిత్యసంకాశుఁడై
సురయోగీంద్రమునీంద్రకంటకు దశాస్యున్ ద్రుంచిచిత్రాంగుఁడై
ధరణిన్ గార్ముకమూనిబాణమొకచేతన్ ద్రిప్పుచున్ నన్ను తా
మరనాథుండుజయాభిరాముఁడగు రామస్వామినన్ బ్రోవుతన్. ౫౦

తా॥ ఎఱ్ఱనిపద్మంబులవంటి నేత్రంబులును వేలకొలదిసూర్య కాంతికలవాడై దేవతలకు సాధులకుమునులకు కంటకుడయిన రావణుని చంపిధనస్సుపూని బాణమొకచేతతిప్పుచు సమరనాదంబుచేయురాముడు నన్ను బ్రోచెడిని. 50

మూ. సాకేతేస్వనికేతనేసురతరోర్మూలేలసద్వేదికే
హైమేరత్నమయందధానమపరం హస్తాంబుజంజానుని
సీతాంపార్శ్వగతాంసరోవరకరాం విద్యున్నిభాంరాఘవం
పశ్యంతంపరిపూర్ణచంద్రవదనం భాస్వత్కిరీటంభజే. ౫౧

మ. ప్రకటాయోధ్యనుచందనాంతికమునన్ రత్నోజ్జ్వలద్గేహమం
దకలంకంబగువేదికన్ మణికిరీటాలంకృతుండై సము
త్సుకతన్ జానువుమీదహస్తమిడి విద్యుద్భాసిపంకేరుహాం
తరతన్ మైథిలిపార్శ్వమందుగను సీతారాముభావించెదన్. ౫౧

తా॥ అయోధ్యలో చందనాంతికంబున రత్నోజ్జ్వలంబగు గేహంబున నకలంకంబగు వేదికపయిని మణికిరీటాలంకృతుండై యుత్సాహంబున మోకాలిపై హస్తంబు నిడుకొని సీతాపార్శ్వమునందు చరించుచుండ కాంతించు రాముని సదా స్మరింతును. 51

మూ. విద్రుద్వర్ణోపమాంగీం వికచదళముఖీం విద్రుమాబాధరోష్ఠీం
వేదండోద్ధతకుంభప్రతికుచయుగళాం వేదిమధ్యావతంసాంసాం
శ్యామాంసంపుల్లపద్మచ్ఛదంనిభనయనాంచారుహంసాంసువా
సీతాంశ్రీరామదేవీం శ్రితజనవరదాం చింతయేనంతమూర్తిం.

మ. తతసంపుల్లసరోజనేత్రిహారి వేదండాభకుంభస్తనిన్
శ్రితచింతామణివిద్రుమోష్ఠినవరాజీవాననన్ జంచల

ద్యుతిగాత్రీఁ హారిరాజమధ్యనిగమస్తోత్రాద్యుతాకారభా
సితనుస్స్యామసునాసికన్ గొలిచెదన్ శ్రీరామదేవిన్ మదిన్. ౫౨

తా॥ సంపుల్లసరోజనేత్రియు వికచకమలముఖియు విద్రుమబింబాధరోష్ఠియు వేదండాభకుంభస్తనియు రాజీవాననయు సింహమధ్యమువంటి మధ్యముకలదియు తెల్లనగునాసికయుగల రామచంద్రమూర్తి భార్యయగుసీతను గొలుతును. 52

మూ. మాణిక్యమంజీరపదారవిందాం రామార్యవత్ఫుల్లముఖారవిందాం
భక్తప్రదాతృత్వకరారవిందాం । దేవీంభజే రాఘవవల్లభాం తాం.

చ. అనుపమరామహామువికచానన పంకజదోత్నరత్నకాం
చననవనూపురాంఘ్రినవసారస యుగ్మనిజాశ్రితేచ్ఛదా
ననవకరాంబుజాతసురగుణ ప్రకరాంబుధియామదేవి నె
మ్మనమునవిష్టసిద్ధికిసమాహితబుద్ధిఁదలంతునెంతయున్. ౫౩

తా॥ మాణిక్యముద్ధ్వనిచేభాసమానమగు పదారవిందంబులును ఎఱ్ఱనిపద్మమువలెవికసించిన మొగంబును కలిగిభక్తులకుదాతృత్వమునుచేయుహస్తపద్మంబులుకలవాడును నగురామునిభార్యయగుసీతను స్మరింతును. 53

మూ. జయతువిజయకారీ జానకీమోదకారీ
తపనకులవిహారీ దండకారణ్యచారీ
దశవదనకుఠారీ దైత్యవిచ్ఛేదకారీ
మణిమకుటధారీ చండకోదండధారీ. ౫౪

ఉ. ధారుణిజామనుతోషకరు దామరసాప్తకుల ప్రదీపకున్
ఘోరనిశాచరాంబురుహ కుంజరుఁడచ్యుతుదండకాటవీ
చారుతరప్రచారుధృత చాపుదశాననమర్దనున్ మణి
స్ఫారకిరీటధారిరఘుసత్తముడుద్విజయప్రదుండగున్. ౫౪

తా॥ సర్వదావిజయకారియుజానకికిసంతోషకారియు సూర్యకుల విహారియుదండకారణ్యసంచారియు రాక్షసనాశంకరుండును మణిమ

కుటదాత్రీయుతుండును చండకోదండధారియునగు రామునకు జయంబ
గుగాక:— 54

మూ. చేతస్థితంచింతితచింతనీయం। చింతాహరరచింతితపారిజాతం [మం
అచింతనీయంబహుచింతయేహం। త్వామేవరామం భువనాభిరా

మ. సకలాత్మస్థితు సర్వచింతుతు నిదానప్రాంగణాప్రాంత్య క
ల్పకమున్ శౌరినచింత్యునచ్యుతుఁబరబ్రహ్మంబుఁజింతాహరున్
బ్రకటానందకరున్ బరాత్పరుఁబరురాముగ్ ఘనశ్యాముఁమది దా
రకనామున్ రవిగోటిరామతుది నశ్రాంతంబుఁ జింతించెదన్.

తా॥ సర్వచింతింతుండును చింతను హరించువాడును చింతిత
పారిజాతుండును నచింతనీయుండును భువనాభిరాముండును చేతస్థితుం
డును నగురాముని సదా స్మరింతును. 55

మూ. సాకేతేశరదిందుకుందధవళే సౌధేమహామంటపే
పర్యస్తాగరుధూపధూపమండలే కర్పూరదీపోజ్జ్వలే
సుగ్రీవాంగద వాయుపుత్రసహితం సౌమిత్రిణాసేవితం
లీలామానుషవిగ్రహం రఘుపతిం రామంభజేశ్యామలం. ౫౬

మ. ఘనసాకేతమునందుఁగుంద సుమరాకాచంద్రదీప్తంబు వా
సదిలన్ జెన్నగధూపధూమనిభిచ్ఛాదంబు కర్పూర దీ
పనిరూఢంబగు సౌధమంటపమునన్ భ్రాతల్ కవుల్ గొల్వమిం
చిన లీలామనుజాకృతింబరగు శ్రీరాముఁజింతించెదన్. ౫౬

తా॥ సాకేతపురంబునందు తెల్లని మేడయందుమహామండపమున
కర్పూరాగరుధూపంబులతోను దీపంబులతోను నిండియుండి సోదరు
లును కవులును గొల్చిలీలకుమనుష్యరూపంబును దాల్చివెలుంగు శ్రీ
రాముని నుతింతును. 56

మూ. రామఃపితా రాఘవఏవమాతా
రామైవబంధుశ్చ సఖాసఖీవా

రామోగురుర్మే పరమంచదైవం
రామంవినానాన్య మహంస్మరామి. ౫౭

మ. రాముడుతండ్రిమజ్జనని రాముడెబంధుఁడు రామచంద్రుడే
రాముఁడుమిత్రుఁడున్ గురుఁడు రాఘవుడే పరదైవతంబగున్
రాముఁడెనాకుదిక్కెపుడు రామునిగొల్చెద సంతసంబు శ్రీ
రామునిదప్ప నన్యులనిరంతరమెంచదలంపనెమ్మదిన్. ౫౭

తా॥ రాముడేనాకుతండ్రి. రాముడేనాకుతల్లి. రాముడేనాకుబంధువు. అతడేస్నేహితుఁడు. అతడేనాకుగురుడు. అతడేదేవుడు. రాముని తప్ప యితరదైవములను నేస్మరింపను. 57

మూ. యాకృపామునిసంత్రాణే యాకృపాపినాయకే
యావిభీషణరక్షాయాం నారామమదీయతాం. ౫౮

ఉ. ఏదయవల్లతాపసుల నేలితొవానరశేఖరాళిపై
నేదయగల్గియుండునోరహిఁ దశకంధరసోదరావనం
బేదయవల్లనయ్యెనమనిప్పుడు నాదయ బ్రోవుమయ్య దా
మోదరరామరాఘవ సముజ్జ్వలభూషణ భక్తపోషణా. ౫౮

తా॥ ఓరామా ! ఏదయనుచూపి నీవుమునులనుకాపాడి వానరులనురక్షించి విభీషణునకభయమొసంగి దేవతలమెప్పుపొందితివో అట్టి దయనే నాయందుచూపుము. 58

మూ. దయానిధేరాఘవరామచంద్ర నిరస్యపాపానిమమాతులానిత్వయ్యేనభక్తింసుదృఢాంప్రయచ్ఛసైనవప్రసూతాహ్యఖిలావభిష్టాన్

ఉ. ప్రకటదయానిధీవరదరాఘవరామమదీయకల్మష
ప్రకరముల్లెల్లబాపి తమపాదసరోజములందుభక్తిమా
మకహృదయంబునందునమానములేకయొసంగుమయ్య నే
మకులకభీష్టసంపదలవారిగసంభవమందునెప్పుడున్. ౫౯

తా॥ ఓరాఘవా ! నమసపాపంబులను హరించునదియు నీదయం

దుర్దృఢమైనభక్తిని నెంకొల్పునదియునగు నీయందలిమమకారమును నా
హృదయమందు నిలుచునట్లు చేయుము. 59

శ్లో॥ అక్షీణబాణతూణీర సమారూఢికకార్ముకః
దశగ్రీవశిరోహంతా శ్రీరామశ్శరణంమమ
శ్రీరామమేత్వంహిపితాచమాతా
శ్రీరామమేత్వంహిసుహృచ్చబంధుః
శ్రీరామమేత్వంగురుశ్చగోష్ఠి
శ్రీరామమేత్వంహిసమస్తమేవ. ౬౦

ఉ. అక్షయబాణతూణధరుఁడై గుణచాపముపిక్కటిల్లగా
రాక్షసరాట్టలంబులుగరుక్కునద్రుంచిననీవెదిక్కునం
రక్షకుఁడుగురుండును వరప్రభుఁడంబయు తండ్రిదాతయున్
పక్షము భ్రాతయున్ సఖుఁడు బంధుఁడుసర్వమునీవెరాఘవా. ౬౦

తా॥ అక్షయంబులగు బాణంబులను అంబులపొదులను ధరించినధనస్సుకలిగి రావణుని శిరంబులను నఱికిన శ్రీరామచంద్రుఁడే నాకురక్షకుడు. రాముఁడే నాతండ్రి. రాముఁడేనాతల్లి. అతఁడేబంధువు. అతఁడేస్నేహితుఁడు. అతఁడేగురుఁడు. అతఁడేనాకుసర్వము. 60

మూ. పటుతరజలదధ్వానమాదాయచాపం
పవనజవనవేగంబాణమాకృష్యతూణాత్
అభయవచనదాయీ సానుజస్సర్వతోమే
రణహరదనుజేంద్రో రామచంద్రస్సహాయః. ౬౧

మ. జలదధ్వానసమానఘోరనినదజాయుక్తచాపంబునన్
జ్వలనాప్తోజ్జ్వలవేగబాణమువడిన్ సంధించిదృష్టించిదో
ర్బలుపౌలస్త్యువధించినిర్భయునిగాభక్తాళిగావించి దా
పలసౌమిత్రి జెలంగ జెన్నఘురఘుస్వామేసహాయంబగున్. ౬౧

తా॥ మేఘగర్జనముతోసమానమైన ధ్వనికలధనువునందువాయువేగమును మించినవేగముకల బాణమునుధరించి శత్రువులకు గూడ

నభయంబు నొసంగుచుసోదరులతో కూడినవాడైన రాముడేనాకెల్లప్పుడును శరణ్యుడు. 61

మూ. కౌసల్యాలసదాలవాలజనితస్సీతాలతాలింగితః
సిక్తంపఙ్క్తిరథేనసోదరమహాశాఖాభిరత్యున్నతః
రక్షస్తీక్ష్ణనిదాఘపాటనపటుచ్ఛాయాభిరానందకృ
ద్యస్మద్వాంఛితసత్ఫలానిభవతు శ్రీరామకల్పద్రుమః. ౬౨

శా. కౌసల్యాలసదాలవాలమిథిలాకన్యాలతాయుక్తముం
దాసాసక్తమునాజిపోషితముసోదర్యప్రశాఖంబుర
క్షస్సాంద్రానునిదాఘతప్తజనరక్షాదక్షిణాక్షీణ ఛా
యాసంపన్నము రామకల్పతరువిష్టార్థంబు మాకీవుతన్. ౬౨

తా॥ సీతాదేవియనుతీగతోకూడినదియు కౌసల్యయనుపాదునందుపుట్టినదియు దశరథునిచే తడుపబడినదియు సోదరులనుశాఖలతో కూడినదియునగురామకల్పతరువు నాకుసంపదాదులనొసంగి కాపాడుగాక. 62

మూ. నిగమశిశిరత్నం నిత్యమాశాస్యరత్నం
జననుతనృపరత్నం జానకీరూపరత్నం
భువనవలయరత్నం భూమిజామేకరత్నం
రఘుకులవరరత్నం పాతుమాం రామరత్నం. ౬౩

మ. నిగమాంతోజ్జ్వలరత్నసూర్యనుచమాణిక్యంబుసీతాపతీ
సుగుణప్రాంచితరత్నమర్కకులభాస్వద్దివ్యసద్రత్నముం
జగదత్యద్భుతరత్నమున్ సకలరాజాస్థానరత్నంబు స
ర్వగతంబౌరఘురామరత్నమునికిన్ రక్షించునశ్రాంతమున్. ౬౩

తా॥ వేదంబులచే పొగడబడునదియు జనులచేపొగడదగినరాజరత్నంబును సీతారూపరత్నంబును భూమికంతకురత్నంబును రఘుకులంబునకు రత్నంబునునగు రామరత్నమునన్ను సదాకాపాడుగాక. 63

మూ. విశాలనేత్రం పరిపూర్ణగాత్రం
సీతాకళత్రం సురవైరిజైత్రం
కారుణ్యపాత్రం జగతఃపవిత్ర
శ్రీరామరత్నం ప్రణతోస్మినిత్యం. ౬౪

చ. వికసితపుండరీకదళవిశ్రుతనేత్రు సురారిజైత్రు సే
వకనుతిపాత్రు నీలఘనవాసరత్నవిరాజగాత్రు తా
రకుకమలాకళత్రు త్రిపురవ్రికటాసురజైత్రమిత్రునిన్
సకలజగత్పవిత్రు రఘుసత్తమరత్నము నాశ్రయించెదన్. ౬౪

తా॥ విశాలమగు కన్నులును చక్కని శరీరంబును కలిగి సీత భార్యగా గలిగి రాక్షసులకు శత్రువై దయకు సముద్రుడయి సమస్త జగంబులను బవిత్రంబుచేయు రామరత్నంబునకు సదానమస్కరింతును.

మూ. శ్రీరామచంద్రశ్శ్రితపారిజాత
స్సమస్తకల్యాణగుణాభిరామః
సీతాముఖాంభోరుహచంచరీకో
నిరంతరంమంగళమాతనోతు
ఇందీవరశ్యామపుండరీకనిభేక్షణః
ధృతకోదండతూణీరోరామఏవగతిరమ్మ. ౬౫

మ. శ్రితమందారుడు సర్వశోభనగుణశ్రీరాముడానందదం
చితసీతావదనాబ్జషట్పదము రాజీవాయతాక్షుండు మా
నితతూణీరధనుర్ధతుండు పరుడున్ నీలోత్పలాంభోదశో
భితుడవు రాముడు మాకుదిక్కయి శుభంబేనిచ్చలిచ్చుంగృపన్. ౬౫

తా॥ ఆశ్రితులకు కల్పతరువును సమస్తగుణంబులచే మనోహరుండును సీత ముఖపద్మంబునకు తుమ్మెదయు తెల్లతామరలవంటి నేత్రములును కలిగి నిరంతరము ధనుర్ధరుడయి యుండు రామునకు వందనము.

మూ. ఇచ్ఛామోహిమహాబాహుం రగురంబమహాబలం
గజేంద్రమహతాయాంతం రామంఛత్రావృతాననం. ౬౬

మ. అనయుంబుర్గతినీవెయంచుమతిమోహభ్రాంతినొందించునా
ఘనబాహాబలుపుండరీకధరు మేఘశ్యామునాజానుబా
హునగోత్తున్నతగరాజ్ఞమనుసరోర్వోత్కృష్టురామున్సనం
దనగమ్యున్ రఘువీరునేనెదుటసందర్శింతుహర్షంబునన్. ౬౬

తా॥ ఘనబాహుబలుండును మేఘశ్యాముండును మోకాలివ
ఱకు వ్రేలాడు చేతులు కలవాడును సర్వగుణంబులచే నుత్కృష్టుండును
నగురఘురాముని సంతోషమున నేసేవింతును. 66

శ్లో॥ రామోనామబభూవహుంతదబలా సీతేతిహుంతౌపితు
ర్వాచాపంచవటీవనేవిరహతస్తామాహరద్రావణః
నిద్రార్థంజననీకథామితిహరేహుంకారతశ్శృణ్వత
స్సౌమిత్రేక్వధనుర్ధనురితివ్యగ్రాగిరఃపాతునః. ౬౭

మ. తనయున్నిద్దురబుచ్చుతల్లిబలికెంధాత్రీస్థలిన్ రాఘవుం
డనజెన్నొందినభార్యగాదశరథుండంపన్వనింజేరసీ
తనుగొంపోయెదశాస్యుడన్నవినినంతన్ వ్యగ్రుడై లక్ష్మణా
ధనువుందెమ్మనుబాలరామునికటూక్తంబుల్ ననున్ బ్రోవుతన్. ౬౭

తా॥ కొమారునినిద్రబుచ్చుటకు తల్లిఅనగనగానొక రాముడని
యు నతనిభార్యసీతయనియు వారిద్దరును పంచవటీక్షేత్రంబున దశరథు
ని యానతిచే నుండరావణుండను రాక్షసుడుదానిని హరించెను. వాడు
నిద్రనిమిత్తమై చెప్పుయాకథనువినుచు హఠాత్తుగాలేచి లక్ష్మణా నా
ధనువు నిటు తెమ్మను రామునిమాటలు నన్నురక్షించును. 67

శ్లో॥ శ్రీరామచంద్రేతిదయాపరేతి।భక్తప్రియేతిభవబంధనమోచకేతి
నాథేతినాగశయనేతిసదాస్తువన్తం।మాంపాహిభీతమవిశంకృపణ
జ్వృతఘ్నం. ౬౮

చ. హరిరఘురామచంద్రుఁడుదయాపరుఁడాశ్రితవత్సలుండు దు
స్తరభవబంధమోచనుడు సర్వశయానుడువిశ్వనాథు డం

చరసినిరంతరంబుహృదయంబున నెంచగనెంతవాఁడ ము
ష్కరుఁడమలుబ్ధుఁడన్ దురితకర్ముఁడ బ్రోవుము రామరాఘవా. ౬౮

తా॥ ఓదయాపరుడా! శ్రీరామచంద్రుడా! భక్తప్రియుడా! సంసారబంధనమును నాశనమును జేయువాడా! శేషశాయీ! రామా! అనిసదాస్తోత్రముచేయు నన్ను కాపాడుము. 68

శ్లో॥ రామచంద్రచరితామృతపానం । సోమపానశతకోటిసమానం
సోమపాం శ్రితకోటిభిరేవ । జన్మనేతిరఘునాయకనామ్నా. ౬౯

చ. అరయఁగరామచంద్రచరితామృతపానసమానతఁగన్
గురుతరసోమపానశతకోటులుతద్విధసోమపాని
ర్భరులకుజన్మలుండువు రామసమాఖ్యనిరంతరంబు ను
స్మరతజపించువారల జేకురనేరవుజన్మకర్మముల్. ౬౯

తా॥ విచారింపగానూఱుయాగంబులోనర్చితద్యాగంబులందు ద్రావెడిసోమపానంబులకు రామచరిత్రమను అమృతపానముసమానమగును. ఆసోమపానముచేసినవారికి జన్మలున్నవి కానియీయమృతమును ద్రావినవారికిజన్మలులేవు. 69

శ్లో॥ రామరామదయాసింధో రావణారేజగత్పతే
త్వత్పాదకమలాసక్తిర్భవేజ్జన్మజన్మని ౭౦

చ. హరిహరిరామరామకరుణాంబునిధీజగదేకనాథదా
శరథిదశాననాద్రికులిశాయుధమామకవిన్నపంబునా
దరమునచిత్తగింపుక్రమతన్ భువిజన్మములెన్నిగల్గినన్
సరసభవత్పదాంబుజరజఃకణసేవయొనర్చునట్లుగన్. ౭౦

తా॥ ఓదయాసముద్రుడా! రావణువిరోధీ! జగంబులకు ప్రభువా! రామచంద్రా! ప్రతిజన్మయందును నాకునీపాదంబులందు భక్తి కుదురునట్లుగా చేయుము. 70

శ్లో॥ శ్రీరాఘవంరామచంద్రం రావణారింరమాపతిం
రాజీవలోచనంరామం తంవందేరఘునాయకం

ఉ. శ్రీరఘురామచంద్రునకుశ్రీకరమూర్తికిరావణారికిన్
శ్రీరమణీమణీపతికిసేవితయోగిహృదబ్జవాసికిన్
సారసపత్రనేత్రునకుసన్నుతమానిసుపర్వకోటికిన్
శౌరికిరాఘవేంద్రునకుసంతతమేనునమస్కరింతెదన్. ౭౧

తా॥ రావణునకు విరోధియులక్ష్మీపతియు రాజీవలోచనుండును రఘుకులమునుద్ధరించినవాఁడునునగురామచంద్రునకునమస్కరింతును. 71

శ్లో॥ యత్పాదపంకజరజశ్శ్రుతిభిర్విమృగ్యం
యన్నాభిపంకజభవఃకమలాసనస్స్యాత్
యన్నామసారరసికోభగవాన్ పురారి
స్తంరామచంద్రమనిశంహృదిభావయామి. ౭౨

ఉ. ఎవ్వనిపాదపద్మరజమెల్లశ్రుతుల్వెదకంగనేరకుం
డెవ్వనినాభికంజమున నేర్పడసంభవమొందెగీర్వరుం
డెవ్వనినామసారముభజించిబుధాగ్రణియయ్యెశంకరుం
డవ్విభురామభూధవునహర్నిశము న్మదిసంస్మరింతెదన్. ౭౨

తా॥ సమస్త వేదంబులుకూడ నెవని పాదరజంబును వెదకిగన జాలవోయెవని బొడ్డునందలిపద్మంబున బ్రహ్మజనించెనో, భగవంతుఁడైనశివుడు యెవనినామమునందలితత్వమో యారామచంద్రునిమనం బునసదాస్మరింతును. 72

శ్లో॥ యస్యావతాచరితానివిరించిలోకే
గాయంతినారదముఖాభవపద్మజాద్యాః
ఆనందజాశ్రుపరిషిక్తకుచాగ్రసీమా
వాగీశ్వరీచతమహంశరణంప్రపద్యే. ౭౩

మ. ప్రకటంబైనవిరించిలోకముననేభవ్యాత్మునిదివ్యావతా
రకథల్కీర్తనజేతురబ్జభవశర్వాణీశ ముఖ్యామర

ప్రకరంబార్యులునారదాములునుగీర్వాచూమహానందబా
వ్యకణార్ద్రి న్తనయైస్మరించు నెపుడాత్మారామేశు సేవించెదన్. 23

తా॥ నారదాదిమహామునులు యెవనిచరిత్రంబును బ్రహ్మలోకమునందిరంతరమును గానముచేయుదురో, బ్రహ్మరుద్రాదిదేవతలు నిత్యమును వినుచుందురో సరస్వతిస్మరించుచుండునో యీరామచరితంబును రాముడును నాకురక్షకులు. 73

శ్లో॥ జాతిభ్రష్టోపిపాపీపరధనపరదారేషునిత్యోద్యతోవా
స్త్రీయాబ్రహ్మఘ్నమాతాపితృవధనిరతోయోగిబృందాపకారీ
ధ్యాయంకర్ణామృతంయః పఠతిహిసతతంరామచంద్రస్యభక్తః
యోగీంద్రైరప్యలభ్యంపదమపిలభతే సర్వదేవైశ్చసేవ్యం. 24

మ. పరబామాపరవిత్తసంగ్రహుండువిప్రఘ్నుండుచోరుఁడు దు
స్తరపాపాత్ముకుమాతృపితృహుంకువంశభ్రష్టుడార్యోత్తమో
త్కరనిందాస్పదుడైనచోనియతుడై కర్ణామృతంబు పఠిం
పరహో యోగులకందరానిపదముం ప్రాప్తించుగాథంబుగాన్. 24

తా॥ జాతినుంచి తరిమివేయబడినవాడు బ్రహ్మహత్యాది పాపంబులను జేసినవాడును పరధనంబును పరభార్యలను దొంగిలించినవాడును చోరుండును బ్రాహ్మణులనుశిశువులను గర్భిణీస్త్రీలను జంపినవాడునుతల్లిదండ్రులను చంపినవాడును యోగులకపకారంబుచేయువాడును రామచంద్రుని చరిత్రమునుపఠించినచో వాడుగొప్పతపశ్శాలురగు యోగులకందరాని రామసాయుజ్యమును పొందును. 74

మ. శివసామ్యుండగునాదిశంకరులుమున్ శ్రీరామకర్ణామృతం
బవనింపంస్కృతమేర్పరించెనది మోక్షాపేక్షచేకూరు వం
శవరాబ్ధిచంద్రుప్రసిద్ధకవినే శ్రద్ధందెనుంగించి రా
ఘునపూదండగనిచ్చినాడగొనుమా కల్పంబుగాసత్కృపన్. 25

మాలిని. వనదనిభశరీరా వర్ణితామర్త్యవారా
కనకశిఖరధీరా కంధిగర్వాపహారా

దనుజఘనసమీరా ధాత్రిజాచిత్తచోరా
మునిజనసువిచారా మోక్షలక్ష్మీవిహారా.

గద్యరూపమగు, మత్తేభవృత్తము.

ఇది శ్రీరామపదారవిందమకరందేచ్ఛాత్మసన్మత్తష
ట్పదవిజ్ఞానపవాబ్జరేణుపటల ప్రాప్తోత్తమాంగోలస
న్ముదితాంతఃకరణుండు సిద్ధకవిమాన్యుండై నరామావనీ
శదయాలోకనఁజెప్పెమూఁడవగునాశ్వాసంబభిష్టాప్తికిన్.

తృతీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీరామకర్ణామృతము.

చతుర్థాశ్వాసము.

శ్లో॥ శ్రీరామంజనకాత్మజాకుచతటీ శ్రీగంధపంకోల్లస
ద్వక్షోనిధిముదారమాశ్రితముని ప్రాచుర్యవత్కల్పకం
బ్రహ్మేశానముఖాసురస్తుదనుజం బ్రహ్మాండభాండాధిపం
వందేకోసలకన్యకాసుతమహం వారాశిగర్వాపహం. ౧

శా. శ్రీసీతాకుచకుంభవిశ్రుతలస చ్ఛ్రీచందనాలంకృతున్
కౌసల్యాత్మజుమౌనికల్పము శ్రీకంఠాబ్జభూముఖ్యగో
దానస్తోత్రుసముద్రగర్వహరణున్ బ్రహ్మాండభాండాధిపున్
రాసూమనువితీర్ణజన్మరహితున్ రామప్రభున్ గొల్చెదన్. ౧

తా॥ సీతాదేవికుచంబులందలి గంధంబుచే ప్రకాశించు వక్షస్థలంబుకలిగి మునులచే నాశ్రయింపబడుచు బ్రహ్మరుద్రాదులచే పొగడబడుచు సముద్రము గర్వమణచిన కౌసల్యాదేవి పుత్రుడగు రామునికి వందనము. 1

శ్లో॥ సాకేతేమణినిర్మితే ప్రవిలసత్సౌధాయుతానాంశతే
అంతర్గేహమతీతభానునిలయే చంచత్పతాకోజ్జ్వలే
హార్మ్యేభర్మ్యఘృణాం ఘనా ఘుసరవద్ఘుట్టాశతైరావృతే
డోలాకల్పవిహారిణం రఘుపతిం సీతాసమేతం భజే. ౨

మ. తత్ర ప్రత్యగ్రమణీశతాశతాయుతలసత్సౌధప్రయాపోపశో
భితసాకేతమునన్ పతాకయుతమై బెంపొందునంతర్గృహ

స్థితచారువిశాకరఘుంటికారవయుతశ్రీడోలికాశయ్యపై
క్షితిపుత్రీయుతకేళీజెన్నలగునా శ్రీరామునేవించెదన్. ౧

తా॥ అనేకంబులయిన మాణిక్యంబులచే నిర్మించిన మేడలతో నిండిన సాకేతపురంబునందు చలించు జండాలచే ప్రకాశించు నొక దివ్యసౌధంబున ఘుణఘుణమని ధ్వనిచేయు తూగుటుయ్యెలవయినుండు రామచంద్రుని నేగొలుతును. 2

శ్లో॥ సాకేతేసౌధబద్ధధ్వజశతమహితేరాజమార్గేవిశాలే
ఘంటారావైరుపేతేకనకకుథయుగేగంధవాగేవసంతం
విద్యాకల్పోజ్జ్వలాంగం రథగజతురగైరావృతంసుప్రసన్నం
రామంశ్వేతాతపత్రావృతముఖకమలం చింతయామ్యంతరంగే. 3

మ. సరసంబై శతకోటికేళివనలసత్సౌధాళిసాకేత స
త్స్ఫురితఘంటాపథమార్గమందున మణీభూషాంచితుండైన లం
కరణేభేంద్రమునెక్కినైజతురంగంబుల్ ప్రవేష్టింప వి
స్ఫురితచ్ఛత్రసముజ్జ్వలుండయిన రాముంగొల్తునాత్మస్థితున్. 3

తా॥ సరసంబయి నూఱంచులుకల మణివికారంబులగు సౌధంబులచే నొప్పు నయోధ్యలో ఘంటాపథమార్గమునందు మాణిక్యభూషణంబుల ధరియించి రథగజతురగవ్రాతులు వెంటనుండ నొకభద్రగజంబునెక్కి ఛత్రచామరాదులచే సోదరులు సేవచేయుచుండ వెలుగొందురాముని నేనుసదా భజింతును. 3

మా. సాకేతేమణికోటిభిన్నఖచితే దివ్యాంబరాలంకృతే
హేమస్తంభసహస్రకోటిఘటితే తారాపథాత్యున్నతే
రమ్యస్వర్ణమయేవిచిత్రభవనే దివ్యంతరిక్షేముదా
రామంస్మేరముఖాంబుజంరఘుపతిం సీతాసమేతంభజే. ౪

మ. ప్రకటాయోధ్యమనూత్నరత్నమయమై రమ్యంబునై తారకా
నికరాత్యున్నతమైసౌవర్ణమణిసందీప్తాయుతస్తంభ వ

త్సుకరంబై విమలాంబరోజ్జ్వలితహారా చోద్యాలయావాసుడై
సలకత్రుండుదరస్మితాస్యుడగునా క్ష్మాజేశుసేవించెదన్. ౪

తా॥ నూత్నరత్నమయంబయి రమ్యంబయి నక్షత్రగణంబుల కంటునంతటి పొడుగయి బంగారమునందు. రత్నములను స్థాపించినస్తంభంబులచే నిండినదయిన మేడయందు సీతాదేవితోకూడ చిరునవ్వు మొగంబున వెలయు కాంతించు రాముని సేవింతును. 4

శ్లో॥ సాకేతేమణితోరణాంచితలసద్వీథీశతప్రాంగణే
సానందంభరతాదిభిస్సహచరై రత్యంతమోదాపరైః
క్రీడంతంమణికందుకైః కరగతై రన్యోన్యమత్యుజ్జ్వలైః
పౌరస్త్రీనయనోత్సవైః ప్రతిదినం పూజ్యంభజేరాఘవం. ౫

మ. తతసాకేతపురంబునందు మణిసంతానస్ఫురత్తోరణాం
చితవీథీశతచత్వరంబుదమణి శ్రేష్ఠోజ్జ్వలత్కందుక
స్థితహస్తుండయిసోదరాదియుతుడై స్త్రీచాలనేత్రోత్సవా
ర్చితుడయినిత్యము క్రీడలన్మెలగు నశ్రీరాముసేవించెదన్. ౫

తా॥ అయోధ్యయందు మాణిక్యముతో నిండినతోరణంబులు గలవీథులందు చేతులందు మణివికారంబులయిన బంతులను బట్టుకొని సోదరులతోగూడ స్త్రీలుమోహంబున జూచుచుండ నాటలనాడు రామునిస్మరింతును. 5

శ్లో॥ సాకేతేకనకాద్రిశృంగఘటితేకల్పద్రుమైరావృతే
వైడూర్యాదిమణీంద్రకాంతిటితే దేవేంద్రనీలోజ్జ్వలే
కుట్యంతంమణినాయకం మణిగృహే మాణిక్యపీఠేభజే
పుత్రౌమన్మథసుందరాకుశలవౌ సంసేవంపాదాదిహా. ౬

మ. ప్రకటాయోధ్యనుమేరుశృంగనిభమైభవ్యామరానోకహ
ప్రకరప్రావృతమైమణిస్థగితమైరంజిల్లుసద్మంబునం

దకలంకంబగురత్నపీఠసుమశస్త్రాకారులైనట్టిపు
త్రకయుగ్మార్చితపాదపద్ముఁడగు శ్రీరామాధీపుఁగొల్చెదన్.

తా॥ సాకేతనగరంబున మేరుపర్వతముయొక్క శిఖరంబులతో సమమయి యనేకములయిన మందారాదివృక్షములతో నిండి ప్రకాశించుగృహంబున రత్నపీఠంబునందు మన్మథావతారంబులగు కుశలవులను యిద్దరకుమారులచే సేవింపబడుచునుండు రాముని గొలిచెదను. 6

మూ. సాకేతేపనసీకరార్చితలసత్కస్తూరికాసుందరే
మౌక్తికజాలకంశశనిభం స్వర్ణాంకితింవర్తులం
చూడాలంబమనోజ్ఞహారకలితం బిభ్రాణమత్యుజ్జ్వలం
రామంకోసలపుత్రికావరయుతం సీతాసమేతంభజే. ౭

మ. నుదుటన్ కస్తురిబొట్టుతల్లియును సన్ముక్తాలలామంబుప
ర్వదినె దూజ్జ్వలమైనువర్ణ మయమైరంజిల్లసాకేత స
త్సదనుండై రమణీయహారధృతుడై స్వస్థానుడై భక్తలో
కదయాళుండగుకౌసలేయుగొలుతున్ లక్ష్మీశురామప్రభున్. ౭

తా॥ తల్లినుదుట కస్తూరిబొట్టుగాబెట్టి మెడలోహారంబులను వేసి ముద్దిడిపంపగా చంద్రునివలె ప్రకాశింపుచు సాకేతనగరవీథులందు షికారుచేయు రామునిభజింతును. 7

మూ. సాకేతేసరయూజలేతివిమలే ప్రోత్ఫుల్లపద్మాంకితే
దివ్యశ్రీశతకోటినృత్యరుచిరే స్వర్గాపగాసుందరే
పశ్యంతీషుసురాంగనాసుశపథం క్రీడంతముర్వీసుతాం
బాహుభ్యాంవిమలోదకేనరుచిరం సీతాసమేతంభజే. ౮

మ. అమలంబై కవిచాబ్జమై నిఖిజకన్యాజాలలీలార్హమై
యమరద్వీపవతీసమానసరయూప్రోదిస్సురస్త్రీసమూ

హాములుంగాంచసభార్యుఁడై కరములం దంభోవిహారంబు చి
త్తమురంజిల్లగ జేయు రాఘవున యోధ్యానాథు సేవించెదన్. ౮

తా॥ అయోధ్యలో పద్మములచే సుందరమయి గంగానదివలె సుందరమయిన నదీజలంబునందు సీతతోకూడినవాడయి దేవతలుచూచుచుండ జలకేళిందేలు రామునిసేవింతును. 8

మా. కదాసురతరుస్థలేకనకమంటపేపుష్పగే
వరాననముపేయుషం వసుదళారవిందోజ్జ్వలే
కరేణహృదయస్యకృశాకలితముద్రచిన్ముద్రికా
మమస్ఫురతువాసనామనసిద్ధవీసనా.

మ. ఒకకాలంబునకల్పశాఖికడ జెన్నొప్పారుసౌవర్ణర
త్నకసన్మందిరమధ్య హేమదళపద్మభ్రాజితంబైన పు
ష్పకమధ్యంబునరత్నపీఠనిజవక్షస్న్యస్తహస్తుండు తా
రకచిన్ముద్రకరాంబుజుండువిబుధారాధ్యుండువీరాసనుం
డకలంకుండగు రామచంద్రుండుమదీయాత్మస్థలిన్ భాసిలున్. ౯

తా॥ ఒకకాలంబునందు కల్పశాఖికడ సువర్ణరత్నపీఠంబున బంగారుపద్మదళ మధ్యంబున పుష్పకమునందు సింహాపీఠంబున హస్తంబునుంచుకొని దేవతలచే నారాధింపబడువాడగు రాముని స్మరింతును. 9

శ్లో॥ నదీరమణబంధనంబుబిరుతామదారంధనం
జితద్విహితరంధనం సకలకామనిష్యందనం
విలిప్తహరిచందనం వినుతయాతసంక్రందనం
భజామి రఘునందనం పవననందనస్యందనం॥ ౧౦

ఉ. చందనచర్చితుండు రఘునత్తము డంబుధిబంధనుండుసం
క్రందనవందితుండు పవిత్రరాజయుదారథనుండు సంతతా
నందుఁడుగంధవాహనప్రియనందనవాహనుడిష్టదాయిపౌ
రందరనీలకర్ణుడగు రామపదాబ్జము లాశ్రయించెదన్. ౧౦

తా॥ సముద్రమును బంధించినవాడును దేవేంద్రునకు వందనీ
యుండును హరిచందనము బూసికొనినవాడును జగంబులకు మేలుచే
యువాడును హనుమంతునిపై నెక్కి విహరించువాడును నగు రాముని
భజింతును. 10

శ్లో॥ రక్తాంభోరుహలోచనంకువలయశ్యామంకపోలంధనుః
కోటిన్యస్తకరాంబుజంధృతతనుత్రాణంజటామండితం
జేతారంఖరభూషణత్రిశిరసామాబంధగోధాంగులీ
త్రాణంమార్గణపూర్ణతూణయుగలంకోదండరామంభజే. ౧౧

మ. శరసంపూర్ణనిషంగియైకవచియై శ్యామాంగుడై విశ్వసృ
ద్గురుడై శోణసరోజనేత్రయుతుడై గోధాంగులిత్రాణుడై
ఖరముఖ్యాసురయూథసంహరణుడై కాండాసనాగ్రస్ఫుర
ద్గురుహస్తుండగునాజలుం గొలిచెదన్ కోదండరామప్రభున్. ౧౧

తా॥ ఎఱ్ఱతామరలవంటి నేత్రంబులును నల్లకలువలవలె నల్లని
శరీరంబును ధనస్సునందు బాణములను ధరించినవాడను కవచంబు
ధరించి బ్రహ్మకు గురుడగు ఖరుడుమొదలగు రాక్షసులను హరించిన
కోదండరామ ప్రభుని సదాస్మరింతును. 11

శ్లో॥ శ్రీమత్కల్పద్రుమూలేసకలమణిమయే మండపేపుష్పకాఖ్యే
తన్మధ్యేసూర్యబింబద్యుతిసరసీరుహేశోభమానాష్టపత్రే
పశ్యన్నిష్టాగజనకతనయాం వామభాగోపసేవ్యం
సౌమిత్రింభానుపుత్రం పవనసుతయుతం పాతుమాంరామచంద్రః

చ. సురతరుమూలనూత్నమణిశోభితమంటపమధ్యపుష్పకాం
తరరవిదీపితాష్టనళతామరసాంతర తాసియైధరా
వరసుతవామభాగమున భాసితలక్ష్మణవాయుజాది స
త్పురుషసమర్చితుడై నభూపతిరాముడు నన్ను బ్రోవుతన్. ౧౨

తా॥ సురతరు మూలంబున మణిశోభితమంటపము మధ్యంబు

ష్పకాంతరమున నష్టతామరదళమధ్యమున సీతవామభాగమున నుండ
లక్ష్మణహనుమదాదులచే సేవింపబడు రాముని నుతింతును. 12

శ్లో॥ వినీలజలదోపమంవిమలచంద్రబింబాననం
వినిద్రమణికుండలంవికచపుండరీకేక్షణం
విభిన్నదనుజాధిపంవిధృతబాణబాణాసనం
విభీషణవరప్రదంవిజయరామమీడేనిశం. ౧౩

మ. హరినీలాంబుదగాత్రుదామరసపత్త్రాక్షున్ శరచ్చంద్రభా
సురవక్త్రున్మణికుండలాంచితధనుస్తూణీరబాణోజ్జ్వలు
న్సురవిద్వేషణపోషణాంతకుమునిస్తుత్యున్ దశగ్రీవసో
దరసన్మోదవిధాయకున్వరదుసీతారాము జింతించెదన్. ౧౩

తా॥ నల్లనిశరీరంబును తామరసనేత్రంబులును శరత్కాలచం
ద్రునివంటిమొగంబును మణివికారకుండలంబులను బాణంబులను ధను
వును ధరించి రావణునిసంహరించిన రామునిసదాస్మరింతును. 13

మూ. రాజద్రాజీవనేత్రం రఘుకులతిలకం రంజితాశేషలోకం
వామాంకాలోకసీతం వరకరధనుషీ కుండలోద్దీప్తగండం
శ్యామంశాంతంప్రసన్నందరహసితముఖం వజ్రసింహాసనం
రామరాజరీట్కిరీటంరవిశదవిశదం రాజరాజేకమీడే. ౧౪

చ. సరసిజనేత్రుచాపధరు శాంతుప్రసన్ను దరస్మితాస్యుభా
స్కరకురులోకరంజితుబ్రకాశకిరీటుసువర్ణకుండలున్
ధరణిసుతావలోకనపతంగశతోజ్జ్వలువజ్రపీఠుకం
ధరనిభనీలురాజవరుదాశరథిన్ శరణంబువేడెదన్. ౧౪

తా॥ సరసిజనేత్రుండును చిఱునవ్వు మొగంబున వెలయువాడు
ను భాస్కరలోకరంజితుండును సువర్ణకుండలుండును వజ్రపీఠుండును
నగు రాముని నుతింతును. 14

శ్లో॥ భద్రవ్యాఖ్యానముద్రాంకరసరసిరుహే దక్షిణేధారయంతం
సవ్యేజానున్యుదారంకరమవిచముదా ధారయంతంస్ఫురంతం

పశ్యంతేవామభాగే కరధృతకమలం చిత్రభూషావశేషాం
వైదేహీంకాంచనాఢ్యాం స్తనభరనమితాం భావయేరామచంద్ర.

మ. ఒకహస్తాబ్జముజానువందునిచి వేరొక్కటవ్యాఖ్యానము
ద్రకరంబూనిసువర్ణవర్ణధృతపద్మన్ చిత్రభూషాన్వితున్
ప్రకటోన్నస్థలజాతినమ్రయగుభార్యన్ దాపలంగాంచు తా
రకనామున్ రవికోటిధాముడగు శ్రీరామున్ బ్రశంసించెదన్. ౧౫

తా॥ ఒకచేయి మోకాలియందుంచి వేరొకచోట వ్యాఖ్యాన ముద్రను ధరించి సువర్ణవర్ణ పద్మంబున చిత్రభూషములతో కూడి వినయవంతురాలగు భార్య దాపటనుండ రవికోటిధాముండగు శ్రీరామ చంద్రప్రభుని కొనియాడుదును. 15

మూ. విబుధవిటపిమూలే జానకీలక్ష్మణాభ్యాం
సహిత మనిలవేగంబాణమాదాయచాపం
బహుళశరపటుతూణం రమ్యపుష్పేమహారం
విబుధభరణచిత్తం చింతయేరామచంద్రం. ౧౬

మ. అమరాంగిస్థలధారుణి సుతసుమిత్రాపత్యసంయుక్తుడయి
సుమదామాంచితుడై యనేకశరసంశోభానిషంగాస్తుడై
యమరత్రాణధురీణుడై పవనవేగా జివ్హాగాస్త్రాస్తుడై
కమనీయాకృతియైన రామధరణీకాంతున్ మదిన్ గొల్చెదన్. ౧౬

తా॥ కల్పవృక్షమూలంబున జానకీలక్ష్మణులతో గూడ వాయువేగమువంటి వేగముకలబాణమును ధనువునధరించి రమ్యపుష్పవనవిహారంబుసేయుచు నుండురఘురాముని సదానుతింతును. 16

మూ. జానాతిరామతవతత్వగతిం హనూమాన్
జానాతిరామతవసఖ్యగతింకపీశః
జానాతిరామతవయుద్ధగతిందశాస్యో
జానాతిరామధనదానుజ ఏవసత్యం. ౧౭

ఉ. పావకిమిత్రభావనలు తామసాప్తసుతుం డెఱుంగు మీ
పావనతత్త్వలక్షణము పావకిమిత్రసుతుం డెఱుంగు ధా
త్రీవర నీదుసంగరగతిం దశకంఠు డెఱుంగు భక్తులో
పావన నీదుసత్యము దశాస్యునితమ్ము డెఱుంగు రాఘవా. ౧౭

తా|| ఓ రామా! నీతత్త్వమార్గంబును హనుమంతు డెఱుంగును. నీపావనతత్త్వలక్షణమును సుగ్రీవుం డెఱుంగును. నీయుద్ధతత్త్వంబును రావణుం డెఱుంగును. నీసత్యతత్త్వంబును విభీషణుం డెఱుంగును. 17

శ్లో. హే రామ హే రమణ హే జగదేకవీర
హే నాథ హే రఘుపతే కరుణాలవాల
హే జానకీరమణ హే జగదేకబంధో
మాం పాహి దీనమనిశం కృపణం కృతఘ్నం. ౧౮

శా. ఓరామా జగదేకవీర రమణా యో జానకీనాయకా
యో రాజేంద్ర కృపాలవరదా యో విశ్వవిశ్వావనా
యో రాజీవదళేక్ష యో రఘుపతే యో నాథ మన్నింపు నా
నేరం బేను కృతఘ్నుడ న్కృపణుడన్ నిన్నే మదిన్ నమ్మితిన్. ౧౮

తా|| ఓ రామా! జగదేకశూరుడా! జగదేకబంధుడా! దయాసముద్రుడా! జానకీరమణా! నన్ను నీవే రక్షింపుము. 18

శ్లో. అయోధ్యానాథ రాజేంద్ర సీతాకాంత జగత్పతే
శ్రీరామ పుండరీకాక్ష రామచంద్ర నమోస్తుతే. ౧౯

మ. స్థిరసాకేతపురాధినాథునకు ధాత్రీపుత్రికాభర్తకున్
ధరణీజేంద్రునకున్ జగత్పతికి దైత్యధ్వంసికిన్ నవ్యవి
స్ఫురితాంభోరుహపత్రనేత్రునకు తేజోరాశికిన్ పావని
స్తుతికిన్ శ్రీరఘురామచంద్రునకు నశ్రాంతంబు నే మ్రొక్కెదన్. ౧౯

తా|| అయోధ్యాపతియు రాజేంద్రుండును సీతనాథుండును జగత్పతియును పుండరీకాక్షుండును రామచంద్రఖ్యాతినొందినవాడును నగు రాముని నుతింతును.

మూ. దక్షిణేలక్ష్మణోధన్వీవామతోజానకీశుభా
పురతోమారుతిర్యస్యతం నమామిరఘూత్తమం. ౨౦

ఉ. దాపటజానకీపతియుదంబుననుండగరక్షణంబునం
జాపముదాల్చిలక్ష్మణుడు సన్నుతిజేయపురోపకంఠమున
దాపవనాత్మజుండు వినయంబున గొల్వజెలంగునట్టిధా
త్రీపరిపాలశీలునకు శ్రీరఘురామునకేను మ్రొక్కెదన్. ౨౦

తా॥ ఎడమవైపునసంతోషంబునసీతయు కుడివైపున ధనువును ధరించి లక్ష్మణుండును ముందుభాగమున నమస్కారముచేయుచు హనుమంతుడును వినయంబున గొల్వనుండురఘురామునకు సదానమస్కరింతును. 20

మూ. రామంరాక్షసమర్దనంరఘుపతిం శక్రారివిధ్వంసినం
సుగ్రీవేప్సితరాజ్యదంసురపతేః పుత్రాంతకంశార్ఙ్గిణం
భక్తానామభయప్రదంభయహరం పాపౌఘవిధ్వంసినం
సీతాసేవితపాదపద్మయుగళం రామంభజేశ్యామలం. ౨౧

శా. రాముఁ రాక్షసమదర్ఘుపతిఁ రాజేంద్రుపాపాపహున్
శ్యామాంగుఁ రవిజేప్సితున్ వరదుభక్తార్తిఘ్నశార్ఙ్గిపరం
ధాముఁ వాలివిమర్దనున్ ధరణిజాతాసేవితాంఘ్రిద్వయుఁ
శ్రీమంతున్ భయసంహరుఁ గొలిచెదన్ శ్రీరామచంద్రప్రభున్.

తా॥. రాక్షసమర్దనుండును యింద్రశత్రుసంహారియు సుగ్రీవుని యిష్టప్రకారము రాజ్యమొసంగినవాడును వాలినిజంపినవాడును భక్తులభయమొసంగువాడును భయంబును పోగొట్టువాడునునగు రామచంద్రప్రభునిసదావినుతింతును. 21

మూ. భవభయహరమేకం భానుకోటిప్రకాశం
కరధృతశరచాపం కాలమేఘావభాసం
కనకరుచిరవస్త్రం రత్నవత్కుండలాఢ్యం
కమలవిశదనేత్రం సానుజంరామమీడే. ౨౨

చ. భవభయమోచనుఁ వికచపంకజలోచను కాంచనాంబరుఁ
రవిశతకోటితుల్యమణి రంజితకుండలకర్ణయుగ్ము రా
జపరలలాముహస్తధృతచాప శిలీముఖుకాల మేఘభా
శివిమలుసానుజున్ వరదు శ్రీరఘు రాముసమాశ్రయించెదఁ.

తా॥ భవభయహరుండును వికసించినపద్మములవంటి నేత్రంబులుకలవాడును సూర్యకోటిప్రకాశమానుండును బంగారుకుండలము ధరించినవాడును తమ్ములతోకూడి యుత్సాహవంతుడయి యుండువాడునునగురామప్రభుని స్మరింతును. 22

మూ. రామం శ్యామపయోదనీలమమలం రాజీవనేత్రం సదా
హల్యాశాపనివారణప్రణయ పాదాంభోజముర్వీశ్వరం
విద్యుత్కోటిసహస్రదీధితిల సత్కోటీరముస్తోజ్వలం
ధ్యాయేత్తారకనామమీశ్వర సంఖం దైతేయవంశాపహం. ౨౩

మ. మునికాంతాగతశాపమోచన పదాంభోజాతు ప్రావృడ్ఘనా
ఘనగాత్రున్ వికచాబ్జనేత్రు గిరిజా కాంతాప్తు దైత్యారిసా
వనవిద్యుచ్ఛతకోటిదీప్తమకుట భ్రాజోత్తమాంగున్ జనా
ర్దనునిన్ తారకనాము రాముని మతిన్ ధ్యానింతు నశ్రాంతముఁ. ౨౩

తా॥ రాజీవనేత్రుండును నీలమేఘశ్యాముండును అహల్యాశాపవిమోచనుండును భక్తులకు వరంబులనొసంగువాడును తారకప్రసిద్ధనాముండునునగు రామచంద్రుని ధ్యానింతును. 23

మూ. దశరథసుతమీశం దండకారణ్యవాసం
శతమఖమణినీలం జానకీ ప్రాణలోలం
సకలభువనమోహం సన్నుతాంభోదదేహం
బహుళనుతసముద్రం భావయే రామభద్రం. ౨౪

చ. శతమఖరత్ననీలఘన సన్నిభగాత్రుని దండకాటవి
స్థితుజనకాత్మజాధిపునధీపతి సన్నుతవిశ్వమోహనున్.

క్షితిపతినీశ్వరేశ్వరుని చిన్మయుదాశరథిన్ దయానిధిన్
వితతచరిత్రుసత్యరఘువీరుపదాబ్జము లాశ్రయించెదన్. ౨౪

తా॥ యింద్రనీలమాణిక్యములకు సమానమైన దేహముండును దండకారణ్యనివాసియు జానకీప్రాణనాథుండును సమస్తభువనంబులను సంతోషపెట్టువాడునునగు రాముని సదాస్మరింతును. 24

మూ. సరయూతీరవనేలతానివసనే సద్రత్నవేదీతలే
సునుపర్యంకతలేవిదేహతనయాహ్యర్థంపరీక్రీడతా
సూరీఘనసారచందనమిళద్గట ధోల్లసత్పావనీ
పాయాన్మూర్తిరనామయీరఘుపతేర్భద్రాత్మికానోనిశం. ౨౫

మ. సరయూతీరవనిన్ లతాగృహమునన్ సద్రత్నవేదిస్థలిన్
విరిశయ్యన్ జనకాత్మజాసహితుఁడై వేడ్కన్ లకచ్ఛందక
స్తురిసంయుక్తసుగంధలేపమునన్ శోభిల్లిక్రీడించు నుం
దరసన్మూర్తియనామయుండు రఘునాథస్వామినన్ బ్రోవుతన్. ౨౫

తా॥ సరయూతీరవనంబున లతాగృహంబున రత్నంబులతోకట్టినవేదికపయిని పూలపాన్పుమీద సీతతోకూడికస్తూరికలపినమంచి గంధమునొంటినిండనలదికొని క్రీడించుసుందరస్వరూపుండగు శ్రీరామమూర్తి నన్నురక్షించును. 25

మూ. వైదేహీప్రియవల్లభంవిజయినం వాతాత్మజాధీశ్వరం
వాణీవారధివానరాధివినుతం నందారుమందారకం
విశ్వామిత్రవశిష్టవాసవశివా వాగీశశ్వన్నుతం
దేవేశంవినతాత్మజాభివినుతం వందేసదా రాఘవం. ౨౬

మ. ధరణిజాప్రియవల్లభున్ జయకరున్ దాసామరానోకహున్
గరుడాంభోధిసరస్వతీప్లవగ సంఘస్తోత్రు బ్రహ్మేశని
ర్జరనాథాత్రివశిష్టగార్గ్యముని విశ్వామిత్ర సంసేవితున్
వరదున్ రాఘవువాయుపుత్ర విభుగీర్వాణేశ్వరున్ గొల్చెదన్. ౨౬

తా॥ సదా జయశీలుండు సీతకు ప్రియుండును హనుమంతునిచే గొలువబడువాడును గరుత్మంతునిచే సముద్రునిచే సరస్వతిచే కపికోటులచే స్తోత్రంబు చేయబడువాడును వసిష్ఠాత్రిగార్గ్యుండు మొదలగు మునులచే సేవింపబడువాడు నగు రాముని గొల్తును. 26

మూ. విశాలనేత్రం పరిపూర్ణగాత్రం
సీతాకళత్రం సురవైరిజైత్రం
జగత్పవిత్రం పరమాత్మతంత్రం
శ్రీరామచంద్రం ప్రణమామి చిత్తే. ౨౭

చ. వికసితపుండరీకదళవిస్తృతనేత్రు జగత్పవిత్రు సే
వకనుతికిపాత్రు నీలఘనగాత్రు సురారిజైత్రు సదా
దకు బరమాత్మతంత్రు రఘురాము ధరాధిపతిన్ విదేహభూ
పకతనయాకళత్రు నదపంకజసేవ యొనర్తు చిత్తమా. ౨౭

తా॥ విశాలమైన నేత్రంబులును పరిపూర్ణగాత్రంబును గలిగి సీత భార్యగా నొప్పి రాక్షసవంశనాశంకరుండై జగజత్పవిత్రుండయి పరమాత్మరూపుండయిన రామచంద్రునకు వందనమిడెదను. 27

మూ. సౌమిత్రిమానార్ణవపూర్ణచంద్ర
సీతాలసల్లోచనపూర్ణచంద్ర
సురారివక్త్రాంబుజపూర్ణచంద్ర
సంరక్షమాం రాఘవరామచంద్ర. ౨౮

చ. ధరణికుమారునేత్ర కుముదప్రమదప్రదపూర్ణచంద్రుడా
సురవిసరాననాంబురుహసోముడు లక్ష్మణభవ్యమానసా
గరపరిపూర్ణచంద్రుడు జగత్పరిపూరితకీర్తిసాంద్రుడం
బరమణివంశచంద్రుడసమానుడు రాముడు నన్ను బ్రోవుతన్.

తా॥ సీతాదేవినేత్రంబులకును లక్ష్మణునిమానసమను సముద్రమునకును దేవేంద్రునిముఖపద్మంబునకును చంద్రునివంటివాడవయిన శ్రీరామచంద్రా! నన్ను నీవే యెల్లవేళల రక్షించుచుండుము. 28

శ్లో॥ యస్యకించిదపినోహరిణీయం
చర్మకించిదపినోచరనీయం
రామనామచసదాస్మరనీయం
లీలయాభవజలంతరనీయం. ౨౯

ఉ. ధారుణినేమహాత్ము నవతారసుకర్మలుబోరిడంగరా
దేరికివన్యకర్మములనించుకసేయుటపాడిగాదు దు
ర్వారధురంతపాపజలరాశితరింపగహేతువై నయా
శ్రీరఘునామముస్మరించదగున్ పరమాత్మసిద్ధికిన్. ౨౯

తా॥ భూమియందేమహాత్ముని దశావతారంబులందలి కర్మలు
ను యితరులకునాచరింపసాధ్యము కానివియో యెవని నన్యకర్మంబులిం
చుకయునితరులు చేయలేనివియో యామహాత్ముడగు రామచంద్రుని
నామంబుస్మరించినంతమాత్రముననే సంసారసముద్రము దాటిజన్మలే
నివాడగును. 29

శ్లో॥ రంగమాణమభితోగృహాంగణే
భృంగనీలమలకావృతాననం
మంగళప్రదమమంగళాపహం
సృంగృణేదశరథాత్మజంహృది. ౩౦

చ. అళిసముదాయనీలచికురావృతవక్త్రపరోజుడై సము
జ్జ్వలభవనాంగణప్రకటసంతతో సంచరణాఢ్యుడై యమం
గళపరిహారుడై లలితకాంచనభూషణభూషితాంగుడై
యలరినరాఘవున్ దశరథాత్మజ చిత్తమునందునిల్చెదన్. ౩౦

తా॥ తుమ్మెదగుంపురీతి నల్లనగుముంగురులతో వ్యాప్తమగు
మొగంబుతో గృహాంగణమందు సదాచరించుచు నమంగళంబులపోగొ
ట్టుచు శుభంబులనువృద్ధిచేయుచు బంగారునగలచే నలంకరింపబడినవా
డయియుండు రాముని నాచిత్తమున తలంతును. 30

శ్లో॥ పీతాంబరాలంకృతమధ్యకాయ
పితామహేంద్రామర వందితాయ
పిత్రేస్వభక్తస్య జనన్యమాత్రే
నమోస్తురామాయసలక్ష్మణాయ. 3౧

మ. అరవిందాసనశైలనిర్ధళనముఖ్యాదిత్యపూజాంఘ్రిపం
కరుహద్వంద్వునకుఁ లక్ష్మణునకున్ క్ష్మాభర్తకున్ గాంచనాం
బరసందీప్తకటిప్రదేశునకురామస్వామికిఁ సేవకో
త్తరమాతాపితృసన్నిభాత్మునకుసద్భక్తిఁ వెసమ్రొక్కెదఁ. 3౧

తా. బ్రహ్మేంద్రాది దేవతలచే పొగడబడువాడును పీతాంబరమును ధరించినవాడును తనభక్తులను తల్లిదండ్రులట్లచూచువాడును నగు రామునకును లక్ష్మణునకును వందనము లిచ్చుచున్నాను. 31

శ్లో॥ నమోనమస్తేఖిలపూజితాయ
నమోనమస్తేందునిభాననాయ
నమోనమస్తేరఘువంశజాయ
నమోస్తురామాయసలక్ష్మణాయ. 3౨

చ. సకలజగజ్జనార్చితలసత్పదపద్మునకుఁ పయోరుహా
ప్తకులసముద్రచందునకుపంకజనేత్రునకున్ ధరాధినా
యకునకులక్ష్మణాన్వితున కాస్యతిరస్కృతపద్మవైరికిన్
ప్రకటయశోవిశాలునకు రామునకేను నమస్కరించెదన్. 32

తా॥ సమస్తజనంబులు నమస్కరింపదగిన పాదపద్మంబులును చంద్రబింబమువంటి మొగంబును కలిగి రఘువంశము నుద్ధరించుటకా వంశమున లక్ష్మణునితోఁగూడ జనించినరామునకు వేయివందనములు.

శ్లో॥ ఇమానిరత్నానిత్రిసంధ్యం యఃపఠేన్నరః
సర్వపాపవినిర్ముక్తస్సయాతిపరమాంగతిం॥

చ. అనుదినముం త్రికాలముంయందతిభక్తినిపంచరత్నము
లనులుపఠించినం దురితజాలవిమోచనులై యిహంబునం

దనయము సౌఖ్యసంపదలనందిముదంబును జెందియంతమం
దనుపమ మోక్షమున్ కరతలామలకంబుగ గాంతురెంతయున్. 33

తా॥ ఉదయమధ్యాహ్న సాయంకాలములందు శ్రీరామచం
ద్రుని దివ్యచరిత్రమును పఠించిన మానవులు సమస్తపాపంబులనుండి
విముక్తులై యంతమున రామునిసాన్నిధ్యమున కేగుదురు. 33

శ్లో॥ శ్రీరామకల్పవృక్షోమేని రామస్సకరాపదః
అభిరామస్త్రిలోకానాం రామః క్షేమంకరోతునః. 34

చ. సరసిజమిత్రధాముండునిశాచరభీముండు రాఘవుండున
ద్వరభువనాభిరాముండుసుపర్వమహీరుహమేదదీయదు
స్తరవినదోత్కరంబులహతంబొనరించినిరంతరంబును
స్థిరతరసౌఖ్యసంపదలుక్షేమ మొనర్చికృతార్థుజేయుతన్. 34

తా॥ రాక్షసులపాలిటికి భీముండును సూర్యుడులోచనంబుగా
గలవాడును లోకంబులందు నభిరాముండును నగు శ్రీరాముండను
కల్పవృక్షమునాసమస్తపాపంబులను హరించి నాకుక్షేమముచేయుగాక.

శ్లో॥ హృదయసదయచిత్తం నుత్తనాథంగుణానా
ముదధిముదిత నిమ్నంనిమ్నగాలంకృతాంఘ్రిం
జనకపతితనూజాస్వాంతకాంతోత్పలస్య
స్ఫురణకరణచంద్రరామచంద్రభజేహం. 35

చ. క్షమారమణీసుతాహృదయకైరవమిత్రుభవ్యబృం
దారకవాహినీజననవ్యపదాంబుచిత్తనాథుగం
భీరగుణామృతోదధియమేయగుణాకరుభక్తవత్సలున్
శ్రీరఘురామభూభుజుభజింతునిరంతరమిష్టసిద్ధికిన్. 35

తా॥ సీతహృదయంబను కలువకుచంద్రునివంటివాడును గంగా
దేవి తనపాదంబునందు పుట్టుటచేత భవ్యుండును గంభీరగుణుండును
భక్తవత్సలుండును నమేయగుణుండునునగు రామచంద్రునిభజింతును.

శ్లో॥ వదతువదతువాణీ రామమేతినిత్యం
జపతుజపతునిత్యం రామపాదారవిందం
వదతువదతుదేహం చింతయేద్రామచంద్రం
నభవతుమమపాపంజన్మజన్మాంతరేషు. ౩౬

చ. సతతమురామరామయని సంస్మరియింపుచునుండుగాక సం
తతమునురామపాదననినద్వయమున్ దపియించుగాక స
మ్మతిరఘురామచింతనము మానకొవర్పును కాకమద్వచ
ప్రతిలిటులైనజన్మపాపసమాజమునన్ను బొందునే. ౩౬

తా॥ నావాక్యము లెప్పుడును రామరామయనియే యనుచుం డుగాక! నేనెల్లప్పుడును రామనామమునే జపింతుగాక! నాదేహమెప్పుడును రామచంద్రునిసేవకే వినియోగింతునుగాక! అట్లుచేసిననాపాపంబులన్నియు హరించినేను పవిత్రుండనగుదును. 36

శ్లో॥ చాపబాణధరస్సీతాకామదః కాంతిమాన్నరః
సీతాలక్ష్మణసంయుక్తః పాతుమాంరాఘవేశ్వరః. ౩౭

మ. జనకాపత్య మనోరథ ప్రదుండు భాస్వన్మ ర్త్యసద్విగ్రహుం
డనగుండస్త్ర శరాసనాంచిత మహాహస్తుండు సౌమిత్రిభూ
శశిసంకాశిత పార్శ్వభాగుము మహీజాని సమారాధ్యస
ద్వనజద్వంద్వుండురామభూధవుఁడు నిత్యంబున్ననుంబ్రోవుతన్. ౩౭

తా॥ సీతామనోహరుండును ధనుర్బాణంబుల ధరించినవాడును కాంతివంతుడును జగంబుల తాపంబునుబాప మనుష్యరూపమును ధరించినవాడును సీతాలక్ష్మణులతోకూడిన వాడును నగు రాముడు నన్ను మన్నించుగాక.
37

శ్లో॥ ప్రాతస్స్మరామి రఘునాథముఖారవింద
మందస్మితంమధురభాషితవిశాలఫాలం

కర్ణావలంబిచల కుండలగండభాగం
కర్ణాంతదీర్ఘనయనం నయనాభిరామమ్. ౩౭

ఉ. సుందరమందహాసపరశోభితమై మధురోక్తియుముక్తమై
కుందనసన్మణీఘటితకుండలమండితమై విశాలకా
ర్ధేందునిభాళికంబై రహింతతనేత్రయుగాభిరాయమే
యందముగుల్కు రామువదనాబ్జముకల్యమునన్ స్మరించెదన్. 38

తా॥ మధురముగా మాటలాడువాడును విశాలమగు నుదురుండువాడును చెవులవఱకు వ్యాపించిన కుండలంబులును దీర్ఘనేత్రంబులునుకలిగి మనోహరుండైన రాముని ప్రాతఃకాలమున స్మరింతును.

శ్లో॥ ప్రాతర్భజామిరఘునాథపదారవిందం
రక్షోగణాయభయదం వరదంనిజేభ్యః
యదాజసంపదివిభిద్యమహేశచాపం
సీతాకరగ్రహణమంగళమావసద్యః ౩౯

చ. జనకసభాస్థలిన్ భవునిచాపముఖండన మాచరించియా
జనకసుతాకరగ్రహణసౌఖ్యత తత్క్షణమొందినట్టి స
జ్జనవరదున్ నిశాటగణసాధ్యసదున్ రఘుచంద్రు పా
వనచరణారవిందములు భక్తిభజింతునహర్ముఖంబునన్. ౩౯

తా॥ జనకుని సభామండపమున శివునిధనువునువిఱచి సీతనుపెండ్లాడినవాడును భక్తులకు వరంబులనొసంగువాడును రాక్షసనాశంకరుండునునగు రామునిపాదపద్మంబులను ప్రాతఃకాలమున స్మరింతును. 39

శ్లో॥ ప్రాతరత్నమామిరఘునాథపదారవిందం
పద్మాంకుశాదిశుభరేఖశుభావహంమే
యోగీంద్రమానస మధువ్రతసేవ్యమానం
శాపాతహంసపదిగౌతమధమ పత్న్యాః. ౪౦

మ. అరవిందాంకుశశంఖముఖ్య శుభరేఖాలంకృతంబుల్మనో
హరముల్యోగిమనోమధువ్రతనిషేవ్యంబుల్ యహల్యాసతీ
దురితాంతోపలరూపశాపపలనిర్ధూతప్రభావప్రభా
కరమౌరామపదాంబుజద్వయియుషఃకాలంబునన్ మ్రొక్కెదన్.

తా॥ పద్మముశంఖము మొదలగు శుభకరములయిన రేఖలు కలిగి యహల్యను పవిత్రముచేసి యోగులహృదయంబులందు నిరంతరముదాగియుండురాముని పాదద్వయంబును ప్రాతఃకాలముననేస్మరింతును.

శ్లో॥ నజానే జానకీజానే రామేతత్వమపిప్రభా
ధీఃకుర్యాద్యమదూతాన్ యోనరస్తత్త్వమీహతే. ౪౧

చ. ధరణిసుతాధినాథుడగుదాశరథిన్ రఘురాముచిత్తమం
దెరుగకయున్న సుజ్ఞానకులేశ్వరుతత్త్వమునందుకాంక్షను
స్థిరమతిగల్గువారలు ప్రసిద్ధముగాయమదూతలన్ తిర
స్కారముజేతుకట్టిత్రిజగత్ప్రభునెంచిభజింతునిత్యమున్. ౪౧

తా॥ సీతాదేవిభర్తయగు రాముని చిత్తమందుస్మరింపక పోయి, నను నారామభూవిభునితత్త్వమునందు కాంక్షగలుగువారలు యమదూతలకు తిరస్కరించి విష్ణులోకంబునకేగుదురు. 41

శ్లో॥ రామోమేహృదిసన్నిధింరమయతాం రామంభజేదుష్కృతం
రామేణాపహృతంనమోభగవతే రామాయరామాత్సుఖం
లక్ష్యేశ్రీరఘునందనస్యసుకృతేరార్ధాసోస్మ్యహంసర్వదా
నిత్యంకోపలకన్యకాప్రియనుతే రామేమనోవర్తతాం. ౪౨

ఉ. రాముడునిల్చుహృత్కమలిని రామునహర్నిశమున్భజింతు శ్రీ
రామునిచేనఘంబణగు రామునికై నతులేనొసర్తు శ్రీ
రామునివల్లభద్రమచె రామునకున్పరిచర్యజేసెదన్
రామునియందువాడునిరంతర మేమరకన్ ప్రవర్తిలున్. ౪౨

తా॥ రాముడునాహృదయంబున నుండుగాక. రామునినేభజింతును. నాహృదయము రామునిచేహరింప బడినది. రామునికొఱకువందనములు. రామునికంటెయితరుని తలపను. రామునకునేనుదాసుడను. రామునందునుసీతయందును నామనముసర్వదా యుండునుగాక. 42

శ్లో॥ కోదండనిర్ముక్తశరాగ్రఖండనం
ప్రచండవిశ్వద్భుజదండమండనం
ప్రచండచండాంశుసమానభండనం
భజామిరామంరణరంగమండనం ౪౩

చ. సమదభుజాబలాఢ్యులగు శత్రులనైజ ధనుర్విముక్తబా
ణములవధించిదీక్షకిరణప్రవిభాసితచండమూర్తియై
ననురధరాభిరాముడయి సజ్జనబృందనుపర్వభూజమై
యమరినరామభూధవునహర్నిశము న్భజియింపుచుండెదన్. ౪౩

తా॥ ధనువునందు బాణమునుబ్రయోగించినవాడును కోటిసూర్యప్రభాభాసమానుండును రాక్షసులనుయుద్ధమున వధించినవాడును రణమునకలంకారుండును నగురామునిస్మరింతును. 43

శ్లో॥ సింహాసనస్థంముని సిద్ధసేవ్యం
రక్తోత్పలాలంకృతపాదపద్మం
సీతాసమేతంశశిసూర్యనేత్రం
రామంభజేరాఘవరామచంద్రం. ౪౪

ఉ. రవిజైవాతృకనేత్రుడై మునిపర్వశ్రేణిసంసేవ్యుడయి
నవరతోజ్జ్వలపీఠికోల్లసితుడయి నవ్యస్ఫుటాంభోజకయి
రవసంపూజితపాదపద్ముడయిగో రామాసుతాయుక్తుడై
భువనేశుండగురామభూభుజహృదాంభోజంబునంగొల్చెదన్. ౪౪

తా॥ మునిసిద్ధులచే సేవింపబడు వాడును ఎఱ్ఱకలువలవలె నున్న పాదపద్మంబులుకలవాడును సూర్యచంద్రులునేత్రములుగా గలవాడును భక్తులపాలిటి కల్పవృక్షంబును నగురామునిసేవింతును. 44

శ్లో॥ దయారూపేభూపేరఘుకులకలాపే సుహృదయే
భుజాస్తంభేదంభేతరవిజయగుంభేవిరహితాం
మహావిశేధీ శేదశరథకుమారేపరిసర
ద్గుణారామేరామేదశముఖవిరామేమనుమనః ౪౫

మ. సదయుండై ధరణీశుడై సుహృదుడై సర్వాత్ముడై ధీరుడై
మదశత్రారిఖండచండభుజుడయి మార్తాండవంశాబ్ధి ప్రా
గుదితాబ్జుండయివాజినూనుడయి నాద్యుండ యుదశాస్యాదిభీ
ద్భిదుండంబౌరగురామునందెపు నావేశించుమత్స్వాంతమున్. ౪౫

తా॥ దయారూపుడౌను సార్వభౌముండయి యార్తులకుసహృదయుండై రఘువంశమునకు మణియయిమదించిన శత్రులనుసంహరించునఖండభుజబలంబు కలిగిసూర్యవంశమను సముద్రమునకు చంద్రునివంటివాడయి దశరథునికుమారుడయి రావణునకుమారక గ్రహమైన రామచంద్రునిస్మరింతును. 45

శ్లో॥ గతేష్వనేకేషుభవేషుపాప్యతే
ష్వహరాత్రేషువయోగతీర్థేః
విత్రస్తసర్వేష్వనృణాంకులేశ్వ
సంజాయతేభక్తిరసంతమీడే. ౪౬

మ. అలయోగవ్రతతీర్థయాత్రరహితంబై కల్మభాసక్తమై
యునజన్మంబులనేకముల్జరిగెనేనేకాలముల్ రాఘవుల్
దలచ న్నెరకపోతినిప్పుడయిసందాసానుదానుండనై
గొలుతుంత ద్రఘురామచంద్రునిమదింగోర్కుల్ ఫలింపన్వెసన్. 46

తా॥ అనేకంబులయిన వ్రతంబులను చేయుచుతీర్థయాత్రల సేయుచు యోగాభ్యాసంబు లంజేయుచునసేక జన్మములందుచునేను

యింతదనుక రామచంద్రమూర్తి నామమును స్మరింపనైతిని. ఇప్పుడా
రామునకు దాసానుదాసుండనయి కొలిచెదను. 46

శ్లో॥ శ్రీరామభద్రాశ్రితయోగివర్య
పాదాబ్జయుగ్మంసతతం భజేహం
యచ్చక్షుషీధామనజ పవేశం
తచ్చక్షుషిపశ్యతియస్యచేతః ౪౭

ఉ. శ్రీరఘురామపాదసరసీజములెప్పుడునాశ్రయించు స
త్పూరములయినయోగిజనపుంజన పుంజపదంబుంగొల్చి యా|శితా
ధారునికీర్తిధామముసదాపరికింపుమ రెట్టిచూపు చే
వారయుచుండునాహృదయమందునిరంతరమట్టిచూపునన్. ౪౭

తా॥ శ్రీరామచంద్రుని పాదపద్మంబులను జపించితరించిన
యోగిజనులను నామనంబునస్మరింతును. ఆయోగిబృందమెట్టి చూపు
లచేనామహామహుని చూచుచుందురో యాసర్వేశ్వరునినే నాచూ
పులతోడనే చూతును. 47

శ్లో॥ నగ్రస్తస్తమసానబాహ్నిమలినోదర్శేననోకర్శితో
నైవాస్తంగతవాన్ నచాంకితతనుర్నోష్ణపాతీకశ్రీరపి
లోకాలోకనగేంద్రలంఘనవిధౌనోపంగుభావంగతో
నిర్దోషాగుణసాగరాద్రఘుపతి స్తేజోయశశ్చంద్రమాః. ౪౮

మ. ఒకపక్షంబుననేప్రకాశిలడు రాహుగ్రస్తుడుంగాడు ద
ర్శకృశింపఁడు కళంకముంగనడు యేరీతింపగల్ దీప్తిబో
వకయుండున్వరచక్రవాళమెగరం పంగుండుగాడస్తమిం
పరయుండాజిజనీగుణాబ్ధిభవ శుంభత్కీర్తిమూర్త్రేయుడుః. ౪౮

తా॥ ఒకపక్షంబుననే కాంతించువాడును రాహువుచే మ్రింగ
బడువాడును కాడు. అమావాస్యకుగృశింపడు. కళంకములేదు. ఎప్పుడు
ను పగలుకాంతి దక్కకయుండును. పంగుడుగాడు మహాకీర్తివంతుడు.

శ్లో॥ నాగానామయుతంతురలననియుతం స్థానంరథానారిశతం
పాదాతాశ్శతకోటియుద్ధదళితాన్నృత్యన్కబందోరణే
ఏవంకోటిబంధనర్తనవిధౌ చంచచ్చలద్ఘంటికా
యామార్ధంపరమాత్మనోరఘుపతేఃకోదండగంటారవః. ౪౯

మ. అలరన్వేయుగజంబులుందశసహస్రాశ్వంబులున్స్యందనం
బులునూటేబదినూరుకోట్లసుభటుల్ భూమింబడందట్టమై
లలివక్తంచరకోటివేలువరుసన్నర్తింప శ్రీరాముచే
విలుఘంటారవమొప్పెనట్లు మెరసెన్విఖ్యాతియామార్ధముల్. ౪౯

తా॥ శ్రీరామచంద్రమూర్తి రావణుని జంపునప్పుడు వేయి ఏనుగులును పదివేలగుఱ్ఱంబులును నూటయేబదిరథంబులును నూరు కోట్లభటులును భూమిపై పడగా వేలకొలది రాక్షసులు భయంబుచే నాట్యముచేయగా రామచంద్రుని ధనస్సు అర్ధజాముకాలము మహాధ్వని జేసినది. 49

శ్లో॥ భజేహంసదా రామమిందీవరాభం
దావారణ్యవానలాభాభిధేయం
భవానీహృదాభావితానందరూపం
భవాభావహేతుం భవానీప్రసన్నం. ౫౦

మ. కలుషారణ్యదవానలాహ్వయులుమాకాంతాత్మసంభావితో
జ్జ్వలపాదాబ్జగారునుత్పలాభుని బవాభావాదిహేతున్విని
ర్మలువానందమయుల్ శ్రితార్తిహరుసన్మాణిక్యభూషుందినే
ట్కులవార్ధీందునిరామచంద్రునిమదింకోర్కుల్ దీరభావించెదన్. ౫౦

తా॥ పాపంబులను నశింపజేయువాడును పార్వతీహృదయపద్మంబుచే నారాధింపబడినవాడును సంసారనాశనమునకు గారణుండును భవానీదేవికి ప్రసన్నుడయినవాడును నగురాముని తలంతును. 50

శ్లో॥ సురానీకదుఃఖౌఘనాశైకహేతుం
నరాకారదేహం నిరాకారమీడ్యం
పరేశంపరానంద రూపంవరేణ్యం
హరింరామమీశంభజేభారనాశం. ౫౨

మ. ధరణీభారనివారణుం దివిజసంతాపార్తివిచ్ఛేదనున్
హరిమాయామనుజాకృతింపరు పరానందస్వరూపుం పరా
త్పరురూపాహ్వయశూన్యుకేవలపరంధామున్వరేణ్యుంపరే
శ్వరునిన్ శ్రీరఘురామభద్రుమదిసంభావించిసేవించెదన్. ౫౨

తా॥ దేవతలదుఃఖములను నశింపజేయుటకు మానవరూపము
ను ధరించినవాడును నిరాకారుండును పరానందస్వరూపుండును నగు
రాముని భజింతును. 52

శ్లో॥ ప్రపన్నాఖిలానందదోహం ప్రపన్నం
ప్రపన్నార్తినిశ్శేషనాశాభిధానం
తపోయోగయోగీశభావాభిభావ్యం
కపీశాదిమిత్రంభజేరామచంద్రం ౫3

మ. సుజనార్తిఘ్నసమాహ్వయున్మునిజనస్తోమార్చితున్యోగిరా
డ్ధ్వజహృద్భావితునుప్రసన్నశ్రితవర్యశ్రేణికానందునం
బుజమిత్రాత్మజముఖ్యనారసఖుంభూపుత్రికాధీశ్వరుం
భజియింతున్నిరతంబురాఘవపరబ్రహ్మంబునిష్టార్తికిన్. 53

తా॥ సమస్తజగదానందుండును ఆశ్రితుల పాపంబులను భ
యంబును పోగొట్టువాడును యోగిహృదయంబులనుండు వాడును
సుగ్రీవాది మిత్రుండును నగురాముని స్మరింతును. 53

శ్లో॥ స్ఫురద్రత్నకేయూరహారాభిరామం
ధరాభారభూతాసురానీకదానం
శరచ్చంద్రవక్త్రంలసత్పద్మనేత్రం
దురాసాధ్యపారంభజేరామచంద్రం. 54

మ. వనజాతాయతనేత్రచంద్ర విలసద్వక్త్రుం డురాసాధ్యనా
నిధాత్రీతలభారదైత్యగణ నిర్ధూతాగ్నిసాదృశ్యకాం
చనమాణిక్యకిరీటకంకణవిరాజత్కుండలాలంకృతుం
ఘనవర్ణుం రఘురామభూభుజుని గాంక్షం గొల్తు నశ్రాంతమున్. 54

తా॥ రత్నమయంబయి ప్రకాశించు హారంబులతో నొప్పువాఁడును భూభారమును దీర్ప రాక్షసులను జంపినవాఁడును శరత్కాలచంద్రునివంటి మొగంబును పద్మనేత్రుండును నగు రాముని భజింతును.

శ్లో॥ సురాధీశనీలాభ నీలాంగకాంతిం
విరాధాదిరక్షోగణానీకనాశం
కిరీటాదిశోభం పురారాతిలాభం
భజే రామచంద్రం రఘూనామధీంద్రం. ౫౫

చ. సురవరనీలరత్న పరిశోభితగాత్రు విరాధముఖ్యదు
ష్కరధనుపాంధకార హృతసారసమిత్రు నురాతిసఖ్యు శ
ర్వరమకుటాద్యలంకరణు పుష్కరరత్న కులాబ్ధిచంద్రు శ్రీ
కరరఘురామభద్రు మదికాంక్షలు దీర భజింతు నిత్యమున్. ౫౫

తా॥ ఇంద్రనీలమాణిక్యంబులచే కాంతించు శరీరంబు కలిగి విరాధాదిరాక్షసులకు నాశంకరుఁడయి కిరీటాదికాంతులచే ప్రకాశింపుచుండు రాముని భజింతును. 55

శ్లో॥ సదాభోగభాజాం సుదూరే వ్యభాతం
ముదా యోగభాజా మదూదేవిభాతం
చిదానందకందం సదా రామవేశం
విదేహాత్మజానందకందం ప్రపద్యే. ౫౬

మ. తతభోగానువిషాదచిత్తులకు దొందం దూరమై భక్తిసం
యుతయోగీంద్రుల కెల్లదా నగుచు వేద్యుండై చిదానందుఁడై
క్షితిపుత్రీహృదయప్రమోదకరుఁడై జెల్వొందు శ్రీరాము
సతతంబున్ స్మరణంబు వేడెదను మోక్షశ్రీరమాకాంక్షినై. ౫౬

తా॥ సదా భోగములనుబొందువాడును దూరముగా కాంతిం
చువాడును సంతోషముచే యోగంబులను పొందువాడును చిదానంద
కరుండును వనవిహారంబు సల్పువాడును నగు రామునిస్మరింతును. 55

శ్లో॥ మహాయోగమాయావిశేషాను
యుక్తావిబాళిక లీలానరాకారవృత్తిః
త్వదానందలీలా కథాపూర్ణకందా
సదానందరూపా భవంతీహలోకే. ౫౬

మ. లలితంబయిన భవత్కథామృతము చాలం గ్రోలుచున్నట్టిని
శ్చలులానంద మనస్కులౌటకరయ న్సందేహమా భక్తవ
త్సలలీలా మనుజాకృతీ ప్రకృతియోషా యుక్తకాకుత్థ్సవం
శలసద్వార్ధి శశాంకరామధరణీశా వేదవేదోత్తమా. ౫౬

తా॥ రామా! నీకథామృతమును గ్రోలు నిశ్చలులానందస్వ
రూపులై యీలోకంబున సమస్తసుఖంబు లనుభవించుచు బరలోకం
బున నీసాయుజ్యమును పొందుదురు. 56

శ్లో॥ యస్య ప్రాణ నివారణావనకృతే స్వాంతాంనిదానావిభో
రైంద్రధ్వంసపతే కృపాజలనిధా కోపప్రసాదాముదే
భూయాద్వాసవ నీలసన్నిభతనుర్వామాంక సేవ్యద్విధూః
సోయందుష్టనిశాటపాటనపటు శ్శ్రీరాఘవోవస్సదా. ౫౭

మ. తత ప్రాణావనశిక్షహేతుడయి గోపధ్వంసిసమ్మంధగ
ర్వితకాకాసురు నందు క్రోధుడయి యర్థింపం బ్రసాదాత్ముఁడై
శతమన్యూపలవర్ణుఁడై సదయుడై క్ష్మాపుత్రికాయుక్తుఁడై
హతదుష్టాసురుఁడైనరాఘవుఁడు నన్నశ్రాంతముం బ్రోవుతన్. ౫౮

తా॥ కాకాసురుని ప్రాణంబులను దీయసమకట్టి కోపంబుకల
వాడయి యతనికి వేఱుదిక్కులేక తననే ప్రార్థింప నారాక్షసుని కరు
ణించి సీతతోకూడ సుఖుడయి యున్న రాముడు నన్ను కాపాడును. 57

శ్లో॥ దుష్టావాకలుషాత్మకోపిపిశునో దుర్మార్గసంచారివా
మాతృఘ్నోపిపితృఘ్న వర్ధనరతో సన్మౌనినిందాపరః
యోయంస్మృత్య మృతంహితం మధురసంవక్తాచ శ్రోతాలిలిఖ్యే
ప్రాప్నోతినిరంతరై హికసుఖం నిర్వాణ సౌఖ్యంతతః. ౫౮

మ. కలుషాత్ముండును మాతృపితృహుడు దుష్కర్ముండునై మానివ
ర్యులనిందించునతండు దుష్టుడుమహా క్రోధాంధుఁడై నందినం
బులుకర్ణామృతముఁ లిఖింపశ్రుతుం గ్రోలన్ పఠింపన్మహిఁ
కలకాలంబు సుఖంబులం గనిమహానందంబునొందున్మదిన్. ౫౮

తా॥ ఓరామా ! మహా పాపాత్ముండయినను దుర్మార్గముగా సంచరించువాడయినను తల్లిని జంపినను తండ్రిని జంపినను మునుల నిందించినను నీనామంబు నొక్కసారి స్మరించినంత మాత్రమున యీలోకమున సమస్తసుఖంబులను బొంది చివర నీకడకుజేరి జన్మలేని వాడయి సుఖించును. 58

మ. శివసామ్యుండగు నాదిశంకరులుముఁ శ్రీరామకర్ణామృతం
భవతిన్ సంస్కృత మేర్పరించె నదిమోక్షాపేక్ష చేకూరువం
శివరాడ్భీంద్రు ప్రసిద్ధకవినే శ్రద్ధఁ దెనుంగించిరా
ఘువపూదండగ నిచ్చినాడగనుమా కల్పంబుగాసత్కృపన్. ౫౯

మాలిని. రఘుకులవరనాథో జానకీప్రాణనాథః
పితృవచనవిధాతా కోశరాజ్యప్రదాతా
కృతనిశిచరనాశం ప్రాపరాజప్రవేశః
విహితభువనరక్షః పాతుపద్మాయతాక్షః. ౫౯

గద్యరూపమగు మత్తేభవృత్తము.

ఇదిశ్రీరామపదారవిందమకరందేచ్ఛాత్మసన్మత్తష
ట్పదవిజ్ఞానపదాబ్జరేణుపటలప్రాప్తోత్తమాంగోల్లస
న్మదితాంతఃకరణుండుసిద్ధకవిమాన్యుడై నరామావనీ
శదయాలోకనజెప్పెనాలుగవయాశ్వాసంబభీష్టాప్తికిన్.

శ్రీరామకర్ణామృతము సంపూర్ణము.

సతీ సక్కుబాయి.

౬ అంకముల నాటకము.

గ్రంథకర్త:—కొచ్చెర్లకోట కామేశ్వర రావుగారు.

భక్తిరస ప్రధానమైన చక్కని నాటకము. భక్తాగ్రగణ్యయగు
సక్కుబాయి శ్రీకృష్ణ సాక్షాత్కారము కొఱకెన్నియో బాధలను
వించినది. అత్తగారు కఠినహృదయయై ఆమెను వివిధవిధముల నిందించి
నది. శిక్షించినది. తుదకు వాతలుకూడ పెట్టి తనయసవానము వెల్లడించ
కొన్నది. అత్తగారు కాఠిన్యమును కోడలు సక్కుబాయి అమాయిక
హృదయ మెంతో కష్టబడి సహించినది. తుదకు శ్రీకృష్ణపరమాత్ముని
కృపకు పాత్రురాలై మోక్షసామ్రాజ్యము జేరినది. కోడలునన్ని బాధలు
పెట్టినపుడుకూడ స్మరించిన అత్తగారినికూడ పాండురంగవిఠలుఁడు తన
కరుణాకటాక్ష వీక్షణముల ననుగ్రహించినాఁడు ప్లీడరుగారిభార్య
స్త్రీస్వాతంత్ర్యోద్యమము నారంభించినది మీటింగులలోని స్త్రీలయుప
న్యాసములు కడుపుబ్బనవ్వుపుట్టించును. చదువరుల నానందసాగ
తరంగ మాలికల దేలియాడించును వితంతువిలాపము హృదయవిదా
కముగనుండును. ప్లీడరు ఆతని భార్యలసంభాషణ మత్యంతానం
దదాయకము హాస్యపూరితము. సక్కుబాయి భర్త అమాయికత్వము
మిక్కిలి జాలికలిగించును. ఒకవంకతల్లి ఒకవంకభార్య ఇరువురును
ముఖ్యులే. ఎవరిమాటవినవలయునో తెలియక తబ్బిబ్బుపడు నాత
తాపత్రయము చదువరులను విషమసమస్యముం దిడును. సాంఘి
లోపము లెన్నో యిందు వివరింపబడినవి. నవరసభరితమున సవానం
సంధాయకము, విచిత్రకథా విలసితము, ప్రదర్శనయోగ్యమును
నీనాటకరాజము వెల రు 1—0—0 చక్కని పాటలుగలవు.

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీసత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.